# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 139 | ఆదివారం 18-05-2025 | పేజీలు : 12 | వెల - 3








# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

- ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం
- జూన్‌లో 'తల్లికి వందనం'.. ఖాతాల్లోకి నగదు
- ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన
- రాయలసీమకు పెద్దఎత్తున పరిశ్రమలు
- గ్రీన్ ఎనర్జీ, హార్టికల్చరల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం
- మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం
- 175 నియోజకవర్గాల్లో 175 రైతు బజార్లు
- ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర
- అందరూ భాగస్వాములు కావాలి
- కర్నూలు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం



# ఆపరేషన్ సిందూర్ అద్భుత విజయం

- 3 రోజుల్లోనే కాళ్లబేరానికి వచ్చిన పాకిస్థాన్
- యుద్ధాన్ని నివారిస్తూ కీలకంగా వ్యవహరించిన మోదీ
- ట్యాంక్‌బండ్‌పై తిరంగా ర్యాలీలో వక్తల ప్రశంసలు
- వేలాది మందితో జరిగిన ర్యాలీ.. పాల్గొన్న వెంకయ్యనాయుడు, కిషన్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైనిక సత్తా ప్రపంచానికి తెలిసి వచ్చిందని ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన తిరంగా ర్యాలీలో వక్తలు చెప్పారు. పాక్ ఎయిర్ బేస్‌లపై బ్రహ్మోస్ క్షిపణుల వర్షంతో భీతిల్లిన పాక్ మూడు రోజుల్లోనే కాళ్లబేరానికి వచ్చిందన్నారు. కాల్పుల విరమణకు ఒప్పుకోవడం ద్వారా యుద్ధాన్ని నివారిస్తూ ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారని నేతలు కీర్తించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన


-మిగతా2లో





# పులికి రక్షణేది?

- వేటగాళ్ల ఉచ్చుకు ఎల్లూరు అటవీ ప్రాంతంలో పెద్దపులి మృతి
- విచారణ జరుపుతున్న అటవీ శాఖ అధికారులు, అదుపులోకి ఆరుగురు అనుమానితులు
- రింగరేట్ ఘటన మరువక ముందే మరో పెద్దపులి హతం
- వీడని అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం
- ఏడాదిలోనే మూడు పులులు మృతి

అడవికి రాజు పెద్దపులి.. వర్తమానంలో పులికే రక్షణ లేకుండా పోతోంది. పట్టించుకోవాల్సిన అటవీ శాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండటంతోనే పులులు హతమవుతున్నాయనే ఆరోపణలున్నాయి. అటవీ ప్రాంతంలో వేటగాళ్లను పోనీయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు అటవీ శాఖ అధికారులు ప్రకటనలు చేస్తున్నప్పటికీ అవి ప్రకటనలకే పరిమితమవుతున్నాయన్న ఆరోపణలున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతోనే పులులు హతమవుతున్నట్టు వన్యప్రేమికులు పేర్కొంటున్నారు. ఈఏడాదిలోనే సిర్పూరు నియోజకవర్గంలో మూడు పులులు హతం కావటం సర్వత్రా చర్చకు దారితీస్తోంది.

**ఖననం చేసిన కళేబరం పెద్దపులిదే..** రెండురోజుల క్రితం పెంచికల్‌పేట మండలం ఎల్లూరు అటవీ ప్రాంతంలో పెద్దపులిని చంపేసి ఖననం చేసినట్టు వచ్చిన పుకార్లపై అటవీ శాఖ అధికారులు శుక్రవారం రాత్రి నుంచి విచారణ చేపట్టి పెద్దపులిని చంపేసినట్టు నిర్ధారణ చేశారు. పెంచికల్‌పేట అటవీ ప్రాంతం సమీపంలో తిరుగుతున్న పులి ఈ నెల 13 వరకు సీసీ కెమెరాలో ట్రాప్ కాగా, 14 నుంచి కన్పించకుండా పోయింది.




# సీజనొస్తున్నా.. సరఫరా ఏదీ

- రాయితీ విత్తన పంపిణీలో తాత్సారం
- బడ్జెట్‌లో 240 కోట్లు కేటాయింపు
- 40శాతం కోత పెట్టాలంటున్న ఆర్థిక శాఖ?
- ఇంకా నిధులు విడుదల చేయని వైనం
- విత్తన సరఫరాదారులకు గత ప్రభుత్వం 800 కోట్లు బకాయి
- మళ్లీ అప్పు ఇచ్చేందుకు విముఖత
- ఇండెంట్ పెట్టని వ్యవసాయ శాఖ

ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగానే వస్తున్నాయి. కొద్ది రోజుల్లో ఖరీఫ్ సాగు ప్రారంభం కానుంది. కానీ రైతులకు రాయితీ విత్తనాల సరఫరాలో ప్రభుత్వ శాఖలు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నాయి. ఏటా ఈపాటికే ఏపీ సీడ్స్ నుంచి వరి, మినుము, పెసర, కంది, వేరుశనగ, ఉలవ, సజ్జ, రాగి విత్తనాలు రైతులకు పంపిణీ కోసం మండల కేంద్రాలకు చేరేవి. ఈ ఏడాది ఇంత వరకు వ్యవసాయ శాఖ ఏపీ సీడ్స్‌కు ఇండెంట్ కూడా పెట్టలేదు. విత్తన రాయితీకి సంబంధించిన నిధులు ఆర్థిక శాఖ నుంచి ఇంకా విడుదల కాకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. 2024 ఖరీఫ్‌లో రూ.200 కోట్ల రాయితీతో వరి, అపరాలు, చిరుధాన్యాలు, పచ్చిరొట్ట విత్తనాలు కలిపి 6.32 లక్షల క్వింటాళ్లు రైతులకు సరఫరా చేశారు. 2024-25 రబీలో విత్తన రాయితీకి ప్రభుత్వం రూ.130 కోట్లు ఖర్చు చేసింది.




# ప్రాణాలు పోతున్నా... పట్టించుకోరా?

## కార్మికులకు భద్రత కరువు

## యంత్రాల మధ్య నలిగిపోతున్న శ్రమజీవులు

2023 జూన్ 16న బూర్జ మండలం కొరగాం పంచాయతీ పరిధిలోని ఓ క్వారీలో రాళ్లు పేర్చుతున్న క్రమంలో బాంబు పేలి.. ఒడిశాకు చెందిన దాసు అనే కార్మికుడు మృతిచెందాడు. 2023 జూలై 17న టెక్కలి మండలంలోని ఓ క్వారీలో ఎయిర్ కంప్రెషర్ పేలి బిహార్‌కు చెందిన భూషన్‌దాస్ అనే కార్మికుడు మృతిచెందాడు. 2023 ఆగస్టు 12న టెక్కలి మండలంలో ఓ గ్రానెట్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఎక్స్‌కవేటర్ డ్రైవర్ గంగు రమణమూర్తి అనే కార్మికుడు మృతిచెందాడు. విధి నిర్వహణలో ఉండగా.. గ్రానైట్ బ్లాక్ పడడంతో కేబిన్‌లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయాడు. గతేడాది మార్చి 9న టెక్కలి మండలంలోని ఓ గ్రానైట్ పరిశ్రమలో తాపీమేస్త్రీగా పనిచేస్తున్న ఓ కార్మికుడు మృతిచెందాడు. క్వారీలో బ్లాక్ డ్రిల్ చేస్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. ఆస్పత్రికి తరలించగా చనిపోయాడు. గత ఏడాది జూన్ 29న పైడిభీమవరంలోని సరాక రసాయన పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పరిశ్రమలోని ఒక బ్లాక్‌లో ప్రమాదవశాత్తు పెద్దఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఆ సమయంలో సమీపంలో కార్మికులు లేకపోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. గత ఏడాది జూలైలో పైడిభీమవరం పారిశ్రామికవాడలోని శ్రేయస్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. నిల్వల గోదాములపై రేకులు బిగిస్తుండగా ప్రమాదవశాత్తు షమీర్‌షేక్, రహిబుల్‌షేక్ ప్రాణాలు

# ఆపరేషన్ సిందూర్ అద్భుత విజయం

సందర్భంగా సైనికులకు సంఘీభావంగా సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఫోరం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ట్యాంక్ బండ్ మీదుగా చిల్డ్రన్ పార్కువద్ద ఉన్న యుద్ధ ట్యాంకు వరకు వేలాదిమందితో తిరంగా ర్యాలీ నిర్వహించారు. వేలాది మంది జాతీయ జెండాలు చేతబూని జై జవాన్, జై కిసాన్, వందేమాతరం, భారత్ మాతాకి జై నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుతో పాటు మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, రక్షణశాఖ మాజీ సలహాదారు సతీశ్ రెడ్డి ఓపెన్ టాప్ వాహనం ఎక్కి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందరరేగా నిర్వహించిన సభలో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ పాకిస్థాన్‌తో చర్చలు జరిగితే పీఓకే విలీనంపైనే జరుగుతాయని, ఈ విషయంలో అమెరికా, చైనా తదితర దేశాల జోక్యం అవసరం లేదని, సమస్యను పరిష్కరించుకునే సత్తా భారత్‌కు ఉందన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో విరోచిత పోరాటం చేసిన సైనికులందరికీ జేజేలు కొట్టాలన్నారు. దేశాన్ని కాపాడుకోవడానికే భారత్ ఎదురు దాడికి దిగిందని, ప్రధాని మోదీ వ్యూహాత్మకంగా వ్యవహరించారని చెప్పారు. దేశ ఐకమత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వెంకయ్య చెప్పారు. మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం కేంద్రంగా రెచ్చిపోతున్న ఉగ్రవాదులకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ.. స్లీపర్ సెల్స్ హైదరాబాద్‌లోనే ఉన్నారని, ఇంటి దొంగలను గుర్తించి వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ ఉగ్రవాదుల అంతు చూసే వరకు వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఉగ్ర కుట్రలకు ప్రతిఫలం ఏమిటో పాకిస్థాన్ చూసిందన్నారు. డీఆర్డీవో మాజీ చైర్మన్ సతీశ్ రెడ్డి మాట్లాడుతూ... పాకిస్థాన్ వైమానిక స్థావరాలపై వేసిన బ్రహ్మోస్ క్షిపణులు, డ్రోన్లను కూల్చేసే యాంటీ డ్రోన్ సిస్టమ్ హైదరాబాద్‌లోనే తయారు చేసినవేనన్నారు. లెఫ్టినెంట్ జనరల్ రవిప్రసాద్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ కనీవినీ ఎరుగని గొప్ప విజయమన్నారు. మాజీ ఎంపీ, సినీనటి జయప్రద మాట్లాడుతూ ఆడపడుచుల నుదిటిపై సింధూరాన్ని తుడిచి వేస్తే ప్రతికారం ఎలా ఉంటుందో పాకిస్థాన్‌కు మోదీ చూపించారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు, మాజీ సైనికాధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తిరంగా ర్యాలీలో మందక ృష్ణమాదిగ కాలుకు స్వల్పగాయం తిరంగా ర్యాలీ సందరరేగా ట్యాంక్‌బండ్ యుద్ధ ట్యాంక్ వద్ద జరిగిన సభలో తోపులాట జరగడంతో ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు మందక ృష? మాదిగ కాలుకు స్వల్పంగా గాయమైంది. వెంటనే అనుచరులు ఆయనున్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

# పులికి రక్షణేది?

అప్పటికీ ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులు వాకాబు చేసి మహారాష్ట్ర అటవీ శాఖ అధికారులతో సంప్రదింపులు చేశారు. ఈ నెల 15న పులిని చంపినట్టు, ఖననం చేసినట్టు వచ్చిన పుకార్లపై విచారణ జరుపటంతో వేటగాళ్ల అమర్చిన ఉచ్చుకు బలైనట్టు నిర్ధారణకు వచ్చారు. మ ృతి చెందిన పులి కళేబారాన్ని బయటికి తీయగా, చర్మాన్ని, గోళ్లను అపహరించుకుపోయారు. ఏడు సంవత్సరాలు వయస్సు ఉన్న ఆడ పులిగా గుర్తించారు. వన్యప్రాణల వేట కోసం ఈ అటవీ ప్రాంతంలో ఉన్న విద్యుత్ వైర్లకు ఉచ్చు బిగించటంతోనే పులి మ ృతి చెందినట్టు అధికారులు నిర్ధారణకు వచ్చారు. ఎల్లూరు అటవీ ప్రాంతంలోనే పులి తిరుగుతున్నట్టు సమాచారం ఉండటంతో అధికారులు ఎందుకు పట్టించుకోలేదని.. వీరి నిర్లక్ష్యంతోనే పులి మ ృత్యువాత పడినట్టు పలువురు ఆరోపిస్తున్నారు. కాని అటవీ శాఖ అధికారులు మాత్రం తాము కొన్ని నెలల నుంచి విద్యుత్ అధికారులకు పులుల కారిడార్ ప్రాంతానికి విద్యుత్ వైర్లకు ఇన్సులేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాలిచ్చిన కూడా పట్టించుకోలేదని పేర్కొంటున్నారు. ఇన్సులేషన్ చేస్తే పులి మ ృత్యువాత పడేది కాదని అటవీ శాఖ అధికారులు వివరణ ఇస్తుండటం విశేషం.

– **దరిగాం ఘటనలో రెండు పులులు హతం..** కాగజ్‌నగర్ దరిగాం, రింగరేట్ అటవీ ప్రాంతంలో తరుచూ ఆవులు, మేకల మందపై పులులు దాడులు చేసేవి. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు సమాచారం ఇస్తున్నా ఎలాంటి పురోగతి లేక పోవటంతో పలువురు గతేడాది జనవరి 10న విషప్రయోగం చేశారు. ఈ ఘటనలో రెండు పులులు మ ృత్యువాత పడటంతో రాష్ట్ర అటవీ శాఖ సీరియస్‌గా తీసుకుంది. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటి(ఎన్టీసీఏ) బ ృందం పూర్తి వివరాలు సేకరించి నివేదిక సమర్పించడంతో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు అధికారులపై వేటు వేశారు. ముందస్తుగానే అటవీ శాఖ అధికారులు తేరుకుంటే రెండు పులుల ప్రాణులు పోయేవి కావని వన్యప్రాణి ప్రేమికులు పేర్కొంటున్నారు. రెండ్రోజులుగా సిర్పూరు నియోజకవర్గంలో ఉన్న పులులపై కూడా నేషనల్ టైగర్ కనర్వేషన్ అథారిటి బ ృంద సభ్యులు కూడా విచారణ జరుపుతున్నారు.

# ప్రాణాలు పోతున్నా.. పట్టించుకోరా?

జిల్లాలో కార్మికులకు భద్రత కరువైంది. క్వారీలు, పరిశ్రమలు, భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. తరచూ ప్రమాదాలు చోటుచేసుకోగా.. ఒక్కోసారి కొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొంతమంది క్షతగాత్రులుగా మిగులుతున్నారు. కార్మికుల ప్రాణాలు పోతున్నా.. యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో పైడిభీమవరం పారిశ్రామికవాడతోపాటు పలాస ప్రాంతంలో జీడి పరిశ్రమలు ఉన్నాయి. టెక్కలి, పొందూరు వంటి ప్రాంతాల్లో క్వారీలు నడుస్తున్నాయి. పరిశ్రమల్లో కార్మికులకు భద్రత లేదు. కార్మిక చట్టాలను సైతం యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయి. యంత్రాల మధ్య పనిచేసే కార్మికులకు హీట్ రెసిస్టెంట్ ఆప్రాన్లు, గమ్‌బూట్లు, హెల్మెట్లు గ్లౌజులు విధిగా అందించాలి. వీటిని అందించడంలో పరిశ్రమల యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. దీంతో పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులు మ ృత్యువాత పడుతున్నారు. బాధితులకు నామమాత్రంగా పరిహారం అందించి యాజమాన్యాలు చేతులు దులుపుకొంటున్నాయి.

**అందని ఈఎస్ఐ సేవలు** జిల్లాలో పైడిభీమవరంలో దాదాపు 30 పరిశ్రమలున్నాయి. వీటిలో తరచూ ప్రమాదాలు జరిగి కార్మికులు మ ృత్యువాత పడుతూనే ఉన్నారు. ప్రస్తుతం జిల్లాలో 22,800 మంది కార్మికులు గుర్తింపు పొందారు. కానీ వీరికి ఈఎస్ఐ సేవలు మాత్రం అందుబాటులోకి రావడం లేదు. పైడిభీమవరం పారిశ్రామిక వాడలో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు విశాఖ, లేదా విజయనగరం తరలించాల్సి వస్తోంది. అత్యవసర వైద్యం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. అందుకే తక్షణం 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రితో పాటు అత్యాధునిక వైద్యసదుపాయాలు అందుబాటులోకి తేవాలని కార్మికులు కోరుతున్నారు. కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**అమ్మో క్వారీలు..** జిల్లాలో వంద వరకూ క్వారీలు నడుస్తున్నాయి. అందులో అనుమతి ఉన్నవి కొన్నే. ప్రధాన రాజకీయ కుటుంబాలకు చెందిన వారి చేతిలో క్వారీలు ఉన్నాయి. అక్కడ ప్రమాదాలు జరిగి కార్మికులు మ ృత్యువాత పడుతున్నా.. బయటకు రాకుండా మేనేజ్ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. టెక్కలి, నందిగాం, పొందూరు, కంచిలి, పలాస మండలాల్లో క్వారీల నిర్వహణ అధికం. ఇక్కడ ప్రమాదాలు నిత్యక ృత్యంగా మారాయి. కానీ వెలుగుచూసిన ఘటనలు కొన్నే. రాజకీయ జోక్యంతో అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి మైన్స్ మేనేజర్ పర్యవేక్షణలో గ్రానైట్ క్వారీ నిర్వహణ పనులు చేయాలి. కాగా జిల్లాలోని గ్రానైట్ క్వారీల్లో మైన్స్ మేనేజర్ పోస్టులు ఎక్కడా భర్తీకాలేదు. ఫలితంగా క్వారీల నిర్వహణ అడ్డగోలుగా సాగుతోంది. గ్రానైట్ క్వారీల్లో పేలుళ్లకు చీఫ్‌కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్స్, చెన్నై అనుమతులు ఉండాలి. కానీ జిల్లాలో ఆ పరిస్థితులు ఎక్కడా లేవు. గతంలో కోటేశ్వరరావు కలెక్టర్‌గా వ్యవహరించినప్పుడు గ్రానైట్ క్వారీల్లో పేలుళ్లకు సంబంధించి ఎన్‌వోసీలు జారీచేశారు. ఆ తరువాత ఎన్‌వోసీల జారీ ప్రక్రియ గాలికొదిలేశారు. జిల్లాలో టెక్కలి, కోటబొమ్మాళి, నందిగాం, మెళియాపుట్టి, సారవకోట, పాతపట్నం తదితర ప్రాంతాల్లో గ్రానైట్ క్వారీలు ఎక్కువగా ఉన్నాయి. టెక్కలి ప్రాంతంలో గూడేం, సొంటినూరు, లింగాలవలస, అడ్డుకొండ, మొఖలింగాపురం తదితర ప్రాంతాల్లో క్వారీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా క్వారీల్లో యథేఛగా పేలుళ్లు జరుగుతున్నా పోలీసులు సైతం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. క్వారీల్లో ఏదైనా ప్రమాదం జరిగితే.. మ ృతుల కుటుంబ సభ్యులకు యాజమానులు కొంత పరిహారం ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారు. భద్రతా ప్రమాణాలు మాత్రం పాటించడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వారీల్లో ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు హడావుడి చేయడం, ఆ తరువాత వాటి ఊసు మరిచిపోవడం పరిపాటిగా మారిందని ఆరోపిస్తున్నారు.

**కానరాని తనిఖీలు** వాస్తవానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి పరిశ్రమలను తనిఖీ చేయాలి. ఇన్‌స్పెక్టరీ ఆఫ్ ఫ్యాక్టరీస్, భూగర్ోగనుల శాఖ, కార్మిక శాఖ అధికారులు తనిఖీ చేయాలి. కానీ ఈ అధికారులు ఎక్కడుంటారో చెప్పలేని పరిస్థితి నెలకొంది. జిల్లాల విభజన జరిగినా.. ఈ కార్యాలయాలు మాత్రం ఉమ్మడిగానే కొనసాగుతున్నాయి. సిబ్బంది కొరత సాకుతో తనిఖీలు సక్రమంగా సాగడం లేదు. పరిశ్రమల నిర్వహణలో యాజమాన్యాల నిర్లక్ష్యం, భద్రతాచర్యలు పాటించకపోవడం, కార్మిక చట్టాలను అమలు చేయకపోవడంతో కార్మికులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా కార్మికుల భద్రతపై ప్రభుత్వం ద ృష్టి సారించాల్సిన అవసరముంది.

**పట్టించుకోని కార్మిక శాఖ** జిల్లాలో కార్మిక శాఖ ప్రేక్షక పాత్రకే పరిమితమవుతోంది. పరిశ్రమలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదు. కార్మిక చట్టాలను అమలు చేయకపోయినా చర్యలు తీసుకోవడం లేదు. కనీసం పరిశ్రమల్లో భద్రతా చర్యలు ఎలా ఉన్నాయో తనిఖీ చేసేందుకు కూడా ముందుకు రాకపోవడం దారుణం. ఇప్పటికైనా ద ృష్టి పెట్టాలి.

# సీజనొస్తున్నా.. సరఫరా ఏదీ

ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్ల విత్తన రాయితీకి బడ్జెట్‌లో రూ.240 కోట్లు కేటాయించారు. ఈ మేరకు విత్తన పంపిణీకి వ్యవసాయ శాఖ అంచనాలు వేసింది. కానీ ఆర్థిక శాఖ ఇంత వరకు నిధులు విడుదల చేయలేదు. పైగా ఖజానాపై అనేక రకాలుగా భారం పడుతుండటంతో రాయితీ విత్తన సరఫరాను 40 శాతానికి కుదించాలని ఆర్థిక శాఖ ప్రతిపాదించినట్లు తెలిసింది. ప్రస్తుత ఖరీఫ్‌లో రాయితీ విత్తన పంపిణీకి రూ.150 కోట్లకు పైగా అవసరం ఉండగా, నిధుల విడుదలపై ఆర్థిక శాఖ నుంచి స్పందన లేదు. కనీసం మొదటి త్రైమాసికానికి ఇవ్వాల్సిన నిధులు కూడా రాక.. వ్యవసాయ శాఖ కూడా అప్పు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**బకాయి, వడ్డీల భారం** గత ప్రభుత్వం ఐదేళ్లలో విత్తన సరఫరాదారులకు రూ.800 కోట్లు బకాయిలు పెట్టింది. ఈ బకాయికి నెలకు రూ.8 కోట్లు దాకా వడ్డీ చెల్లించాల్సి వస్తోంది. బకాయి పేరుకుపోవడంతో సరఫరాదారులు మళ్లీ అప్పు ఇచ్చేందుకు ముందుకు రావట్లేదు. మరోవైపు పాత బకాయిలకు వడ్డీలకు నిధులు సర్దుబాటు చేయలేక వ్యవసాయ శాఖ, ఏపీ సీడ్స్ అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. నిధుల కొరత సాకుతో ఆర్థిక శాఖ ఈ ఏడాది ఇంత వరకు విత్తన రాయితీకి నిధులు విడుదల చేయకపోవడం.. కొత్త అప్పు పుట్టకపోవడంతో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు తలలు బాదుకుంటున్నారు. మరోవైపు పంటల సాగు సీజన్ ప్రారంభం కానుండటంతో రైతులు రాయితీ విత్తనాల కోసం కొన్ని రోజులుగా స్థానిక వ్యవసాయ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ముఖ్యంగా రాయలసీమ రైతులు వేరుశనగ, రాగి, సజ్జ వంటి రాయితీ విత్తనాల కోసం ఎదురు చూస్తున్నారు. సకాలంలో విత్తనాలను రైతులకు అందించలేకపోతే అనేక సమస్యలు వస్తాయని క్షేత్రస్థాయి సిబ్బంది కూడా భావిస్తున్నారు. ఏటా విత్తనాల ధరలు పెరిగిపోతుండటంతో రాయితీపై విత్తనాలు అందితేనే పంట వేసే పరిస్థితి ఉంటుందని వెనుకబడిన ప్రాంతాల సన్న, చిన్నకారు రైతులు అంటున్నారు. ఈ పరిస్థితుల్లో రాయితీ విత్తన పంపిణీపై ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకోవాలని రైతు సంఘాల నేతలు కోరుతున్నారు.

**పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ** భూసారం పెంపుదలకు ఉపయోగపడే, పచ్చి రొట్ట ఎరువులుగా వాడే జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలను వ్యవసాయ శాఖ డీ కృషి యాప్ ద్వారా రైతులకు పంపిణీ చేస్తోంది. ఒక్కో రైతుకు ఐదెకరాలకు సరిపడా విత్తనాలను 50 శాతం రాయితీపై సరఫరా చేస్తోంది. తొలిసారిగా 10 కిలోల పచ్చి రొట్ట విత్తనాల మిశ్రమ సంచులను అందిస్తోంది. ఒక్కో ప్యాకెట్ ధర రూ.1,296 కాగా, రాయితీపై రూ.648కే ఇస్తోంది. కాగా ఈ ఏడాది రాష్ట్రానికి 1,736 క్వింటాళ్ల బ్రీడర్ విత్తనాల సరఫరాకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

# బదిలీల్లో తేడాలు జరిగితే అధికారులదే బాధ్యత

## వ్యవసాయశాఖ ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు



**అమరావతి, మే 17** ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో వ్యవసాయశాఖలోనూ బదిలీలకు చర్యలు మొదలయ్యాయి. జిల్లా, జోనల్, స్టేట్ లెవల్ పోస్టులను ఉటంకిస్తూ, ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన శాఖాపరమైన మార్గదర్శకాలను డైరెక్టర్ డిల్లీరావు శనివారం జారీ చేశారు. బదిలీల్లో ఏవైనా వ్యత్యాసాలు జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. 2025 మే 31నాటికి ఒకే స్థానంలో ఐదేళ్లు పూర్తి చేసిన ఉద్యోగుల జాబితాను కేడర్ వారీగా పూర్వ జిల్లాల వ్యవసాయ అధికారులందరూ ఈనెల 19లోపు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా డైరెక్టరేట్‌కు అందించాలని ఆదేశించారు.

# ముగిసిన సజ్జల కస్టడీ



**విజయవాడ, మే 17** మద్యం స్కామ్ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న సజ్జల శ్రీధర్‌రెడ్డి కస్టడీ శనివారంతో ముగిసింది. విచారణ ముగిసిన అనంతరం ఆయన్ను విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించి ఏసీబీ కోర్టుకు తీసుకొచ్చారు. విచారణలో పోలీసులు ఏమైనా ఇబ్బంది పెట్టారా? అని న్యాయాధికారి ప్రశ్నించారు. అలాంటిదేమీ లేదని ఆయన సమాధానం ఇచ్చారు. మద్యం కేసుతో తనకి ఎలాంటి సంబంధం లేదని శ్రీధర్‌రెడ్డి న్యాయాధికారి భాస్కరరావుకు వివరించారు. 20వ తేదీన తనకు రిమాండ్ పొడిగింపు ఉందని, అప్పుడు ఐదు నిమిషాలు సమయం ఇవ్వాలని కోరారు. తాను చెప్పుకోవాల్సిన విషయాలు కొన్ని ఉన్నాయని, అందుకోసమే ఈ విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. చెప్పాలనుకున్న విషయాలను రాతపూర్వకంగా అందజేయాలని న్యాయాధికారి ఆదేశించారు. అనంతరం శ్రీధర్‌రెడ్డిని జిల్లా జైలుకు తరలించారు.

# సనాతన ధర్మ రక్షణకు మునివాహన సేవ

## దళిత పీఠాధిపతిని భుజాలపై మోసిన బ్రాహ్మణ పీఠాధిపతి

### తిరుపతి జిల్లా రాయలచెరువుపేటలో నిర్వహణ



**రామచంద్రాపురం, మే 17** సనాతన ధర్మ రక్షణ కోసం సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం రాయలచెరువుపేట ఛాయామార్తాండ శనైశ్చర దేవస్థానం వద్ద శనివారం మునివాహన సేవ కార్యక్రమం జరిగింది. ఈ సందరరేగా అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లిలో దళిత వర్గానికి చెందిన మాతంగి మహాపీఠం పీఠాధిపతి మాతానందగిరి స్వామిని ఛాయా మార్తాండ పీఠాధిపతి ఉంగరాల సుబ్రహ్మణ్య శాస్త్రి తన భుజాలపై మోసుకుంటూ ఆలయంలోకి తీసుకెళ్లి సత్కరించారు. అంతకుముందు మాతానందగిరిస్వామికి పాదపూజ చేశారు. మహాభక్తుడిని భగవంతుడిగా పూజించడమే ముని వాహనసేవ అని పేర్కొన్నారు. సమరసత వేదిక జాతీయ కన్వీనర్ కె. శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ, సనాతన ధర్మ రక్షణ కోసం ఈ కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. మన దేశంలో 2,700 సంవత్సరాల క్రితం ఈసేవ ఉండేదన్నారు. మాతానందగిరి స్వామి మాట్లాడుతూ.. రామానుజాచార్యులు, ఆది శంకరాచార్యుల పరంపరంగా హిందూ చైతన్యాన్ని పెంపొందిస్తున్నామన్నారు. సమరసత సేవ ఫౌండేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఎం.లీలాక ృష? అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె.మన్మథరావు, కన్వీనర్ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోవిందప్పకుప్రత్యేక సదుపాయాలు

**విజయవాడ, మే 17** మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి, విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న గోవిందప్ప బాలాజీకి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని ఏసీబీ కోర్టు న్యాయాధికారి పి.భాస్కరరావు శనివారం ఆదేశాలు జారీచేశారు. తనకు ఏ లేదా బీ క్లాస్ బ్యారక్ కేటాయించాలని, ఇంటి నుంచి భోజన సదుపాయం, న్యాయవాదితో ములాఖత్‌లు పెంచాలని కోరుతూ గోవిందప్ప పిటిషన్ వేశారు. దీనిపై వాదనలు ముగియడంతో న్యాయాధికారి ఉత్తర్వులు ఇచ్చారు. గోవిందప్ప బాలాజీ నిద్రపోవడానికి మంచం, దిండు, దుప్పటి ఏర్పాటు చేయాలని అందులో పేర్కొన్నారు. ఇంటి నుంచి భోజనాన్ని అనుమతించే విషయంపై జైలు అధికారి నిర?యం తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏ లేదా బీ క్లాస్ కేటగిరి బ్యారక్‌ను కేటాయించే అంశాన్ని పరిశీలించాలని జిల్లా కలెక్టర్‌కు సిఫారసు చేశారు.

# చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు



**కడప, మే 17** చరిత్రలో నిలిచిపోయేలా మహానాడును నిర్వహిస్తామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు చెప్పారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో కడప నగర శివార్లలోని పబ్బాపురం గ్రామం వద్ద 125 ఎకరాల్లో ప్రతిషా'త్మకంగా మహానాడు కార్యక్రమాన్ని టీడీపీ నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో మహానాడు ఏర్పాట్లను శనివారం పల్లా శ్రీనివాసరావు పరిశీలించారు. తొలి రెండు రోజుల ప్లీనరీ సభావేదిక, చివరి రోజు బహిరంగ సభ వేదిక, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను ఆయన పరిశీలించారు. కడపలో నిర్వహించే ఈ మహానాడును కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని టీడీపీ భావిస్తోంది. చివరిరోజు ఐదు లక్షల మందితో బహిరంగసభ నిర్వహించనున్నారు. రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి జనసమీకరణ చేయనున్నారు. ఇక ట్రాఫిక్, ఇతర అంశాలకు సంబంధించి కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎస్పీ అశోక్‌కుమార్ వేదిక ప్రాంతాన్ని పరిశీలించి చర్చించారు. చిత్తూరు–కర్నూలు జాతీయ రహదారి పక్కనే రింగురోడ్డులో మహానాడు నిర్వహిస్తున్నందువల్ల కడప, పరిసరాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బందుల్లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 300 ఎకరాలను వాహనాల పార్కింగ్ కోసం సిద్ధం చేశారు. మహానాడు వేదికను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పుత్తా చైతన్య కూడా పరిశీలించారు.

**నేడు మంత్రుల రాక** మహానాడు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు మంత్రులు అనిత, నిమ్మల రామానాయుడు, సవిత, మండిపల్లె రాంప్రసాదరెడ్డి, సుభాషతో పాటు సీఎం ప్రోగ్రాం కన్వీనర్ వెంకటేశ్ ఆదివారం కడపకు వస్తున్నారు. సాయంత్రం 4 గంటలకు మహానాడు వేదిక వద్ద కోఆర్డినేషన్ సమావేశం నిర్వహిస్తారు. మహానాడును విజయవంతం చేసేందుకు.. ప్లీనరీ వేదిక, బహిరంగసభ ఆహ్వానితులు, ట్రాన్స్‌పోర్టు, బస, రక్తదానం, ఆహారం తదితర కమిటీలను ఏర్పాటు చేస్తారు. కాగా.. కడపలో శనివారం నిర్వహించిన తిరంగ ర్యాలీలో పల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సుజనా చౌదరిని పరామర్శించిన సీఎం చంద్రబాబు




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరిని పరామర్శించారు. ఇటీవల లండన్‌లో ప్రమాదానికి గురై, భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న సుజనా చౌదరి ప్రస్తుతం హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందరరేగా చంద్రబాబు ఆయన్ను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ సాగర్ సొసైటీలో ఉన్న సుజనా చౌదరి నివాసానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లారు. కొద్ది రోజుల క్రితం లండన్ పర్యటనలో ఉన్నప్పుడు సుజనా చౌదరి ప్రమాదవశాత్తూ బాత్రూంలో జారిపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఆయన కుడి భుజానికి తీవ్ర గాయం కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్ కు తీసుకువచ్చారు

# 100 మంది పలస్తీనియన్ల మృతి







**గాజా మే 17 పల్లె వెలుగు ప్రతినిధి** రణరంగమైన పశ్చిమాసియా గాజాపై కొనసాగిన ఇజ్రాయిల్ భీకర దాడులు జెరూసలేం: పశ్చిమాసియా రణరంగమైంది. గాజాపై ఇజ్రాయిల్ గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు జరిపిన భీకర దాడుల్లో 100 మంది పలస్తీనియన్లు చనిపోయారు. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్, దేర్ అల్-బలా నగర శివార్లపై ఇజ్రాయిల్ వైమానిక దాడులు చేసింది. 48 మృతదేహాలను ఇండోనేషియా ఆసుపత్రికి తీసుకెళ్లగా... మరో 16 మృతదేహాలను నాసర్ ఆసుపత్రికి తరలించారని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. శిథిలాల కింద పదుల సంఖ్యలో ప్రజలు చిక్కుకుపోగా వారిలో ఎవరూ ప్రాణాలతో లేరని తెలుస్తోంది. తాజా పరిస్థితిపై హమాస్ తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తంచేసింది. ఇజ్రాయిల్ అమానవీయతను ఎండగట్టాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరింది. హమాస్ అంతమే లక్ష్యంగా దాడులను మరింతగా విస్తరించేందుకు కట్టుబడి ఉన్నట్లు ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. ఇజ్రాయిల్ దాడుల్లో ఇప్పటివరకు 53,010 మంది వలస్తీనియన్లు చనిపోగా, గాయపడిన వారి సంఖ్య 1,19,9196 2ఠ%శీ% ఆరోగ్యశాఖ వెల్లడించింది. అయితే శిథిలాల కింద చిక్కుకున్న వారిలో ఎవరూ ప్రాణాలతో లేరన్న అంచనా మేరకు మృతుల సంఖ్యను 61,700గా సవరించి ప్రభుత్వ మీడియా కార్యాలయం ఒక ప్రకటన చేసింది.

**పలస్తీనియన్లకు సాయం ఆవశ్యం్న ట్రంప్**

పశ్చిమాసియా పర్యటన వేళ పలస్తీనియన్ల దీనస్థితిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ వారికి సాయం అవసరమని అన్నారు. గాజా ప్రజలు వస్తులు ఉంటున్నారని, వారికి సహాయాన్ని అందించడం తక్షణాశ్వమన్నారు. గాజాపై బజ్రాయిల్ దురాక్రమణను సమర్థిస్తారా అన్న ప్రశ్నకు 'వచ్చే నెలలో చాలా మంది పనులు జరుగుతాయి' అని ట్రంప్. బదులిచ్చారు. 'మనం పలస్తీనియన్లకు సాయం అందించాలి. గాజా ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు కాబట్టి రెండు పక్షాలను దృష్టిలో పెట్టుకొని ముందుకెళ్లడం అవసరం' అని ట్రంప్ తెలిపారు. గాజాను స్వేచ్ఛా ేమండలంగా మార్చేందుకు కృషి చేస్తానని, గాజాకు సంబంధించి తనకు మంచి ఆలోచనలు. ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు.

## రాష్ట్ర గవర్నర్ కి ఘనంగా స్వాగతం పలికిన జిల్లా అధికారులు :వినోద్ కుమార్





**అనంతపురం మే 17 పల్లె వెలుగు ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ ఐఎఎస్, జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ లు శనివారం ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక జెఎన్టీయులో జరుగుతున్న స్నాతకోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు గవర్నర్ శనివారం అనంతపురం చేరుకున్నారు. రైలు మార్గంలో విచ్చేసిన గవర్నర్ కి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు స్థానిక రైల్వే స్టేషన్ లో స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛరే అందజేశారు.

## సి బెళగల్ గ్రామంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**సి.బెలగల్ పల్లె వెలుగు మే 17** గ్రామ పరిశుభ్రత కోసం మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించిన డిప్యూటీ ఎంపీడీవో జీ .ఈశ్వరయ్య స్వామి సి.బెళగల్ మండలం సి.బెళగల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మేరకు సి.బెళగల్ ఎంపీడీవో . రాణెమ్మ ,డిప్యూటీ ఎంపీడీవో .జీ .ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రతి నెల మూడో శనివారం జరిగే స్వర? ఆంధ్ర-స్వఛ ే ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం కోసం మంచి ఆరోగ్యం కోసం మన గ్రామాన్ని మన చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి చెత్త,పొడి చెత్త,ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు వేరు డస్ట్ బీన్ చెత్త బండికి అందించాలని ప్రతి ఒక్కరూ గ్రామ పరిశుభ్రతకు పాటుపడాలని ప్రజలకు తెలియజేసి వారితో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ బెలగల్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీల్ రాణి సర్పంచ్ పాండురంగన్న ,ఏ పి ఎం మెడికల్ డిపార్ట్మెంట్ గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది ఏఎన్ఎం .%జ% ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆచారం పేరిట అమానుషం!





**ఇండోర్ మధ్యప్రదేశ్ మే 17 పల్లె వెలుగు ప్రతినిధి** బిడ్డకి ఆరోగ్యం బాగోకపోతే అమ్మానాన్న ఎంతగానో తల్లడిల్లిపోతారు. మరణం తనని ఆవహిస్తుందని తెలిసిన క్షణాన వారి బాధ వరా?నాతీతం, 'లాభం లేదు, ఇంటికి తీసుకెళ్లిపోండ'ని డాక్టర్లు చెప్పినా, తను తుది శ్వాస విడిచేవరకు ఆస్పత్రి బెడ్ పై నుంచి కిందికి దించనీయరు. కానీ ఇండోర్ కి చెందిన ఉన్నత విద్యావంతులైన ఓ అమ్మానాన్న అందుకు భిన్నంగా వ్యవహరించారు. తమ మూడేళ్ల చిన్నారి అనారోగ్యంతో చనిపోతుందని తెలిసిన క్షణాన తనని ఆస్పత్రి నుంచి ఆశ్రమానికి తరలించారు. ఆచారం పేరుతో ఆ చిన్నారికి వైద్యం అందకుండా, ఆహారం ఇవ్వకుండా చేశారు. ఫలితంగా అధునాతన వైద్యం అందుతూ సునాయాసంగా ఊపిరి వదలాల్సిన ఆ పసిది, తీవ్ర బాధతో నిమిషాల వ్యవధిలోనే మరణించింది. ఇంత దారుణానికి ఆ అమ్మానాన్ని ఎందుకు ఒడిగట్టారు? దీనివల్ల వాళ్లకి ఒనగూరినది ఏంటి? 'ప్రజలెప్పుడూ మనసూర్తిగా చెడ్డ కార్యాలకి పూనుకోరు. కానీ అదే ప్రజలు ఆచారం పేరుతో మూఢవిశ్వాసాలకు పోయి ఎంతటి దారుణానికైనా ఒడిగడతారు' అని 17వ శతాబ్దంలోనే రచయిత బ్లాయిస్ పాస్కల్ అన్నారు. ఇప్పుడు 21వ శతాబ్దంలో కూడా ఇండోర్ ఉదంతం గురించి తెలుసుకుంటే ఆ మాటలు అక్షరసత్యాలని రుజువు అవుతున్నాయి. నమిత( పేరు మార్చాం)కి మూడేళ్లు బ్రెయిన్ ట్యూమర్తో బాధపడుతోంది. తన అమ్మానాన్న ఐటి నిపుణులు. జనవరిలో నమిత కోలుకోవాలని అత్యాధునిక చికిత్స చేయించారు. అయితే మార్చి నాటికి అది మళ్లీ తిరగబెట్టింది. ఈసారి నమితకి ఆ తల్లీదండ్రీ వైద్యం చేయించలేదు. తమ మతాచారం ప్రకారం తనని 'సంతార' అనే ఉపవాస దీక్షకి సిద్ధం చేశాడు. విద్యావంతులు, ధనికులు అయిన ఆ తల్లీదండ్రీకి ఆ పాపకి వైద్యం అందించడం పెద్ద సమస్య కాదు. కానీ ఈ దారుణానికి పాల్పడ్డారు. కారణం మరో జన్మలోనైనా పాప ఆరోగ్యవంతంగా పుడుతుందని మత గురువు బోధించారు అతడి మాట తు.చ తప్పకుండా అమలు చేసి, బిడ్డ మరణానికి కారణమైన ఆ అమ్మానాన్నని ఎవరూ నిందించలేదు. పైగా వారిని ఎంతో కీర్తించారు. అమెరికాకి చెందిన ఓ సంస్థ ఏకంగా అతి చిన్న వయసులో 'సంతార' ఆచరించినందుకు పాప పేరును గోల్డెన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కి ఎక్కించింది. అప్పటి వరకు వారి కమ్యూనిటీకే పరిమితమైన ఈ విషయం అప్పుడే ప్రపంచానికి తెలిసింది. ''సంతారా' లేక 'సల్లేఖన' పేరుతో జైన మతంలో ఓ ఆచారం ఉంది. దీని ప్రకారం స్వఛరేద మరణం కోరుతూ ఆహారపానీయాలు మాని ఉపవాసదీక్షకి పూనుకుంటారు. ఆయా వ్యక్తుల శక్తిసామర్థ్యాలను బట్టి ఈ క్రతువు కొన్ని రోజులు లేదా కొన్ని నెలల పాటు జరిగి, వారి మరణంతో పూర్తవుతుంది. ఎక్కువగా జైన మతానికి చెందిన వృద్ధులు దీన్ని ఆచరిస్తారు. అనధికార గణాంకాల ప్రకారం ఏడాదికి 200 మంది ఈ ఆచారం తీసుకుని చనిపోతున్నారు. ఈ మొత్తం వ్యవహారాన్ని పరిశీలిస్తే దీన్ని ఆత్మహత్యగా భావించాలి. కానీ ఎక్కడా ఆ తలంపే రాదు. నమిత మరణించిన 45 రోజుల తరువాత ప్రశాంసాపత్రం ప్రకటనతో ఈ విషయం బయటికి వచ్చింది. దీంతో మరోసారి ఈ ఆచారం చర్చలకు దారితీసింది. దీన్ని సమర్థించుకోవడం కోసం ఆ కుటుంబాలు ఆయా వ్యక్తులు ఇష్టపూర్వకంగానే దీన్ని ఆచరిస్తారని చెబతారు. అయితే ఇక్కడ నమిత విషయం వేరు. ఆమె మూడేళ్ల పిల్ల అంత చిన్న పిల్ల ఇష్టపూర్వకంగా చేసిందని ఎలా ఒప్పుకోవాలి? రాజ్యాంగం ప్రకారం 18 ఏళ్లు నిండేవరకు ఓటుహక్కు రాదు, డ్రైవింగ్ లైసెన్సు మంజూరు చేయరు. అలాచూసినా ఇది చట్టవిరుద్ధమైన చర్య కానీ నమిత తల్లిదండ్రులపై, గురువుపై ఎవరూ, ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. చికిత్స తీసుకుంటూ నొప్పి నుండి ఉపశమనం పొందుతూ నమిత చనిపోవడం వేరు. వైద్యానికి దూరమై, విపరీతమైన నొప్పి అనుభవిస్తూ మరణించడం దారుణమని ఆ అమ్మానాన్నకి ఎవరు చెబుతారు? అసలు వాళ్లకి ఆ ఆలోచనైనా వస్తుందా! అంటే రాదనే చెప్పాలి.. ఎందుకంటే గతంలో ఇలాంటి ఘటన జరిగినప్పుడు ఎదురైన పరిస్థితులు తెలుసుకోవాలి. కొన్నేళ్ల క్రితం ఇదే కమ్యూనిటీకి చెందిన వజ్రాల వ్యాపారి 13 ఏళ్ల కూతురు ఈ 'సంతారా'కి బలైంది. అప్పుడు ఆమె 8వ తరగతి చదువుతోంది. కలెక్టరు కావాలని కలలుగంది. కానీ విచిత్రంగా ఒక రోజు 'సల్లేఖన'ని సిద్ధమైంది. కూతురు ఆ మాట చెప్పేసరికి అమ్మానాన్న ఎంతో సంతోషపడ్డారు. పిల్ల స్వఛరేద మరణం కోరుకుంటుందని ఊరువాడా చాటింపుచేశారు. బంధువర్గాన్ని పిలిచి విందులు, వినోదాలు చేయించారు. నగలు, పూలు, అందమైన దుస్తులు అలకరించి ఆ పిల్లని పెళ్లికూతురుగా తయారుచేశారు. వేడుకకి విచ్చేసిన మత గురువు కొంతమంది శిష్యబృందంతో ఆ పిల్లకి తెల్లని వస్త్రాలు బహుకరించారు. ఆ తరువాత ఆ పిల్ల జుట్టుని పూర్తిగా కత్తిరించి గుండుతో తెల్ల బట్టలతో తమతో ఆశ్రమానికి తీసుకుపోయారు. అక్కడికి వెళ్లాక 68 రోజుల పాటు అన్నం, నీళ్లు తీసుకోకుండా ఆ పిల్ల ఉపవాసం ఆచరించింది. ఆరోగ్యం క్షీణించి గుండెపోటు వచ్చి రెండు రోజుల చికిత్స తరువాత మరణించింది. శరీరాన్ని ఎంతలా బాధపెడితే ఇంత దారుణమైన చావు వస్తుంది. ఊహించడానికే భయంగొల్పే ఈ దావు. ఆ తరువాత ఓ వేడుకలా నిర్వహించారు. చనిపోయిన చిన్నారి శవానికి పెళ్లి కంటే ఘనంగా శోభాయాత్ర పేరుతో ఉత్సవం చేశారు. ఇప్పుడిదంతా ఎందుకు చెప్పుకోవాల్సి వచ్చిందంటే ఈ క్రతువు జరుగుతున్నంత సేపు మీడియా ఈ విషయాన్ని చాలా విస్తృతంగా ప్రచారం చేసింది. ఎక్కడా ఇదొక మూఢాచారమని ప్రసక్తే రాలేదు. అన్యాయంగా చనిపోతున్నారని ఎక్కడా ఆవేదన చెందలేదు. పైగా ఉపవాస దీక్షలో ఉన్న చిన్నారి దగ్గర ఆశీర్వాదం తీసుకునేందుకు ప్రముఖులు క్యూ కట్టారు. ఈ వార్తలు దీన్ని ఆచరించడం గొప్ప కార్యంలా భావించే స్థితికి వచ్చేలా చేశాయి. చావుని ఎవరూ ఆహ్వానించరు. ఆదీ ముక్కుపచ్చలారని పిల్లలకు ఆది సంభవించడం ఎంతో బాధాకరం. కానీ ఇక్కడా ఏ తల్లీదండ్రీ, ఏ పిల్లలూ దాన్ని చెడ్డ పనిగా అనుకోవడం లేదు. ఆచారం వారిని ఆదొక ఘనకార్యంలా ఆచరించేలా చేస్తోంది. ప్రజలు ఉద్యమించటంతో ఎన్నో మూఢాచారాలు చరిత్రలో కలిసిపోయాయి. ప్రజలు చైతన్యంతో నడిస్తేనే ఇలాంటి మూఢాచారాల నివారణ సాధ్యం.

## పాక్ కు సైనిక సమాచారం...హరియనా కు చెందిన యూట్యూబ్ జోతి అరెస్ట్




**హర్యానా మే 17 పల్లె వెలుగు ప్రతి నిధి** హర్యానాకు చెందిన యూట్యూబర్ మరి ట్రావెల్ బ్లాగర్ జ్యోతి మల్హోత్రా కూడా పాకిస్తాన్ కోసం గూఢచర్యంయు ట్రావెల్ బ్లాగర్ జ్యోతి మల్హోత్రా కూడా పాకిస్తాన్ కోసం గూఢచర్యం చేస్తున్నందుకు హర్యానా మరియు పంజాబ్లో అరెస్టయిన 6 మంది వ్యక్తులలో ఉన్నారు. పాక్ ఇంటెలిజెన్స్కు సున్నితమైన సమాచారాన్ని చేరవేసినట్లు ఆరుగురిని అరెస్టు చేశారు. కీలక కార్యకర్తలు ఏజెంట్లుగా, ఆర్థిక వాహకాలుగా, ఇన్ఫార్మర్లుగా వ్యవహరించారు. జ్యోతిపై భారతీయ న్యాయ సంహిత (బి యన్ యస్ ) సెక్షన్ 152 మరియు అధికారిక రహస్యాల చట్టం, 1923లోని సెక్షన్ 3, 4, మరియు 5 కింద అభియోగాలు మోపారు. ఆమె వ్రాతపూర్వక ఒప్పుకోలు సమర్పించిన తర్వాత ఆమె కేసును ఆర్థిక నేరాల విభాగానికి అప్పగించారు. ఆమె 2023లో పాకిస్థాన్ను సందర్శించినట్లు సమాచారం, అక్కడ ఆమెకు న్యూ ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ సిబ్బంది ఎహ్సాన్-ఉర్-రహీమ్ అలియాస్ డానిష్తో పరిచయం ఏర్పడింది. ఆపరేషన్ సింధూర్ తర్వాత డానిష్ను భారత ప్రభుత్వం పర్సనా నాన్ గ్రేటాగా ప్రకటించింది మరియు మేలో బహిష్కరించబడింది. ఆమె 2023లో పాకిస్థాన్ను సందర్శించినట్లు సమాచారం, అక్కడ ఆమెకు న్యూ ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ సిబ్బంది ఎహ్సాన్-ఉర్-రహీమ్ అలియాస్ డానిష్తో పరిచయం ఏర్పడింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత డానిష్ను భారత ప్రభుత్వం పర్సనా నాన్ గ్రేటాగా ప్రకటించింది మరియు మే 13, 2025న బహిష్కరించబడింది. అతను జ్యోతిని బహుళ పాకిస్థానీ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్లకు పరిచయం చేశాడని ఆరోపించాడు మరియు జ్యోతి కూడా అలాంటి ఒక కార్యకర్తతో కలిసి ఇండోనేషియాకు వెళ్లింది. నివేదికల ప్రకారం, జ్యోతి పాకిస్తాన్ ఇంటెలిజెన్స్తో భారతీయ ప్రదేశాల గురించి సున్నితమైన సమాచారాన్ని పంచుకుంది మరియు సోషల్ మీడియాలో పాకిస్తాన్ యొక్క సానుకూల చిత్రాన్ని ప్రదర్శించేది. యూట్యూబ్లో ఆమెకు 377 వేల సబ్స్క్రైబర్లు ఉన్నారు.

## జాతీయ రహదారిపై లారీ దగ్ధం



**గార్లేదిన్న అనంతపురం జిల్లా మే 17 పల్లె వెలుగు ప్రతి నిది** గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామ సమీపంలో గల 44వ జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం లారీ దగ్ధమైంది. జాతీయ రహదారిపై పని నిమిత్తం డ్రైవర్ లారీని రోడ్డు పక్కకు ఆపి ఉంచగా ఒక్కసారిగా లారీలో నుంచి మంటలు చెలరేగాయి. లారీలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతోనే లారీలో మంటలు వ్యాపించినట్లు డ్రైవర్ తెలిపాడు.

### కాంట్రాక్టర్ మరియు ప్రైవేటు ఇంజనీర్ నిర్మాణ లోపం వల్ల గోడకూలి గాయాల పాలైన

# క్షతగాత్రులకు ఆర్థిక సహాయం అందించాలి

**సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న,**




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 17** ఎమ్మిగనూరు పట్టణంలోని కోసిగి రోడ్డు నందు ఎల్లమ్మ బీడు దగ్గర మూడు అంతస్తుల భవన నిర్మాణ దశలో కాంట్రాక్టర్ మరియు ప్రైవేటు ఇంజనీర్ జరిపిన నిర్మాణ రాహిత్య లోపాల వలన గాయాల పాలైన క్షతగాత్రులకు ఆర్థిక సహాయం అందించాలని సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. శనివారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ గారికి ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందరరేగా సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ నిన్నటి రోజున(16.05.2025) శుక్రవారం రాత్రి 8 సమయంలో నిర్మాణం నందు గల మూడంతస్తుల భవనం నుండి ఒక గోడ కూలి పక్కనే ఉన్న పూరి గుడిసె రేకుల ఇళ్ల పై నేలకొరిగిందని అన్నారు. గుడిసెలే ఉన్న 14 మంది పేద ప్రజలు ఉమ్మడి కుటుంబంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు . మూడంతస్తుల భవనంలోని గోడ నేలకొరగడం వలన కురువ శ్రీరాములు కుటుంబం నందు గల ఇద్దరు పిల్లలు పై తీవ్ర గాయాలై వారి పరిస్థితి విషమంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన ఇద్దరు చిన్నారులు లిఖిత,రుచిత కర్నూలు కేర్ హాస్పిటల్ నందు వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో ఉన్నారని తెలిపారు. కురువ శ్రీరాములు కూడా తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. మిగిలిన కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలు వలన ప్రమాదం నుండి బయటపడ్డారని అన్నారు. నిర్మాణ బాధ్యత రహితంగా వ్యవహరించిన ప్రైవేటు ఇంజనీర్ మరియు కాంట్రాక్టర్ పై ఏమ్మిగనూరు మున్సిపాలిటీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఇంజనీర్ వారి లైసెన్సును రద్దు చేయాలని కోరారు. బాధ్యతారహితంగా వ్యవహరించిన వారి నుండి క్షతగాత్రులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, నేలకొరిగిన పూరిగుడిసెకు మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పూర్తిగా కోలుకునేంతవరకు ప్రవేట్ ఇంజనీర్ మరియు కాంట్రాక్టర్ వారే ఆసుపత్రి ఖర్చులు భరించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా మున్సిపాలిటీ అధికారులు భవన నిర్మాణం చేపడుతున్నటువంటి వారికి పూర్తిగా అవగాహన కల్పించి, నిర్మాణ రహితంగా ఉన్నటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు నాయకులు ఎస్.బాలరాజు,బాబు,పి.వై.ఎల్ నాయకులు ఎస్.మునెప్ప,యూసఫ్,ఏఐకెఎంఎస్ నాయకులు పెద్దారెడ్డి,ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

## 20న మండల సర్వసభ్య సమావేశం.



**శిరివెళ్ల :-** మండల సర్వసభ్య సమావేశం ఈనెల 20 న నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఉదయం 11 గంటలకు ప్రారంభం అయ్యే సర్వసభ్య సమావేశానికి ప్రతి ప్రభుత్వ శాఖ నుండి అధికారులు హాజరుకావాలని ఎంపీపీ తెలియజేశారు. ప్రస్తుతం ఖరీఫ్ కు సన్నద్ధం అవుతున్న అన్నదాతను దృష్టిలో పెట్టుకొని సమగ్ర సమాచారంతో సంబంధిత అధికారులు హాజరుకావాలని, అభివృద్ధి సంక్షేమం ఉపాధి అవకాశాలపై సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని సూచించారు. అధికారులు ప్రజా ప్రతినిధులు శిరివెళ్ల మీడియా ప్రతినిధులు సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని తెలియజేశారు..

# నంద్యాలలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





## -మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల (ప్రతినిధి. మే 17 .పల్లె వెలుగు ):**నంద్యాల ... నెలలో మూడవ శనివారం నిర్వహించే స్వర? ఆంధ్ర %--% స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు నంద్యాల ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ షాదికాన పక్కన ఉన్న ఫిల్టర్ బెడ్ పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలనే అంశంపై అవగాహన కల్పించేందుకు నేడు ప్రజలతో కలిసి నంద్యాలలో స్వర? ఆంధ్ర %--% స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం స్వర? ఆంధ్ర స్వఛ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు . అనంతరం మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చనే ఆలోచనతో నంద్యాల ఫిల్టర్ బెడ్ పంప్ హౌస్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు . అలాగే ఎండ ఎక్కువ ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వీలైతే తప్ప ప్రజలు బయటికి రావద్దన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , ఎన్టీఆర్ షాది ఖానా చైర్మన్ అక్బర్ బాషా , టిడిపి 6 వార్డు ఇంచార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య , గోవింద నాయుడు , పబ్బతి వేణు , మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు , మున్సిపల్ ఎంఈ గుర్రప్ప , ఏఈ లు , డిఇ లు మరియు మెప్మా సిబ్బంది , కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , టిడిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బనగానపల్లెలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





## -మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి

**బనగానపల్లె. మే 17 . పల్లె వెలుగు ):**నెలలో మూడవ శనివారం నిర్వహించే స్వర? ఆంధ్ర %--% స్వఛ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు బనగానపల్లె టాకీస్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. వేసవిని ద ృష్టిలో పెట్టుకుని ప్రజలకు తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రం.. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికులకు స్వయంగా మంచినీరు పంపిణీ మంత్రి చేశారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలనే అంశంపై అవగాహన కల్పించేందుకు నేడు ప్రజలతో కలిసి బనగానపల్లెలో స్వర? ఆంధ్ర %--% స్వఛ్ఛఆంధ్ర ర్యాలీని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి నిర్వహించారు. అనంతరం స్వర? ఆంధ్ర స్వఛ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల చేత ప్రతిజ్ఞ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చేయించారు. మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చనే ఆలోచనతో బనగానపల్లె ప్రాంతీయ వెటర్నరీ ఆస్పత్రి ఆవరణలో కొబ్బరి మొక్కలు మంత్రి బీ సీ జనార్ధన్ రెడ్డి నాటారు.

# వేసవి తాపాన్ని అరికట్టేలా చర్యలు చేపట్టండి







## -స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. మే 17 . పల్లె వెలుగు ):**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర? ఆంధ్ర - స్వఛ్ఛఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ స్వఛ్ఛరేదంగా పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శనివారం పాణ్యం మార్కెట్ యార్డులో నిర్వహించిన స్వర? ఆంధ్ర - స్వఛ్ఛఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డిపిఓ శివారెడ్డి, తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర? ఆంధ్ర - స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ స్వఛ్ఛరేదంగా పాల్గొని స్వరా?ంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు తోడ్పాటు అందించాలన్నారు. ఈ మాసం స్వర? ఆంధ్ర - స్వఛ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ వేసవి తాపాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించిందన్నారు. అనంతరం సమీపంలోని ఇసుక డంప్ ను జిల్లా కలెక్టర్ పరిశీలిస్తూ హౌసింగ్ లబ్ధిదారులకు అవసరమైన ఇసుకను ఈ డంప్ ద్వారా అందజేసి వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలువ పందిళ్లను పరిశీలిస్తూ ఆర్టీసీ ఆర్ఎంతో సమన్వయం చేసుకొని వీలైనంతవరకూ చలువ పందిళ్ళను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆర్టీసీ ప్రాంగణంలో నిర్మిస్తున్న మరుగుదొడ్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులో తేవాలన్నారు. బస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను పరిశీలించి అక్కడ ప్రయాణికులకు అందిస్తున్న వైద్య సేవలపై కలెక్టర్ వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా చలివేంద్రాల చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటంతో పాటు స్వఛ్ఛమైన త్రాగునీరు అందజేయాలన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలిస్తూ ఇంటింటి చెత్త సేకరణ పై ఆరా తీసి తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి తయారుచేసే వర్మీ కంపోస్ట్ పై కలెక్టర్ ఆరా తీశారు. ఇంటింటి నుంచి సేకరిస్తున్న చెత్తను నిల్వ చేసుకోవడానికి స్థలం కేటాయించాలని సిబ్బంది కలెక్టర్ ను కోరగా అందుకు తగు స్థలాన్ని అన్వేషించాలని తహశీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం స్థానిక శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి మరింత మెరుగైన రీతిలో శిక్షణ కేంద్రాన్ని తీర్చిదిద్దాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వర? ఆంధ్ర - స్వఛ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది జనవరి నుండి ప్రతినెలా ఒక థీమ్ తో పరిశుభ్రత కార్యక్రమాలు విస్త ృతంగా చేపడుతున్నామన్నారు. జనవరిలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్, ఫిబ్రవరి మాసంలో సోర్స్ - రిసోర్స్, మార్చి మాసంలో సింగల్ యూస్ ప్లాస్టిక్ - ప్రమోట్ రీ యూజబుల్, ఏప్రిల్ మాసంలో ఇ-చెక్, ఈ మే మాసంలో "బీట్ ది హీట్" (వేడిని ప్రభావాలను తగ్గించడం) అనే థీమ్ తో కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాన ట్రాఫిక్ కూడళ్ల వద్ద షేడ్ నెట్స్, త్రాగు నీటి సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వేడి తీవ్రతను తగ్గించడానికి రూఫ్ టాప్ గార్డెనింగ్, ప్లాంటేషన్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. పాణ్యం మండల కేంద్రంలో అన్ని ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలందరి చేత స్వర? ఆంధ్ర స్వఛ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.



# 20 వతేది జరిగే గ్రామీన హర్తల్ ను జయ ప్రదం చేయండి.

## బేతంచెర్ల రైతు సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో జీపు జాత నిర్వహణ

**బేతంచెర్ల మే 17 (పల్లె వెలుగు).** వ్యవసాయ రంగ రక్షణ కై,జిల్లా,మండల కేంద్రాలలో, మండలలోని గ్రామాలలోని సచివాలయాలలో,రైతు సేవా కేంద్రాలలో ఈ నెల 20 వతేది జరుగు గ్రామీణ హార్థల్ లో రైతులు కార్మికులు, ప్రజలు పాల్గొనాలని,జయ ప్రదం చేయాలని,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్ ) మండల కమిటి ఆధ్వర్యంలో ఆటో ప్రచార జాత నిర్వహించడజం జరిగింది. శనివారం 17 వతేది బేతంచెర్ల పట్టణం పాత బస్ స్టాండ్ లో ఆటో జాతను ప్రారంభమై,బేతంచెర్ల పట్టణం నుండి బయలుదేరి హెచ్. కొట్టాల ఆర్ఎస్. రంగాపురం, అంబాపురం, కొత్తపల్లె ఆర్. బుక్కాపురం, రహిమాన్ పురం,గూటుపల్లె హుసేనాపురం, తవిశికొండ, ముసలాయి చెరువు ముద్దవరం బలపాల పల్లె తదితర గ్రామాలలో,ప్రజలను కలిసి కరపత్రాలు పంపిణీ చేస్తూ 20వ తేదీన సచివాలయాల దగ్గర ధర్నాలో పాల్గొని, గ్రామీణ హార్థళ్ ను జయప్రదం చేయవలసినదిగా,గ్రామాల రైతు, కౌలు రైతు,వ్యవసాయ కార్మికులు ప్రజలను కోరారు.



# పంజాబ్‌లోని నవాన్‌షహర్‌లోని ఒక గ్రామం పూర్తిగా మాదకద్రవ్యాలకు దూరంగా మారింది.



**నవాన్ షహర్ (హర్యానా )మే 17 పల్లె వెలుగు 0తతంతతంతతంత ప్రతినిధి** పంజాబ్ మొత్తాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే మెగా ప్రచారంలో ఇప్పుడు మరో అడుగు ముందుకు వేస్తున్నారు నాషా ముక్తి యాత్ర పంజాబ్‌లోని 15 వేలకు పైగా పిండ్‌లు మరియు వార్డులలో నవాన్‌షహర్ నుండి ప్రారంభమైంది. ఈ గ్రామసభలు పంజాబ్‌లోని 351 గ్రామాల్లో ప్రతిరోజూ నిర్వహించబడతాయి. మాదకద్రవ్యాల వ్యసనంపై అవగాహన పెంచుతాం. ప్రతిరోజూ ప్రతి అసెంబ్లీ నుండి 3 గ్రామాలు ఈ ప్రచారంలో చేరతాయి. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి, మాదకద్రవ్య వ్యసనం వెన్నుముక నిరంతరం విరిగిపోతోంది ?? (యన్ డి పీ ఎస్ )కింద 6645 కేసులు నమోదయ్యాయి. మాదకద్రవ్యాల వ్యాపారంలో పాల్గొన్న 11 వేలకు పైగా వ్యక్తులు జైలు కటకటాల వెనక్కి వెళ్లారు. డ్రగ్ మాఫియాకు చెందిన 95 అక్రమ ఆస్తులపై బుల్డోజర్లు పడ్డాయి. సుమారు 450 కిలోల హీరోయిన్ మరియు రూ. 8 కోట్ల డ్రగ్ డబ్బు స్వాధీనం చేసుకున్నారు.

# సర్వ టెంపుల్ లో భక్తులకు బీట్ ధ హీట్.

## చలువ పందిళ్లు చల్లని నీరు.




**శిరివెళ్ళ :-**(సర్వ టెంపుల్) మండల పరిధిలోని నల్లమల అడవిలో గల నంద్యాల గిద్దలూరు రహదారి ప్రక్కన వెలిసినటువంటి శ్రీసర్వ నరసింహ స్వామి ఆలయ పరిసరాలలో శనివారం ఆలయ అధికారులు సిబ్బంది స్వఛ్ఛ ఆంధ్ర స్వఛ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా బీట్ ద హీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక ఉష్ో?గ్రత నుండి భక్తులను రక్షించేందుకు ఆలయ పరిసరాలలో చలువ పందిర్లు వేసినట్లు దాహం సమస్యలు తలెత్తకుండా వడదెబ్బ సొగకుండా చల్లని నీటి సౌకర్యం కల్పించామని ఆలయ అధికారి బివి నరసయ్య తెలిపారు. భక్తుల రాకపోకలతో పాటు వానర సైన్యం ఇతర వన జీవులు పరిసరాలను అపరిశుభ్రం చేస్తుండగా ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు స్వఛ్ఛథీవస్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భక్తులకు సూచించడం జరిగిందన్నారు. ఆలయ అధికారి బీవీ నరసయ్య సిబ్బంది సీవీ రమన మాట్లాడుతూ ఆధ్యాత్మిక వైభవంతో విరాజిల్లుతున్న సర్వ నరసింహస్వామిని కల్మషం లేని హ ృదయంతో ప్రార్థిస్తూ కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తుల కొంగుబంగారమై దేదీప్యమానంగా వెలుగొందుతున్న ఆలయం సర్వ నరసింహస్వామి ఆలయం అని అన్నారు. కల్మషం లేని హ ృదయంతో దైవాన్ని ఎలా ప్రార్థిస్తామో అలాగే పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రత సైతం భక్తాదులకు అతి ముఖ్యమైనదని ఈ సందరరేగా బి వి నర్సయ్య తెలియజేశారు.

# టిడిపి సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ..



**పల్లె వెలుగు వెలుగోడు:**తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం శాసనసభ సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేసిన వెలుగోడు మండల అధ్యక్షులు అన్నారపు శేషి రెడ్డి , ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్ సాహెబ్ ,చంద్ర శివశంకర్ రెడ్డి, రసూల్ బాషా,లింగమయ్య గౌడ్, మనోహర్ పాల్గొన్నారు .

# రాష్ట్రస్థాయి కుస్తీ ( రెజ్లింగ్ ) పోటీలలో బంగారు పతకం,,, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 17 పల్లె వెలుగు** చిత్తూరు జిల్లాలో ఈనెల 17 18 తేదీలలో జరుగుతున్నటువంటి రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో ఆళ్లగడ్డ శ్రీ సోమల రమణారెడ్డి ఆర్ ఆర్ అకాడమీ రెజ్లింగ్ లో శిక్షణ తీసుకుంటున్నటువంటి క్రీడాకారుడు వివేకానంద 51 కేజీల విభాగంలో బంగారు పతకం కైవసం చేసుకుని , జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగినది , అని ఆర్.ఆర్ అకాడమీ కోచ్ డిపి సుబ్బారాయుడు, తెలిపారు, వివేకనంద, ఆళ్లగడ్డ వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసుకున్నాడు , హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వీర రాఘవయ్య , వ్యాయామ ఉపాధ్యాయుడు, పి ప్రభాకర్ వివేకానందునికి శుభాకాంక్షలు తెలుపుతూ, కోచ్ సుబ్బరాయుడును అభినందించారు

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు సహకరించండి

## -జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్



**నంద్యాల బ్యూరో. మే 17 . పల్లె వెలుగు ):**స్వచ్ఛ మైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ కోరారు. డిఆర్ఓ ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీఎస్పీ పార్టీ ప్రతినిధి కొట్టం శ్రీనివాసులు, సిపిఎం పార్టీ ప్రతినిధి పి.నరసింహులు, బిజెపి పార్టీ ప్రతినిధి కే.చంద్రశేఖర్, టిడిపి పార్టీ ప్రతినిధి కే శివరాం రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ స్వఛ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేయాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బూతుల వారీగా ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేశామని... ఈ మేరకు ఓటర్ల జాబితాలోని డెత్ ఓటర్లు, చేర్పులు, మార్పులు బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే సంబంధిత ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ 80 సంవత్సరాలు పైబడిన వారికి హోం ఓటింగ్ ఎలా అవకాశం కల్పిస్తారో, అదే రీతిలో గరిణీ స్త్రీలకు కూడా కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను కోరారు. పురుష, మహిళ ఓటర్లకు కేటాయించిన పోలింగ్ బూతుల్లో కుటుంబ సభ్యులందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# సీఎం చంద్రబాబు సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పీచ్ అదుర్స్

**రాయలసీమలో ఒక్కపూట కడుపు నిండా అన్నం తింటే అదేసాలు అనుకుంటాం.**

**రాయలసీమకు సాగునీటి, తాగునీటి ప్రాజెక్టులు చేపట్టండి.**

**కేసీ కెనాల్ కు గుండెకాయ లాంటి గుండ్రవుల ప్రాజెక్టు చేపట్టి పూర్తి చేయండి.**

**కుంగిన అలగనూరు రిజర్వాయర్ కు వెంటనే మరమ్మత్తులు చేయండి.**

**గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మత్తులకు నిధులు విడుదల చేయాలి.**

**నంద్యాల మెడికల్ కళాశాల లోకి ప్రభుత్వ ఆసుపత్రిని మార్చి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం కు వినతి.**

**పాణ్యం నియోజకవర్గంలో వైసీపీ భూకబ్జాలపై ప్రత్యేక కమిటీ వేసి భాధితులకు న్యాయం చేయండి.**

**సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా మారబోతోంది.**

నంద్యాల ప్రతినిధి. మే 17 . (పల్లె వెలుగు ):ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న బహిరంగ సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఉపన్యాసం రాయలసీమ ప్రజలను ఎంతో ఆకట్టుకుంది. సమస్యలు ఇవి వాటిని సీఎం చంద్రబాబు పరిష్కరిస్తేనే ఒక్క పూట అయినా కడుపునిండా తిండి తిన్నంత సంతోషం కలుగుతుందని కుండలు భద్దలు కొట్టినట్లు సమస్య లు సీఎం కు వివరించారు. శనివారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్రా కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ బహిరంగ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ విజనరీ లీడర్ మా సీఎం చంద్రబాబు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విజన్ 2020 చేపట్టిన ఫలితాలు ప్రస్తుతం అనుభవిస్తున్నామని, మరో మారు ముందు చూపుతో విజన్ 2047 ను సీఎం చంద్రబాబు చేపట్టారని, మంచి సంకల్పంతో చేపట్టిన విజన్ 2047 విజయవంతం అవుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేశారు. గత వైసీపీ పాలనలో వెయ్యి రూపాయల పెన్షన్ పెంపుకు ఇదేళ్ళ సమయం పట్టిందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే అర్హులైన వ ృద్ధులు, వితంతు మహిళలకు రూ 4 వేలు పెన్షన్, దివ్యాంగులకు రూ. 6 వేలు, దీరకాళిక రోగులకు రూ. 10 వేల పెన్షన్ పెంచి ప్రతి నెల ఒకటవ తేదీననే వారి తలుపు కొట్టి పెన్షన్ అందిస్తున్న ఘనత చంద్రబాబు కే దక్కుతుందని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. గత వైసీపీ పాలన రాయలసీమను రాళ్ళ సీమగా చేసిందని, సీఎం చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రజల కష్టాలు తొలగించేందుకు తాగునీరు, సాగునీటి ప్రాజెక్టులు చేపట్టారాని, కేసి కెనాల్ కు గుండెకాయాలాంటి గుండ్రవుల రిజర్వాయర్ చేపట్టి కర్నూలు, కడప జిల్లా లో సుమారు 2 లక్షల 67 వేల ఎకరాల ఆయకట్టును కాపాడాలని, కుంగిన అలగనూరు రిజర్వాయర్ కు నిధులు కేటాయించి నీరు నిల్వ చేయాలని, గోరుకల్లు, అవుకు రిజర్వాయర్ల కట్ట లకు రాతి కట్టడం ( రివిట్ మెంట్) కుంగడం వల్ల పూర్తి స్థాయిలో నీరు నిలుకుకోలేని పరిస్థితి



ఉందని, వాటి మరమ్మత్తులకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విన్నవించారు. మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ చొరవతో నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ని 50 పడకల నుంచి 450 పడకల ఆసుపత్రి గా మీరు సీఎం ఉన్న సమయంలో నే చేశారు సార్, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలోకి జిల్లా స్థాయి ఆసుపత్రి ని చేర్చి జిల్లా ప్రజలకు ఆధునిక, కార్పొరేట్ వైద్యం అందించాలని సీఎం కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. కల్లూరు ప్రజలు హంద్రీ నది దాటేందుకు కొత్త వంతెన మంజూరు చేయాలని కోరారు. ప్రతి ఇంట్లో ఒక ఉద్యోగం అన్న మంత్రి నారా లోకేష్ మాట ప్రకారం ఎన్నో కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, మెగా డి ఎస్సీ హామీ నెరవేరుస్తున్న ఘనత సీఎం గా మీకే దక్కుతుందని, మహిళలు తమ సొంత కాళ్ళ పై నిలిచి కుటుంబాలను ఫోసిస్తున్నారంటే సీఎం గా మీరు మహిళలకు ఇచ్చిన భరోసా నే అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యమంత్రి చంద్రబాబు కు వివరిస్తూ నంద్యాల జిల్లా తో పాటు రాయలసీమ సమస్యలు సీఎం ద ృష్టికీ తీసుకెళ్లి ఎంపీ శబరి ఉపన్యాసం అదుర్స్ అనిపించేలా ప్రశంగించారు.

## కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

**-జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్**







నంద్యాల ప్రతినిధి. మే 17 . పల్లె వెలుగు ):రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వఛ్ఛ ఆంధ్ర - స్వర? ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా సిబ్బంది క ృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన స్వఛ్ఛ ఆంధ్ర - స్వర? ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రవికుమార్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వఛ్ఛ ఆంధ్ర - స్వర? ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా క ృషి చేయాలన్నారు. ప్రతి నెల ఒక థీమ్ తో కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా సిబ్బంది సహాయ సహకారాలు అందజేయాలన్నారు. అదే విధంగా కలెక్టరేట్ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన మీద ఎంతగానో ఉంటుందన్నారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణంలో స్వఛ్ఛ ఆంధ్ర-స్వర? ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి సిబ్బంది అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.

# మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు సమిష్టి కృషి చేయాలి



### ఎంపీపీ కుసుమలత, జెడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి

కొత్తపల్లి పల్లె వెలుగు మండల అభివ ృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు సమిష్టి క ృషి చేయాలని ఎంపీపీ కుసుమలత జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రమైన లో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కుసుమలత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ చింతామణి సమావేశంలో పాల్గొన్నారు మండల స్థాయి అధికారులతో ఎంపీడీవో మేరీ ఆధ్వర్యంలో శాఖల వారీగా తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ పథకాలను సమావేశంలో వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న రోడ్డు వెంట వేస్తున్న స్తంభాల పనుల్లో ఇష్ట రాజ్యాంగ చెట్లు నరకడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామాల్లో ఉన్న వీధుల్లో వేస్తున్న స్తంభాల్లో మంచినీటి పైపులైన్లు లీకేజీల సమస్య ఎక్కువగా ఉందని ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి అన్నారు. కాంట్రాక్టర్ స్పందించి ఇష్టరాజ్యంగా పనులు చేయకుండా బాధ్యతగా పనులు చేయాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల్లో ఉపాధి అధికారులు స్పందించి కొలతల ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు ఉండే విధంగా చూసుకోవాలి అన్నారు. మత్స్యశాఖ అధికారులు కనీసం ప్రభుత్వం నుంచి మత్స్యకారులకు వస్తున్న పథకాల గురించి తెలియజేయడంలో పట్టించుకోవడం లేదన్నారు. కనీసం మత్స్యశాఖ అధికారులు ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారు అర్థం కావడం లేదని ఆరోపించారు. నూతన రైస్ కార్డులు, మార్పులు చేర్పులు చేసుకోవడానికి గ్రామ సచివాలయంలో జూన్ 7 వరకు గడువుందనీ ఎమ్మార్వో ఉమారాణి అన్నారు.మండలంలోని గువ్వలకుంట్ల గ్రామ



పంచాయతీలోని మజార గ్రామమైన పాలెం చెరువు అంగన్వాడి కేంద్రం దినవస్థితిలో ఉందన్నారు గిరిజనుల అంగన్వాడీ కేంద్రం అభివ ృద్ధికి అధికారులు నిర్లక్ష్యం విడాలని జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి అన్నారు అనంతరం దేశ రక్షణలో భాగంగా అమరులైన పలువురికి సమావేశంలో మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సమావేశంలో ఏవో మహేష్ , ఏఈ అబ్దుల్ అబిద్ , ఐటీడీఏ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ , వైద్యులు మహమ్మద్ బేక్ , జుబేదా హకీమ్ రషీద్ , ఆర్డబ్ల్యూఎస్ జుబేర్ , పశువైద్యాధికారి భువనేశ్వరి పలు శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధిక రక్తపోటును నివారించుకుందాం.. ఆరోగ్యంగా ఉందం

**ప్రత్యేక అధికారి చింతామణి**




కొత్తపల్లి పల్లె వెలుగు: మంచి పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించి అధిక రక్తపోటును నివారించుకొని ఆరోగ్యంగా ఉందామని ప్రత్యేకాధికారి చింతామణి, జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వరల్డ్ హైపర్టెన్షన్ డే ను జరుపుకున్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 17న అధిక రక్తపోటు దినంగా జరుపుకుంటామన్నారు. అధిక రక్తపోటు గురించి అవగాహన కల్పించడం, రక్తపోటును నియంత్రించడం, ప్రజలలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈ రోజున, ప్రజలందరూ తమ రక్తపోటును క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలని, అవసరమైతే వైద్యుడిని సంప్రదించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కొత్తపల్లి, ఎర్రమఠం, గోకవం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మహమ్మద్ బేగ్, హకీం రషీద్, జూబేధా బేగం, తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరి తదితరులు పాల్గొన్నారు.

## ఈఓ అశ్విన్ కుమార్ అధ్యక్షతన చలివేంద్రం నీటి తొట్లు ప్రారంభించి మొక్కలు నాటిన జాయింట్ కలెక్టర్





శిరివెళ్ల : పల్లె వెలుగు సిరివెళ్ల మండల కేంద్రంలోని మజారా గ్రామాలతో పాటు శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో ఈవో అశ్విని కుమార్ అధ్యక్షతన నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ పలు ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొన్నారు. శనివారం నిర్వహించిన స్వఛరేద్ర స్వఛ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా బీట్ ద హీట్ కార్యక్రమ ఉద్దేశం లో భాగంగా శిరివెళ్ల గ్రామ పంచాయితీ ఆవరణంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ ప్రారంభించారు. అనంతరం మజారా గ్రామమైన ఖాదరబాదరలో మూగజీవాల దాహం సమస్యల పరిష్కారానికై ఏర్పాటు చేసిన నీటి తొట్లను జెసి విషు? చరణ్ ప్రారంభించి గ్రామంలోని పాడి పరిశ్రమ రైతులకు ప్రక ృతిలోని పక్షులకు అంకితం చేశారు. అనంతరం శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో జాయింట్ కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందరరేగా సర్పంచ్ లక్కాకుల సాలమ్మ ఈవో అశ్విని కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ మాట్లాడుతూ అధిక ఉషో?గ్రతల కారణంగా ఎదురయ్యే ఆరోగ్య సమస్యల నుండి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రధాన కూడళ్ళు గ్రామపంచాయతీ ఆవరణాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రయాణికులకు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అర్జీదారులకు పాదాచారులకు త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ తెలియ జేశారు.ప్రతి కుటుంబం స్వఛ్ఛఆంధ్ర స్వఛ్ఛదివస్ లో భాగంగా పరిసరాల పరిశుభ్రతకు వ్యక్తిగత శుభ్రతకు ప్రధమంగా ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. మొక్కలు పెంచి పోషించడం వల్ల మొక్కలు వ ృక్షాలుగా మారి కాలుష్యం నుండి కాపాడుతూ స్వఛ్ఛమైన ఆక్సిజన్ అందిస్తూ మానవ మనుగడకు ఎంతగానో దోహదపడతాయని సూచించారు. శిరివెళ్ల తాసిల్దార్ కార్యాలయంలో సుమారు గంటపాటు తాసిల్దార్ పుష్పకుమారి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించి రీసర్వే మరియు రెవెన్యూ భూముల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సి శివమల్లేశ్వరప్ప, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ త్రిలింగేశ్వరరెడ్డి, గ ృహ నిర్మాణ శాఖ ఏఈ భాష , వైద్యాధికారి ముఖేష్, ఏపీఎం రాజశేఖర్ రెడ్డి ఏపీవో రామసుబ్బయ్య, మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప, సూరా రామ, ఉల్లి వెంకట సుబ్బయ్య, కేసీ కెనాల్ డీసీ మెంబర్ కొత్తపేట జిక్రియా,ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈ దేశ రక్షణ ఈ సాంస్కృతితోనే ముడిపడి ఉన్నది





### -డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే

నంద్యాల ప్రతినిధి. మే 17 . పల్లె వెలుగు :మన పురాణ ఇతిహాసాలు ధర్మానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చాయో దేశ భక్తి, దేశ రక్షణ, ఈదేశం పట్ల మనం నడుచుకోవలసిన విధివిధానాలను ఘంటాపదంగా నొక్కి చెప్పాయని, అందుకే ప్రతి వ్యక్తి పురాణ ఇతిహాసాలను గురించి తెలుసుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో గత ఐదురోజులుగా ఆలూరు మండలం అరికెర గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్క ృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో వారు ప్రసంగించారు. అంతకు ముందు ప్రతిరోజు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఇ.ఆర్.కె.వి. ప్రసాద్ రావు చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో నాగరాజాచార్యులు, వేదపండితులు అచ్యుత్, గోపాలచార్యులు, శేషయ్యాచార్యులు, రంగయ్యాచార్యులు, గ్రామ పెద్దలు భీమేశ్ రెడ్డి, మల్లిఖార్జున, తిరుమల రెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అండర్ బ్రిడ్జికి ఇరువైపులా సర్వీస్ రోడ్డును నిర్మించాలి

### మాజీ ఎమ్మెల్యే

పాములపాడు మే 17 పల్లె వెలుగు):- మండల కేంద్రమైన పాములపాడు శివారు మీదుగా జాతీయ రహదారి-340సి నిర్మాణ పనులు జరుగుతున్న చెలిమిళ్ళ వెళ్లే దారిలో ఉన్న అండర్ బ్రిడ్జి దగ్గర జరుగుతున్న పనులను నందికొట్కూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి, మండల కో ఆప్టేడ్ మెంబర్ సయ్యద్.ముర్తుజాఅలి, మరియు వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి శనివారం పరిశీలించడం జరిగింది. ఈ సందరరేగా నందికొట్కూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే లబ్బి. వెంకటస్వామి మాట్లాడుతూ అయితే ఈ ఎన్ హెచ్ 340సి నేషనల్ హైవే రోడ్డుకు పాములపాడు నుంచి కొత్తపల్లి మండలంలోని 26 గ్రామాలకు ఈ రహదారి అనుసంధానంగా ఉందన్నారు. అలాగే కొత్తపల్లి మండలంలో రాష్ట్రంలోనే ఏకైక చదువుల తల్లి క్షేత్రమైన "కొలనుభారతి అమ్మవారు", సప్తనదుల సంగమేశ్వర క్షేత్రం ఉండటంతో కరా?టక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి మరియు కర్నూలు, ఆదోని, ఆలూరు తదితర ప్రాంతాల నుంచి భక్తులు పాములపాడు మీదుగా కొత్తపల్లి మండలానికి రాకపోకలు కొనసాగిస్తున్నారు. కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లాలను కనెక్టివిటి చేస్తూ ఎంతో బ ృహత్తరంగా నిర్మిస్తున్న ఎన్ హెచ్-340సి రహదారి నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే లబ్బి. వెంకటస్వామి, మండల కో ఆప్షన్ నెంబర్ ఎస్.ముర్తుజాఅలి, మరియు వైసిపి నాయకులతో కలిసి పర్యవేక్షించారు. పాములపాడు గ్రామ ప్రజల అభిష్టం మేరకు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, శ్రీ శక్తి భవనం, తహశీల్దార్ కార్యాలయం, గ్రామ సచివాలయం,హౌసింగ్ కార్యాలయం, భారత్ గ్యాస్ గోడౌన్ లకు అధికారులు,ప్రజలు వెళ్లడానికి ఎన్ హెచ్-340సి రహదారికి అనుసంధానంగా ఇరువైపులా సర్వీసు రోడ్డు నిర్మాణం, గ్రామంలోకి వెళ్ళేందుకు సైడ్ రోడ్ ను కూడా వేయాలన్నారు. పాములపాడు మండలంలోని, కొత్తపల్లి మండలంలోని గ్రామాల ప్రజల, పర్యాటకుల విన్నపాన్ని పరిగణలోకి తీసుకొనిపై సమస్యలపై పునరాలోచించాలని నేషనల్ హైవే అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని, గ్రామాల ప్రజలకు న్యాయం చేయాల్సిందిగా



కోరుతున్నానన్నారు. ఆ దిశగా ఉన్నతాధికారులు స్పందించి, ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఇస్కాల శేషు, తెలుగు స్వాములు, అలీ, వి.రంజిత్, తదితర నియోజవర్గ, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కడపలో ఏ ఆర్ కానిస్టేబుల్ సస్పెండ్!

కడప పల్లె వెలుగు ప్రతినిధి మే 17 కడప ఏఆర్ విభాగంలో కానిస్టేబుల్గా పనిచేస్తున్న సిద్ధారెడ్డిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. కానిస్టేబుల్ ఎంపికల్లో అవినీతికి పాల్పడినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. విచారణలో తప్పు తేలడంతో ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఎస్పీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.



# ఎన్టీఆర్ షాదిఖానాను సందర్శించిన మంత్రి ఫరూక్





**నంద్యాల ప్రతినిధి. మే 17 . పల్లె వెలుగు ):**నంద్యాల ఆత్మకూరు బస్టాండ్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ షాదీ ఖానా ను అభివ ృద్ధి చేయాలని ఎన్టీఆర్ షాది ఖానా చైర్మన్ అక్బర్ బాషా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని కోరగా వారు ఎన్టీఆర్ షాది ఖానాను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎన్టీఆర్ షాది ఖానాను తెలుగుదేశం పార్టీ హయాంలోనే ప్రారంభించడం జరిగిందని అప్పుడు ఎన్టీఆర్ గుర్తుగా వారి పేరును ఈ షాదీ ఖానాకు పెట్టడం జరిగిందన్నారు . గత ఐదేళ్ల వైసిపి పాలనలో పబ్లిసిటీ ఫుల్ పనులు నిల్ అనే విధంగా చేశారని అభివ ృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు .. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అభివ ృద్ధి పనులపై ద ృష్టి పెట్టిందని అందులో భాగంగా ఎన్టీఆర్ షాది ఖానా ను అభివ ృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈరోజు ఎన్టీఆర్ షాదీ ఖానా ను సందర్శించడం జరిగిందని అలాగే మున్సిపల్ కమిషనర్ కి మరియు సిబ్బందికి తగిన సూచనలు చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , ఎన్టీఆర్ షాది ఖానా చైర్మన్ అక్బర్ బాషా , టిడిపి 6 వార్డు ఇంచార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య , గోవింద నాయుడు , పబ్బతి వేణు , టిడిపి 4 వార్డ్ ఇంచార్జ్ మజీద్ , మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు , మున్సిపల్ ఎంఈ గుర్రప్ప , బలాకాడమీ రవి , ఏఈ లు , డిఇ ల మరియు టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి జిల్లా పర్యటన విజయవంతం చేయాలి !





**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**
**పబ్బాపురం సమీపంలో బహిరంగ సభ స్థల పరిశీలన**

**కడప, చీఫ్ బ్యూరో మే 17 : పల్లె వెలుగు** ఈ నెల 26 నుండి 29వ తేదీ వరకు జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను ప్రోటోకాల్ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి.. జిల్లాలో ముఖ్యమంత్రి పాల్గొనే సికె.దిన్నె మండల పరిధిలోని పబ్బాపురం సమీపంలో ఏర్పాటు చేసే బహిరంగ సభా స్థలాన్ని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ప్రధానంగా రాష్ట్ర మంత్రులతో పాటు హాజరయ్యే వివిధ హోదాల్లోని ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ మేరకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం, పరిసరాలలో పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రతా, పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు, ఫైర్, ఏమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి ముందు .. అప్పటికే అక్కడ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క ృష? చైతన్య రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి..లు కలెక్టర్ ను కలిసారు ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డిపివో రాజ్యలక్ష్మి, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, పోలీసు, ఫైర్ ఆఫీసర్ ధర్మా రావ్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ ఎస్ ఈ శ్రీనివాస రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర లో అందరూ భాగస్వాములు కావాలి.






**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి చీఫ్ బ్యూరో మే 17 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వరా?ంధ్ర – స్వచ్ఛారేంధ్ర లో అందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. మూడవ శనివారం స్వరా?ంధ్ర – స్వచ్ఛారేంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ధ హీట్ నినాదంతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎండ తీవ్రతలను తగ్గించేలా మొక్కలు నాటడం, చలివేంద్రాలు ఏర్పాటు, పశు పక్ష్యాదుల కొరకు నీటి తొట్టెల ఏర్పాటు, పారిశుద్ధ్య కార్మికులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, టోపీలను అందజేశారు. ప్రజలు, ఉద్యోగులు అందరూ వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వరా?ంధ్ర – స్వచ్ఛారేంధ్ర లో భాగంగా నాలుగు నెలల పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా ఈ నెల బీట్ ధ హీట్ నినాదంతో ఎండ వేడిమి నుండి ఉపశమనం కలిగేలా పాల కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. వేడి పెరగకుండా మొక్కలు నాటడం, రూఫ్ టాప్ గార్డెనింగ్ తదితర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని అన్నారు. నగరంలో ఎండ వేడిమి నుండి రక్షణ పొందేలా మరిన్ని కార్యక్రమాలు రూపకల్పన చేస్తున్నామని అన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ మునిక ృష? మాట్లాడుతూ స్వరా?ంధ్ర – స్వచ్ఛారేంధ్ర లో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. వాతావరణ సమతుల్యత దెబ్బ తినకుండా మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ వూకా విజయకుమార్, కార్పొరేటర్లు అన్నా అనిత, రేవతి, ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతి నాయుడు, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై దృష్టి పెట్టండి.ప్రజలను రోగాల బారి నుండి కాపాడండి.



**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి.**

**వేంపల్లి పల్లె వెలుగు ప్రతినిధి మే 17** వేంపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పారిశుధ్యం పై ద ృష్టి పెట్టండి,ప్రజలను రోగాల బారి నుండి కాపాడండి అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి,పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి వేంపల్లి గ్రామ పంచాయతీ పాలక మండలికీ,పంచాయితీ రాజ్ అధికారులకు, పంచాయితీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ కు,ముఖ్య మంత్రి కి విజ్ఞప్తి చేశారు. పులివెందుల నియోజకవర్గం లో వున్న వేంపల్లి గ్రామ పంచాయతీ మేజర్ పంచాయితీ.దాదాపు 50 వేల జనాభా వుంటుంది.గత కొంత కాలంగా వేంపల్లి లో పారిశుధ్యం పడకేసింది.అధ్వాన్నంగా తయారైంది. కాంట్రాక్టు పారిశుధ్య సిబ్బంది 78 మంది వున్నారు.వీరికి 5 నెలలుగా జీతాలు యివ్వడం లేదు.అందువల్ల పారిశుధ్య సిబ్బంది తమ విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదు. జీతాలు యివ్వని కారణంగా పంచాయితీ పాలక మండలి కీ,అధికారులకు పారిశుధ్యసిబ్బంధి చేత విధులు నిర్వహింపచేసే నైతిక అర్హత కోల్పోయారు. పర్యవసానంగా గ్రామం లో పారిశుధ్యం అద్వాన్నంగా తయారయింది.మురుగు నీటి కాలువలు చెత్తా చెదారం తో పూడి పోయాయి.మురికి నీరు రోడ్ల పై ప్రవహిస్తోంది.రోడ్ల మీద ఎక్కడ చూచినా మురికి నీరు,చేత కుప్పలే దర్శన మిస్తున్నాయ్.పందులు,కుక్కలు,ఆవులు,దోమల తో ప్రజలు సహజీవనం గడుపుతున్నారు.మలేరియా,డెంగ్యూ, అతిసార,టైఫాయిడ్ తదితర అంటు వ్యాధులు విజ ృంభించాయి. పంచాయితీకి ప్రధాన ఆదాయ వనరు మార్కెట్ టెండర్.మార్చి 31 కి టెండర్ గడువు ముగిసింది.మళ్ళీ టెండర్ వేయలేదు. అపరిశుభ్ర వాతావరణం లో దుమ్ము,దూలి తో మార్కెట్ ప్రాంతం వుంది.రు1.40 కోట్ల తో నిర్మించిన రైతు బజార్ శాఖల మధ్య సమన్వయం లేక ప్రారంభానికి నోచుకోలేదు. పై సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకు పోయి పరిష్కరించాలన్న ఉద్దేశంతో శ నివారం కాంగ్రెస్ నాయకులు స్వఛరేద పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు.పార,పరక చేత పట్టారు. గతం లో ఎప్పుడూ ఇంత అద్వాన్నంగా లేదని తులసి రెడ్డి అన్నారు. ముఖ్య మంత్రి చంద్ర బాబు,పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్వచ్ఛాంధ్ర,స్వరా?ంధ్ర అని గొప్పలు చెప్పడమే తప్ప ఆచరణలో శూన్యం అని ధ్వజమెత్తారు. వెంటనే కాంట్రాక్ట్ పారిశుధ్య సిబ్బంది కి జీతాలు చెల్లించాలని,వారి చేత విధులు సక్రమంగా నిర్వర్తింప చేయాలని తులసి రెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ క ృష?,చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి,వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, పెండ్లి మర్రి మండల శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా, అమర్ నాథ్ రెడ్డి,ఉత్తన్న,బద్రి,వేమయ్య,వేమా రాజా, నాగరాజు, రమణ, వినయ్,రవి,సాయి, తదితరులు పాల్గొన్నారు.



# భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుంది :ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 17 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణం లోని సద్దాం కాలనీకి చెందిన టిడిపి నాయకురాలు రమీజాబీ సోదరుడు హెూంగార్డ్ మాలిక్ దొర్నిపాడు వద్ద బైక్ యాక్సిడెంట్ కు గురై చికిత్స పొందుతూ శనివారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వారి ఇంటికి వెళ్ళి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని మీ ముగ్గురు ఆడపిల్లల చదువు బాధ్యత నేను చూసుకుంటానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భరోసా ఇవ్వడం జరిగింది. టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు.



# పిడుగు పడి సుబ్రహ్మణ్యం మృతి



**చాపాడు పల్లె వెలుగు ప్రతినిధి మే 17** చాపాడు మండలం పల్లవోలు గ్రామం లో పిడుగు పడి సుబ్రహ్మణ్యం( 42) మ ృతి. . పల్లవోలు దళిత వాడకు చెందిన సుబ్రహ్మణ్యం గేదెలు మేపెందుకు వెళ్లి భారీ వర్షం లో పిడుగు పాటుకు గురై స ృహ తప్పి పడిపోయాడని స్థానికులు తెలిపారు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మ ృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు బంధువులు తెలిపారు.

# కానిస్టేబుల్ వేధింపులకు ఇంజనీరింగ్ విద్యార్థిని బలి -సస్పెండ్ చేసిన ఎస్పీ...




**కడప పల్లె వెలుగు ప్రతినిధి మే 17** కానిస్టేబుల్ వేధింపులకు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని ఉరివేసుకొని బలవత్ మరణానికి పాల్పడింది... కడప ఆర్మ్డ్ విభాగంలో కే రామ్మోహన్ రెడ్డి ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారు. తన సమీప బంధువైన ప్రొద్దుటూరుకు చెందిన అనిల్ కుమార్ రెడ్డిని పాలకొండల్లో తనకు సహాయకుడిగా అనధికారికంగా నియమించుకున్నాడు. పాలకొండలకు వచ్చే ఒంటరి మహిళలు, ప్రేమ జంటల ఫొటోలు తీయడం అనిల్ కుమార్ పనిగా పెట్టుకుని, భయపెట్టి వారి ఫోన్ నంబర్లు కూడా తీసుకుంటాడు. అలా అతడు వారి నుంచి సేకరించిన వివరాలను రామ్మోహన్ రెడ్డికి పంపిస్తాడు. ఆ తర్వాత కానిస్టేబుల్ పాలకొండలకు వచ్చి పేరెంట్స్కు చెబుతానని భయపెట్టి, అందినకాడికి డబ్బులు పసూలు చేసేవాడు. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో ఓ బీటెక్ విద్యార్థిని, ఆమె స్నేహితులు పాలకొండలకు వెళ్లారు. వెంటనే అనిల్ వారి ఫొటోలు తీయగా, రామ్మోహన్ రెడ్డి వెళ్లి బెదిరించాడు. దాంతో విద్యార్థులు రూ.4వేలు ఇచ్చి, అక్కడి నుంచి బయటపడ్డారు. ఆ తర్వాత మళ్లీ బెదిరింపులకు దిగడంతో మరో రూ. 10వేలు ఇచ్చారు. ఇంకా డబ్బులు కావాలని వేధించడంతో యువతి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. అయినా అతడి బుద్ధి మారలేదు. యువతి తండ్రికి ఫోన్ చేసి బెదిరించడంతో అసలు విషయం బయటకు వచ్చింది. యువతి పేరెంట్స్ ఫిర్యాదు మేరకు పోలీసులు రామ్మోహన్రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డిలను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటివరకు అతడు పలువురిని బెదిరించి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. దీంతో కానిస్టేబుల్ రామ్మోహన్రెడ్డిని కడప జిల్లా పోలీస్ అధికారి అశోక్ కుమార్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# హెల్మెట్లు ధరిద్దాం ప్రాణాలు కాపాడుకుందాం



**బద్వేల్ పల్లె వెలుగు ప్రతినిధి మే 17** బద్వేలు పట్టణ మరియు పరిసర ప్రాంత ద్విచక్ర వాహన దారులందరికి తెలియజేయడమేమనగా ద్విచక్ర వాహనదారులు యాక్సిడెంట్ కు గురి అయినప్పుడు వారు హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నవి కావున ప్రజలందరికీ తెలియజేయడం ఏమనగా మీరు మీ ప్రాణాలను కాపాడుకొనుటకు కచ్చితంగా హెల్మెట్స్ ను ధరించవలెను ఎవరైనా హెల్మెట్ ధరించుకున్న ద్విచక్ర వాహనం నడిపిన ఎడల వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోబడుతుంది మరియు రెండవసారి సదరు ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది, కావున ప్రజలందరికీ తెలియజేయడమేమనగా ప్రతి ఒక్కరూ కచ్చితంగా హెల్మెట్స్ ధరించవలసిందిగా పోలీసు వారు కోరుచున్నారు. రాజగోపాల్ పట్టణ సీఐ, బద్వేలు

# అహోబిలంలో మాజీ ఎమ్మెల్సీ గంగుల పూజలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 17 పల్లె వెలుగు** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంను వైసీపీ పార్టీ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి శనివారం దర్శించుకుని శ్రీ ప్రహ్లాద వరద స్వామి వారికి, శ్రీ అమ ృతవల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రధానార్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి గంగుల గోత్రనామాలతో పూజలు నిర్వహించి శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, గంగుల రామిరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి ఎండ వేడి నుండి రక్షణ పొందండి





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**తణుకుచీఫ్ బ్యూరో: మే 17,పల్లె వెలుగు.** వాతావరణం సమతుల్యతను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ఎండ వేడి నుండి రక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వరా?ంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం హిట్ ద బీట్ థీమ్ తో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తణుకు జిల్లా ఆసుపత్రి నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాక ృష? పాల్గొన్నారు. తొలుత హాస్పిటల్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం తణుకు ఆర్టీసీ బస్టాండ్ ఇన్ గేట్ కుడివైపున నిర్మించనున్న పింక్ టాయిలెట్స్ కు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాక ృష? శంకుస్థాపన చేశారు. ఆర్టీసీ ప్రాంగణం అంతా కలియతిరిగి పరిశుభ్రత పరిశీలించారు. కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్న హోటల్ ను, స్త్రీల మరుగుదొడ్లను పరిశీలించి డిపో మేనేజర్ కు తగు ఆదేశాలు జారీచేశారు. అనంతరం ఆర్టీసీ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రయాణికులకు చల్లని మజ్జిగను అందజేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమాలను పల్లెల్లో పట్టణాల్లో ఏర్పాటు చేసి పరిశుభ్రతకు క ృషి చేస్తున్నదని, దీనికి ప్రజలందరూ సహాయ సహకారాలను అందించాలన్నారు. ముఖ్యంగా నీటి వనరులను కలుషితం కాకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలని, ఇలా చేయకపోతే భవిష్యత్తులో నీరు అత్యంత ఖరీదైనదిగా మారుతుందని హెచ్చరించారు. చెట్లను విరివిగా ద్వారా నాటడం ద్వారా వాతావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చునని, ఎండ వేడికి రక్షణ పొందవచ్చని తెలిపారు. శాసనసభ్యులు ఆరు మిల్లి రాధాక ృష? మాట్లాడుతూ స్వఛతే అనేది ప్రభుత్వం ఒక్కటే నిర్వహించడం చాలా కష్టమైన పని అని, స్వఛతే అనేది ప్రతి ఒక్కరిలో ఏర్పడాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడంతో చెత్త పేరుకు పోయి రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడతామని, సీజనల్ వ్యాధులను ఎదుర్కోవడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ పగడాల సూర్యనారాయణ, హాస్పటల్ సూపరింటెండెంట్ వి.అరుణ, ఆసుపత్రి అభివ ృద్ధి సంఘం సభ్యులు కామరాజ్, ఆర్టీసీ డిపో మేనేజర్ సప్ప శ్రీధర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్..



**పల్లె వెలుగు వెలుగోడు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వఛ్ఆంధ్ర స్వఛ్దివస్ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ నాగమునేశ్వరి ఆధ్వర్యంలో గ్రామం నందు ర్యాలీ మరియు స్వఛ్తా ప్రతిజ్ఞ చేయడం జరిగింది ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్నాయి కాబట్టి ప్రజలందరూ వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు ఎక్కువగా తాగాలని, ఓఆర్ఎస్ ద్రావణం తాగాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అలాగే పశువులకు నీరు అందించడం కోసం వెలుగోడు గ్రామంలో చేపట్టిన నీటితొట్టి నిర్మాణంను స్పెషల్ ఆఫీసర్ నాగమునేశ్వరి పరిశీలించి ప్రతిరోజు నీటితో తొట్టెలను నింపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసులు,డిప్యూటీ మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి, ఏపీఓ ఎన్ఆర్ఈజిఎస్ పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొనడం జరిగినది.

## శ్రీ సర్వ లక్ష్మీ నరసింహా స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు



**మహానంది మే 17 పల్లె వెలుగు–** మహానంది మండలం గాజులపల్లి గ్రామ సమీపంలోని నలమల కొండల్లో వెలసిన శ్రీ సర్వ లక్ష్మీ నరసింహా స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శనివారం సందర్భంగా ఈవో బీవీ.నరసయ్య ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు పవన్ కుమార్ శర్మ,ఉప ప్రధాన అర్చకులు రంగనాయకుల శర్మ సర్వ లక్ష్మీ నరసింహ స్వామివారికి అభిషేకం,ఆకు పూజ,కుంకుమార్చన పూజలు నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోని మొక్కులు చెల్లించుకున్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర

**ఉష్ణతాపం నుంచి ఉపశమనం అంశంతో కార్యక్రమం నిర్వహణలి.**
**ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు తాగునీటి సరఫరా వసతులు ఏర్పాటులి.**
**కార్యాలయాల్లో శుభ్రత కార్యక్రమాల్లో ప్రభుత్వ సిబ్బంది.**

**ఏలూరు, చీఫ్ బ్యూరో మే 17 పల్లె వెలుగు** :రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలు,సంస్థల ఆధ్వర్యంలో మూడవ శనివారం సందరరేగా స్వఛ్ఛారేధ్ర – స్వరా?ంధ్ర కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో చేపట్టారు. ఈ నెలలో అంశంగా ఉష?తాపం నుంచి ఉపశమనం(బీట్ ద హీట్) రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడంతో ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆధ్వర్యంలో ఉష?తాపం నుంచి వడగాల్పుల నుంచి ఉపశమనం కల్పించే చర్యలు చేపట్టారు.జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నెలరోజుల పాటు చేపట్టేందుకు వీలుగా శనివారం నుంచి కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సందర్శకుల కోసం తాగునీటి వసతిని ఏర్పాటు చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది శ్రమదానం చేసి కార్యాలయాలను, ఆవరణలను శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొన్నారు. పలుచోట్ల ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంను,పరిసరాలను సిబ్బంది శుభ్రంచేసి, పక్షులకు, పశువులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు.జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో పవర్ పేటలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. కైకలూరు సిహెచ్ సిలో డిసిహెచ్ ఎస్ డాక్టరు పాల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు, పత్తేబాధ రైతు బజారు వద్ద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, ఎస్సీ కార్పొరేషన్ యం.ముక్కంటి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు,ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాలు, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు ఆధ్వర్యంలో పక్షులకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. .




## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత..








**మహానంది, మే 17 పల్లె వెలుగు):–** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యకరంగా ఉందామని ఎంపీడీవో మహబూబ్ దౌలా పేర్కొన్నారు.మహానంది మండలం కేంద్రం తిమ్మాపురం గ్రామంలో స్వరా?ంధ్ర– స్వఛ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ముందుగా పరిసరాల పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేసి,గ్రామంలోని పరిసరాలను శుభ్రం చేశారు.అనంతరం గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి నాగేంద్రుడు, సర్పంచ్ కల్లే శ్రీలక్ష్మి, పంచాయతీ సెక్రెటరీ భాస్కర్, గ్రామ సచివాలయ సిబ్బంది,అంగన్వాడి,ఆశా కార్యకర్తలు,వివోఏలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కొండపల్లి బొమ్మల ఖ్యాతిని చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్..



**పర్యాటకులకు కనువిందు చేసేలా ఏర్పాట్లు..**
**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ చీఫ్ బ్యూరో మే 17 పల్లె వెలుగు** దేశ, విదేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్న బావితరాల కొండపల్లి బొమ్మ ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లిలో శనివారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పర్యాటక మున్సిపల్ శాఖల అధికారులతో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. పర్యాటకంగా జిల్లాను మరింత అభివ ృద్ధి చేసేందుకు అపారఅవకాశాలు న్నాయన్నారు. చారిత్రక, సాంస్క ృతిక ఔన్నత్యమున్న జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా ప్యాకేజీలకు కూడా రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మ విశిష్టతను పర్యాటకులకు చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివ ృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో కొండపల్లి బొమ్మల విశిష్టతను తెలిపేలా అందమైన పెయింటింగ్స్‌తో ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలన్నారు. భవనంలో మౌలిక వసతులను అభివ ృద్ధి చేసి, సుందరీకరణతో ఆకర్షణీయంగా రూపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొండపల్లి బొమ్మ చారిత్రక వైభవం, బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొణికి చెక్క ప్రాచుర్యాన్ని, బొమ్మలకు సంబంధించిన విశేషాలను పర్యాటకులకు కళ్లకు కట్టినట్లుగా తెలియజేసి ప్రత్యక్ష అనుభూతి పొందేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఇప్పటికే రూపొందించిన డిజైన్ ఆధారంగా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పనులు వేగవంతం చేయాలన్నారు. నగర పంచాయతీ అధికారులు పరిశరాలను పరిశుభ్ర పరచి శానిటేషన్‌ను మెరుగు పరచాలన్నారు. కొండపల్లి ఖిల్లాను పర్యటించే పర్యాటకులకు కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్ సెంటర్ పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొండపల్లి బొమ్మల కాలనీ నుండి ఖిల్లా వరకు పర్యాటకులు ట్రెక్కింగ్ నిర్వహించుకునేలా చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి త్వరితగతిన వినియోగంలోనికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏపి టూరిజం ఆథారిటీ ఛీఫ్ మార్కెంటింగ్ ఆఫీసర్ ఎస్. పద్మారాణి, టూరిజం కన్సల్‌టెంట్ సాహితి, జిల్లా పర్యాటక అధికారి ఏ. శిల్ప, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన, తదితరులు ఉన్నారు.



# 23 న చిట్టెం వారి వివాహ వేడుక.

## ఆత్మీయ బంధు మిత్రులందరికీ హృదయపూర్వక స్వాగతం సుస్వాగతం.



**శిరివెళ్ల :-** మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో గల సినిమా హాల్ సమీపంలో 23-5-2025 శుక్రవారం చిట్టెం మనోజ్ కుమార్ చిన్న అనూష గారి వివాహ వేడుకను శుభ ముహూర్తాన నిర్వహించేందుకు ఇరువురి పెద్దలు నిశ్చయించినారు. కీర్తిశేషులు చిట్టెం మోహన్ రావు (ఏ ఎస్ ఐ) అన్నమ్మల ద్వితీయ కుమారుడు మనోజ్ కుమార్ ( %యితీ ఖంర్ వఇఎఅంవ ఎవజూఖితీఎవత్%) అనుషల వివాహం శిరివెళ్ల లోని వరుని స్వగ ృహం నందు జరుపదలిచాము. కావున ఆత్మీయ బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అధికారులు ప్రజా ప్రతినిధులు సమయాభావం వల్ల పెండ్లి పత్రిక అందని వారు మా యోగ క్షేమాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి మా ఆతిథ్యాన్ని స్వీకరించి మమ్ము ఆనందింపగలరని మనసూర్తిగా హ ృదయపూర్వక ఆహ్వానం పలుకుతున్నాము. కీర్తిశేషులు చిట్టెం మోహన్ రావు (ఏ ఎస్ ఐ) చిట్టెం అన్నమ్మ గారు శిరివెళ్ల గ్రామం సినిమా హాల్ ప్రక్కన నూరాని పేట. ప్రత్యేక ఆహ్వానితులు చిట్టెం విజయ్ (పోలీస్ కానిస్టేబుల్).

# యోగా, ధ్యానం, మానసిక ప్రశాంతతకు దోహదాం

**మానసిక ప్రశాంతతో రక్తపోటును అధిగమిద్దాం..లిజిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 17 పల్లె వెలుగు** మానసిక ప్రశాంతతకు దోహదమైన యోగాసనాలు, ధ్యానం ద్వారా ఒత్తిడినిక తట్టుకుని రక్తపోటుని నివారించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రక్తపోటు శిభిరాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించి రక్తపోటు పరీక్షలను చేయించుకున్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవనశ్కెలిలో మార్పులు, ఆహార అలవాట్లు నియంత్రణ, శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత చేకుర్చే యెగాసనాలు, ధ్యానం చేయడం ద్వారా రక్తపోటును నియంత్రించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రక్తపోటు అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుని రక్తపోటు బారిన పడకుండా స్వీయ నియంత్రణ పద్ధతులను పాటిస్తే ఆరోగ్య వంతమైన జీవనాన్ని గడపవచ్చునన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు ఒకవైపు విధినిర్వహణ మరో వైపు కుటుంబ భాధ్యతల కారణంగా ఆనారోగ్యానికి గురి అవుతారన్నారు. నిత్య జీవితంలో యోగా, ధ్యానం ఒక భాగంగా కావాలన్నారు. కొంత సమయం యోగాసనాలనకు కేటాయిస్తే మానసిక ప్రశాంతత పొంది రక్తపోటు వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉండదని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. యం. సుహాసిని, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాల పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా ఆసుపత్రిని అందరి సహకారంతో అభివృద్ధి చేయాలి







## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**తణుకు:చీఫ్ బ్యూరో మే 17 పల్లె వెలుగు** తణుకు జిల్లా ఆస్పత్రిని అందరి సహకారంతో అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు

శనివారం తణుకు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశంలో తణుకు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష? పాల్గొన్నారు. తొలుత ఆసుపత్రి సూపరింటెండెంట్ వి.అరుణ గత సమావేశంలో నమోదు చేసిన అంశాలపై తీసుకున్న చర్యలను కమిటీకి వివరించారు. అనంతరం కమిటీ ఆమోదం కొరకు ఉంచిన 26 అంశాలపై క్షుణ?ంగా చర్చించడం జరిగింది. కొన్ని పనులకు ఆమోదం తెలుపగా, మరికొన్ని అంశాలు సంబంధించి సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. ప్రతి పనిని కమిటీ సభ్యులతో చర్చించి ఆమోదం పొందిన తర్వాతే చేపట్టాలని సూచించారు. హాస్పటల్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ సకాలంలో రెన్యువల్ చేయకపోవడంపై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆసుపత్రికి ప్రధాన వనరుగా ఉండాల్సిన బ్లడ్ బ్యాంకు రెన్యువల్ విషయంలో అలసత్వం వహించడం తీవ్ర చర్యగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రోగులకు అందించే భోజనాన్ని సప్లై చేసేందుకు డైట్ కాంటాక్ట్ మార్చి నెలాఖరు నాటితో ముగియడంతో సర్వీసును కొనసాగించడానికి ఇప్పటివరకు ఎందుకు ప్రతిపాదనలను సమర్పించలేదని నిలదీశారు. వెంటనే ప్రతిపాదనలను సిద్ధం చేసి జిల్లా జాయింట్ కలెక్టర్ ద్వారా ఆమోదం పొందాలని ఆదేశించారు. కంటి సర్జరీలు, ఆర్థోపెడిక్ సేవలు అందడం లేదని పలు ఫిర్యాదులు వస్తున్నాయని ఎమ్మెల్యే సమావేశం దృష్టికి తీసుకురాగా దీనిపై క్షుణ?ంగా చర్చించడం జరిగింది. హాస్పిటల్లో ప్రధానంగా కంటి వైద్యులు, ఆర్థోపెడిక్, పిజిషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని దీని కారణంగా సర్వీసులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. ఆసుపత్రిలో ప్రధాన విభాగాల్లో వైద్యుల కొరతపై వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి లేఖరాసి భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల కంటి పరీక్షలు క్యాంపును నిర్వహించి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు నిర్వహించి, కళ్ళజోళ్ళు అందజేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బిల్డింగ్ నిర్మాణం చేసి పైన ప్లాస్టింగ్ చేయకుండా వదిలేసినందుకు ఏపీ ఎం ఐ డి సి ఇంజనీర్లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకువీడు ఆసుపత్రి భవనం నందు కూడా ఇలానే చేశారని, తణుకు, ఆకువీడు ఆసుపత్రుల బిల్డింగులు పై భాగంలో ప్లాస్టింగ్ పనులను పూర్తిచేసి పదిహేను రోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో డయాలసిస్ పేషంట్లకు బెడ్లను 10 నుండి 15 వరకు పెంచడం జరిగిందని, డాక్టర్ల నియామకాలకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కంటి విభాగాన్ని, తల్లి పిల్లల విభాగాన్ని, ఫిమేల్ వార్డులను పరిశీలించి ఆసుపత్రి సూపరింటెండెంట్ పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో తణుకు ఎమ్మెల్యేఆరుమిల్లి రాధాకృష?, తాడేపల్లిగూడెం ఆర్డిఓ కతీబ్ కౌసర్ భానో, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పగడాల సూర్యనారాయణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి అరుణ, డిఎంహెచ్వో డాక్టర్ జి.గీతా బాయి, ఆర్ ఎం ఓ డాక్టర్ ఎల్ సాయి బాలాజీ, మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, కమిటీ సభ్యులు కామరాజ్, డాక్టర్ అయేషా ఖాన్, కే. కిరణ్మై, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో తిరంగా ర్యాలీ

## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 17** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా ఎమ్మిగనూరులోని ప్రధాన రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి , పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి ప్రతికారంగా సైనికులు బలగాలు చేపట్టిన ఆపరేషన్ సిందుర్ మన దేశ సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు, నాయకులు, కౌన్సిలర్లు, ఇన్ చార్జ్ లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

## కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

**భీమవరంచీఫ్ బ్యూరో మే 17, పల్లె వెలుగు** ఉగ్రవాద చర్యలకు ప్రతీకారంగా పాకిస్తాన్ పై భారత్ చేసిన ఆపరేషన్ సింధూర్ దాడులు విజయవంత మయ్యాయని కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ అన్నారు పహల్గాం ఉగ్రవాద చర్యలకు ప్రతీకారంగా పాకిస్తాన్ పై భారత్ చేసిన ఆపరేషన్ సింధూర్ దాడులు విజయవంతమైన సందరరేగా శనివారం భీమవరం పట్టణంలో వీసాకోడేరు వంతెన వద్ద నుండి జువ్వలపాలెం రోడ్డులోని అల్లూరి సీతారామరాజు స్మృతివనము వరకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏ పి ఐ ఐ సి చైర్మన్ మంతెన రామరాజు అద్నాన్ నయీం అస్మి పాల్గొన్నారు. ఈ సందరరేగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గం స్థాయిలో రాజకీయాలకు అతీతంగా వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తిరంగా యాత్ర వేలాదిమంది పౌరరులతో నిర్వహించడం జరిగిందన్నారు. పహల్గంలో టూరిస్టులు పై పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దాడి అనంతరం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ పై భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పెద్ద ఎత్తున ప్రపంచ దేశాల నుండి మద్దతు లభించింది అన్నారు. ఈ చర్య పెద్ద ఎత్తున విజయవంతమైనదని అన్నారు. భారత్ పై దాడులకు పాల్పడితే ఏ విధముగా భారత ప్రభుత్వం స్పందన ఉంటుందో ప్రపంచ దేశాలుకు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ రోజున భారతదేశ%శీ% ప్రపంచంలో ఐదవ ఆర్థిక శక్తిగా ఉందని రాబోయే కాలంలో మూడవ ఆర్థిక శక్తిగా ఎదగబోతుందని అన్నారు. ఈ అభివృద్ధిని చూడలేక కొన్ని దేశాలు భారత మీద ఒత్తిడి చేయాలని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. పహాల్గా%శీ% దాడులలో ప్రాణాలు కోల్పోయిన టూరిస్టుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కు చెందిన వారు ఇద్దరు ఉన్నారని వారిలో కావలికి చెందిన మధుసూదన రావు భార్య మీనాక్షి ప్రసన్న ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగిందన్నారు. ఒక మహిళగా ఆమె మాట్లాడిన మాటలలో మేము భర్తలను కోల్పోయాము మా భర్తలను టార్గెట్ చేసి మా నుదుటున సింధూరాన్ని చెరిపేసినటువంటి పాకిస్తాన్ ఉగ్రవాదులు శిబిరాలు మీద ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో తీసుకున్న చర్యలకు గర్వపడుతున్నామని చెప్పారన్నారు. ఆమె చెప్పిన మాటలకు నా మనసు జలదరించిందని అన్నారు. వారికి ఎప్పుడు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని అన్నారు. రాబోయే రోజులలో భారత్ పై ఇలాంటి చర్యలు పాల్పడే వారిపై తీవ్రమైన చర్యలు ఉంటాయని ప్రపంచానికి తెలియజేస్తున్నామని చెప్పారు. ఈ చర్యలలో భారతదేశం ప్రయోగించిన ఆయుధాలు ప్రపంచంలో అత్యుత్తమమైన పరిణామాలు, క్వాలిటీ కలిగిన ఆయుధాలుగా ప్రపంచానికి ప్రసూటేమైనదని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మరియు పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత దేశం ఐక్యత చాటడం కోసం భారతదేశ యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పేందుకు తిరంగా యాత్ర వేలాదిమందితో నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచంలో అన్ని దేశాల కంటే ఐక్యతకు, న్యాయానికి, ధర్మానికి, నిబద్ధతకు మారుపేరు భారతదేశమన్నారు. పాకిస్తాన్ చేసిన దురాగతలను అరికట్టడానికి భారతదేశం కృత నిశ్చయంతో ఉంటుందని ప్రపంచ దేశాలకు భారతదేశము ఆదర్శమని ఆయన అన్నారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, ఏపీ ఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఏఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్లు కోటికలపూడి గోవిందరావు, మెరగాని నారాయణమ్మ, టిడిపి, బిజెపి, జనసేన, పార్టీల నాయకులు, కార్యకర్తలు, పట్టణ పౌరులు తదితరులు పాల్గొన్నారు.



# దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు.. ..

## ఎంపీడీవో గోపికృష్ణ



**జూపాడుబంగ్లా మే 17 ( పల్లె వెలుగు** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే ఎంపీడీవో కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి కాలంలో బాటసారుల దప్పిగా తీర్చేందుకు చలివేంద్రాన్ని ఎంపీపీ పి. సువర?మ్మ ప్రారంభించారు. ఈ సందరరేగా తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష? మాట్లాడుతూ మండల కేంద్రానికి మీద పనుల నిమిత్తం వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలతోపాటు పాదాచార్లు దాహార్తిని తీర్చడమే ముఖ్య ఉద్దేశం అన్నారు .వేసవికాలంలో ఆరారా గొంతు ఎండిపోతూ ఉంటుంది .అందుకే చుక్క నీటి కోసంఅల్లాడిపోతుంటాము రోడ్లపైకి వస్తే మండుటెండల్లో దాహార్తి వేధిస్తూ ఉంటుంది . తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వచ్చిన ... దాహం దాహం అంటూ గొంతు ఎండిపోతూ ఉంటుంది . ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్తయ్యే వరకు చలివేంద్రము లో ప్రతిరోజు స్వఛమైన తాగు నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ బషీర్, ఆర్డబ్ల్యూ ఏఈ నాగేంద్రబాబు, డిప్యూటీ తాసిల్దార్ నాగన్న, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవీరభద్రస్వామి ఆలయంలో వెండి కిరటం అపహరణ

## నందవరం గ్రామం కోట వీధిలో శ్రీవీరభద్ర స్వామి



**నందవరం పల్లె వెలుగు మే 17** ఆలయంలో చోరీ జరిగినట్లు ఆలయ కమిటీ సభ్యులు సంపత్ గౌడ్ చెప్పారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతు..శనివారం మధ్యాహ్నం దేవాలయంలో చోరీ జరిగినట్లు ఆయన చెప్పారు.స్వామివారికి ఆభరణాలు,కిరీటము 1 కేజీ 75 తులాలు చేపించడం జరిగింది. దొంగలించబడిన కిరటం 70 తులాలు ఉండొచ్చన్నారు.స్వామి వారిపై ఉన్న ఆభరణాలను కూడా దొంగలించే ప్రయత్నం చేశారు.అది రాకపోవడంతో అలానే వదిలేశారని తెలిపారు.గరగుడి తాళాలు ప్రతిరోజు దేవాలయంలో ఒకచోట భద్రపరిచే వాల్లము.దాన్ని గమనించిన వ్యక్తులు కిరటాన్ని దొంగలించి తాళన్ని అదే స్థానం ఉంచి వెళ్లారని తెలిపారు.దేవాలయ పూజారి యధావిధిగా మూడు గంటల సమయాన స్వామి వారికి పూజలు నిర్వహిస్తుండగా స్వామి వారి కిరటం దొంగలించబడిందన్న విషయాన్ని మాకు తెలిపారన్నారు.మేము పరిస్థితిని పరిశీలించి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

# ఆకస్మిక తనిఖీ



**(శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 17 పల్లె వెలుగు )** పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు ఈ రోజు. (17.05,2025) రాత్రి అన్నప్రసాద వితరణను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యనిర్వహణాధికారివారు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ అన్నప్రసాద వితరణలో ఆయా వంటకాలన్నీ రుచికరంగా ఉండేటట్లుగా తగు శ్రద్ధ తీసుకోవాలన్నారు. అన్నప్రసాదవితరణ సమయములో ప్రతీ హాలులో కూడా అన్నప్రసాదాల వద్దన సజావుగా జరిగేటట్లుగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు. ప్రతీ హాలును కూడా ప్రత్యేకంగా సిబ్బంది ఒకరు నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. అదేవిధంగా అన్నప్రసాద వితరణకు. సంబంధించి సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఉదయం వేళలో అన్నప్రసాదాలను, సాయంకాలం అల్పాహారాన్ని ఎటువంటి కాలాతీతం కాకుండా భక్తులకు అందజేస్తుండాలన్నారు. అన్నప్రసాదాలను స్వీకరించే భక్తులు అధికసమయం వేచివుండకుండా ఎప్పటికప్పుడు తగు ఏర్పాట్లు చేస్తుండాలని అధికారులకుసూచించారు. అదేవిధంగా అన్నప్రసాదాలను స్వీకరించేందుకు వచ్చిన భక్తులతో మర్యాదతతో మెలగాలని అన్నప్రసాద వితరణ సిబ్బందిని ఆదేశించారు.



# బెల్లపు ఊట ధ్వంసం

## సీఐ కిషోర్ కుమార్,





**ఆత్మకూరు మే 17, పల్లె వెలుగు** మండల పరిధిలోని సిద్దాపురం ఉత్తర దిశన గల భవనాశి వంక నందు శనివారం సారా స్థావరాలుపైదాడులు నిర్వహించారు,, తయారుసిద్ధంగా ఉన్న1100, లీటర్లబెల్లంఊటను నంద్యాల జిల్లాఎక్సైజ్. సూపరింటెండెంట్ రవికుమార్,అదేశాల ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు, ఈసందరరేగాఎక్సైజ్.సిఐ కిశోర్ కుమార్ మాట్లాడుతూ నాటు సారా తయారు సిద్ధంగా ఉన్న బెల్లపు ఊటను ధ్వంసం చేసికేసునమోదుచేశామన్నారు, నాటసార తయారీ విక్రీయం రవాణా చట్టరితే నేరమని అన్నారు అలాగే సార త్రాగడం ప్రాణాంతకం అని ఎన్నో కుటుంబాలు సారా వల్ల చిన్న భిన్నమై న సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు,.ప్రతి గ్రామానికి సారా లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకే ఆయా గ్రామాల ప్రజలకు సహకరించి సారాను పూర్తిగా నిర్మించడంలో భాగస్వాములు కావాలని కోరారు, సారాపై ఎలాంటి సమాచారం తెలిపిన 9440902585,9177299067, 8328307774. నంబర్లకు తెలియజేయాలని సమాచారం అందించిన వారి పేర్లును గోప్యంగా ఉంచుతామని తెలిపారు, ఈ దాడులలో నందికొట్కూరు సిఐ రామాంజనేయులు, ఆత్మకూరు సిఐ కిషోర్ కుమార్, నంద్యాల ఎస్పై టీం, నంద్యాల టీ మరియు ఫారెస్ట్, స్టైకింగ్ ఫోర్స్ తదితరులు పాల్గొన్నారు,

# తుడా టవర్స్ నిర్మాణ పనులు పరిశీలించిన ఉపాధ్యక్షులు ఎన్ మౌర్య.

**తిరుపతి చీఫ్ బ్యూరో మే 17 పల్లె వెలుగు** తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అన్నమయ్య కూడలి వద్ద నిర్మిస్తున్న తుడ టవర్స్ నిర్మాణ పనులను శనివారం తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో టవర్స్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు వివరించారు. ఈ సందరరేగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడ టవర్స్ నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయని, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. ప్లాన్ ప్రకారం పనులు చేయాలని, ఆదిశగా అధికారులు అందరూ నిత్యం పనుల పర్యవేక్షణ చేయాలని అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ.రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# వన్యప్రాణులకు ఎలాంటి హాని కలిగించిన సహించేది లేదు





## కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తాం
## రుద్రవరం అటవీ డేంజర్ శ్రీపతి నాయుడు

రుద్రవరం (ప్రతినిధి మే 17 పల్లె వెలుగు) రుద్రవరం అటవీ పరిధిలో వన్యప్రాణుల కు ఎలాంటి హాని తలపెట్టిన సహించేది వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని రుద్రవరం అటవీ డేంజర్ శ్రీపతి నాయుడు హెచ్చరించారు ఆయన మూడవ శనివారం సందర్భంగా నంద్యాల టైగర్ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా, డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాల మేరకు , రుద్రవరం అటవీ రేంజర్ శ్రీపతి నాయుడు , ఆధ్వర్యం లో ప్రతి ఆది వారం ఐనలవారి సిబ్బంది తో కలిసి రుద్రవరం అటవీ పరిధిలోని గ%శ్రీ% లేరు రిజర్వాయర్ సాయిబాబా టెంపుల్ నుండి ఎగువ అహోబిలం వరకు"స్వఛ్ఛ ఆంధ్ర బి స్వఛ్ఛ దివాస్ " కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈసందర్భంగా పరిసరాలలో ఉన్న చెత్తను,ప్లాస్టిక్ శుభ్రం చేయడం జరిగినది. ఈసందర్భంగా రుద్రవరం రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగాఉంచుకోవాలని ,పర్యావరణాన్ని కాపాడవలెనని, వన్యప్రాణులనురక్షించుకోవాలని ,జీవ వైవిధ్యంను పెంపొందించాలని దేవాలయానికి వచ్చిన భక్తులకు అవగాహన కల్పించారు. అదేవిదంగా రోడ్ల పై కోతులకు పండ్లను గాని ఆహార పదార్థాలను గానీ వేయడం చేయకూడదని తెలిపారు . ఈ కార్యక్రమంలో అహోబిలం సెక్షన్ డిప్యూటీ రేంజ్ అధికారి మూర్తుజావలి, రేంజ్ సెక్షన్ ఆఫీసర్లు శ్రీనివాసుల రెడ్డి, ముక్తార్ భాష రాణెమ్మ, టి.రామకృష్ణ మరియు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ బి నగేష్, ఉషీనయ్య, మదన్ గోపాల్, సుభాష్, నరసింహారెడ్డి, సురేంద్ర గౌడ్,ప్రొటెక్షన్ వాచర్స్ మరియు స్వఛ్ఛ సేవకులు పాల్గొనడం అయినది.



# బాధిత కుటుంబానికి అండగా ఉంటా

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ
## సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ,



ఎమ్మిగనూరు, పల్లె వెలుగు మే 17 ఎమ్మిగనూరు పట్టణంలోని 4వ వార్డు చెందిన చేనేత ఛాయా సుబ్బారెడ్డి మే 15వ తేదీన అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన విషయం అందరికీ కలచివేసింది. ఈ విషాద వార్త తెలుసుకున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జ్ కనికే నాగేంద్ర తో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబాన్ని సమీక్షించిన శివనీలకంఠ వారి పరిస్థితి చూసి ఎంతో చలించిపోయారు. తమ వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ తరఫున పూర్తి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంలో మున్సిపల్ వైస్ చైర్మన్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్, రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు మాచాని వెంకటేష్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె. రాజశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, మహబూబ్ బేగ్, వెంకటాపురం రాజు, సరోజమ్మ, బండా గంగన్న తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత రాక

## రెండ్రోజుల పాటు పర్యటన



కడప చీఫ్ బ్యూరో మే 17 పల్లె వెలుగు రెండ్రోజుల పర్యటన నిమిత్తం జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత జిల్లాకు రానున్నారు. ఈ మేరకు మంత్రి సవిత కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. పెనుకొండ నుంచి బయలుదేరి, ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు కడపకు మంత్రి చేరుకోనున్నారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్న టీడీపీ మహానాడు ప్రాంగణాన్ని పరిశీలించనున్నారు. అనంతరం మహానాడు నిర్వహణ సన్నాహక సమావేశంలో పాల్గొనబోతున్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి కడప జిల్లాకు చెందిన అధికార కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనబోతున్నారు. రాత్రికి కడపలోనే ఇన్చార్జి మంత్రి సవిత బస చేయనున్నారు. రెండోరోజు సోమవారం ఆర్ట్స్ కాలేజీ సమీపంలో నిర్మించనున్న స్టార్టప్ హబ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు నగరంలో పలు అభివ ృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అనంతరం ఆమె విజయవాడ బయలుదేరనున్నారని ఆ ప్రకటనలో మంత్రి కార్యాలయం తెలిపింది

# “జనసైనికుల భద్రత, వారి కుటుంబ సభ్యులకు భరోసాయే జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం

## జెఎస్పి తాలుకా నాయకులు బి సి నాగరాజు



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 17 ఎమ్మిగనూరు పట్టణంలోని మండల ఆఫీసు ఆవరణలో తాలుకా జనసేన పార్టీ నాయకులు బి సి నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కిట్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు, తదనంతరం ఆయన పత్రికా ముఖంగా మాట్లాడుతూ మా జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కె. పవన్ కళ్యాణ్ గారు సమాలోచనలో భాగంగా ప్రమాదకర ఆపదలో ఉన్న జనసైనికులను ఆదుకునే పార్టీయే జనసేన పార్టీ అని జనసైనికులకు అండ, దండగా ఉంటూ, వారి కుటుంబ సభ్యులకు భవిష్యత్ భరోసాగా నిలుస్తూ విపత్కర ప్రమాదం జరిగితే ఐదు లక్షల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ జనసేన పార్టీ అని తెలియజేశారు, ఒకవేళ మెంబర్లకు ఏదైనా ప్రమాదం జరిగితే 50వేల రూపాయల వరకు మెడికల్ ఖర్చులు ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఈసారి అత్యధిక సంఖ్యలో క్రియాశీలక సభ్యత్వ మెంబర్లుగా చేయడం జరిగిందని, రాష్ట్రంలో రోజురోజుకీ జనసేన పార్టీ బలోపేతం అవుతున్నదని, రాబోవు కాలంలో ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా జనసేన పార్టీ తన సత్తా చూపిస్తుందని బి సి నాగరాజు ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో జెఎస్పి తాలుకా క్రియాశీలక నాయకులు పవన్ కుమార్, కార్యకర్తలు రాజశేఖర్, నర్సింహులు వివిధ మండలాల జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు..

## బెల్గాం పీఠాధిపతి నిజగుణనంద స్వామి



నారాయణఖేడ్ మే /17/ పల్లె వెలుగు నాగల్ గిద్ద మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న బెల్గాం పీఠాధిపతి నిజగుణనంద స్వామి... భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని కరా?టకలోని బెల్గాం పీఠాధిపతి నిజగుణానంద స్వామి అన్నారు శనివారం మండల కేంద్రమైన నాగలగిద్దలో అంబేద్కర్ విగ్రహ అవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సభలో స్వామి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం నాడు భారత రాజ్యాంగ రచనలులో కీలకపాత్ర పోషించారు అన్నారు ఈ కార్యక్రమంలో మహారాష్ట్రలోని పండరిపూర్ కు చెందిన అంబదాస్ మహారాజ్ డిసిసి కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చుందర్ నారాయణఖేడ్ డిఎస్పి వెంకట్ రెడ్డి సిఐ శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఇన్చార్జ్ తహసిల్దార్ శివక ృష? ఎంపీడీవో మహేశ్వర రావు తోపాటు అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి విలేకర్ల సమావేశంలో టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 19న అచ్చంపేట మండలంలోని అమ్రాబాద్ మండలంతో పాటు తన సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందరరేగా ఈ ప్రాంత అభివ ృద్ధికి ఏం చేశారో తెలియజేయాలి అన్నారు. ఇదే ప్రాంతానికి చెందిన జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణకు వచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తిని అన్ని విధాల అభివ ృద్ధి చేస్తానని చెప్పి మాట తప్పారు. జన్మనిచ్చిన కల్వకుర్తి ప్రాంతానికి కొడంగల్ తో పాటు సమానంగా అభివ ృద్ధి పనులు చేపట్టాలి అన్నారు. కొడంగల్ తో పాటు కల్వకుర్తి ప్రాంతాన్ని కూడా ఒక మెడికల్ కాలేజ్, ఒక ఇంజనీరింగ్ కాలేజీ ని కూడా మంజూరు చేయాలి ఇప్పటికే 90 శాతం పనులు పూర్తి చేసుకున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు స్వర్గీయ జైపాల్ రెడ్డి పేరును పెట్టాలన్న అన్నారు. జన్మనిచ్చిన ప్రాంతానికి మీరిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మీ రాకతో ఏదైనా ఒక అభివ ృద్ధి కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సత్యం కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ గుప్తా మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షాహిద్ కల్వకుర్తి సర్పంచ్ల సంఘం అధ్యక్షులు జంగయ్య మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు

# సరస్వతి పుష్కరాల ట్రాఫిక్ క్లియరెన్స్ లో భూపాలపల్లి జిల్లా బాస్ లు...!.

## బైక్ పై ప్రయాణిస్తూ ట్రాఫిక్ ను చక్కదిద్దిన కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ , ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు) మే 17: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగే సరస్వతి పుష్కరాల నేపథ్యంలో మూడో రోజున కాళేశ్వరానికి భక్తుల రద్దీ తీవ్రంగా పెరిగింది. వీకెండ్స్ కావడంతో వాహనాల్లో భారీగా భక్తులు కాళేశ్వరం చేరుకుంటున్నారు. దీంతో మహదేవపూర్, కాళేశ్వరం రహదారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనాలను క్రమబద్ధీకరించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ లు బైకుపై తిరుగుతూ వాహనాలను పంపించే పనిలో నిమగ్నం అయ్యారు శనివారం వేకువ జాము నుండే పెద్ద సంఖ్యలో వాహనాలు కాళేశ్వరం చేరుకుంటున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి ఈదురు గాలులు రావడంతో పుష్కర ఘాట్ తో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక వసతులను పునరుద్ధరించే పనిలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు నిమగ్నం అయ్యారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ అధికారులు తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరా అందించారు. అర్ధరాత్రి వచ్చిన ఈదురు గాలుల కారణంగా టెంట్లు నేలకూలిపోగా వాటిని సవరించే పనులను అర్ధరాత్రి నుండి ప్రత్యక్ష్యంగా కలెక్టర్, ఎస్పీలు హాజరయ్యారు. ఈ క్రమంలోనే కాళేశ్వరం రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయన్న సమాచారం అందుకున్న జిల్లా ఉన్నతాధికారులు ఇద్దరు తమ కాన్వాయిలను పక్కన పెట్టి బైకుపై తిరుగుతూ ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టించారు. శని, ఆది వారాల్లో భక్తుల రద్దీ తీవ్రంగా ఉంటుందని అంచనా వేసి యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.



# పేదింటి పెళ్లికి హార్దిక సహాయం అందించిన ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ..

ములుగు జిల్లా ప్రతినిధి. మే 17 పల్లె వెలుగు ములుగు జిల్లా ఏటూరు నాగారం నికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఎండి గఫర్ కుమార్తె వివాహం నికి ముస్లిం మత పెద్దలు లక్ష్మణ్ బాబు గారికి తెలపగా వారు వెంటనే స్పందించి లక్ష్మణ్ బాబు గారి సూచన మేరకు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో 10 వేల, రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి గారు, ములుగు జిల్లా మైనార్టీ సెల్ ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, కొట్టే పాపారావు, గండేపల్లి నరసయ్య, అంతటి నాగరాజు, పల్ల రఘు, కర్రె రవీందర్, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, ఎండి అభిద్, ఎర్రోళ్ల శ్రీను యాదవ్, ముస్లిం మత గురువు, ఎండి అఫ్జ, ఎండి ఇబ్రహీం, పాల్గొనడం జరిగింది



# రైతులు పురాతన, మూస పద్ధతులను విడనాడాలి.

## నూతన వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి.
## రైతులకు శాస్త్రవేత్తల సూచనలు.

కేసముద్రం, మే 17(పల్లె వెలుగు): వ్యవసాయ సాగులో రైతులు పురాతన, మూస పద్ధతులు విడనాడి ఆధునిక పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలని రైతులకు శాస్త్రవేత్తలు సూచించారు. శనివారం కేసముద్రం రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో కెవికె మల్యాల ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.ఎస్ మాలతి, మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, కెవికె మల్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ రాంబాబు, డాక్టర్ క్రాంతి కుమార్ లు పాల్గొని రైతులకు పలు సూచనలు అందజేశారు. వ్యవసాయ సాగులో తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుకోవాలని, అవసరం మేరకు మందులను పిచికారి చేయాలని, విత్తనాలు పురుగు మందుల, ఎరువుల రసీదులను భద్రపరుచుకోవాలని సూచించారు. సాగునీటిని ఆదా చేసుకుంటూ, పంట మార్పిడి పాటించాలన్నారు. చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, పచ్చిరొట్ట ఎరువులు, పశువుల పెంట, చెరువు మట్టి వలన కలిగే ఉపయోగాలను రైతులకు తెలియజేశారు. 2025-26 వానకాలం సీజన్ లో మేలైన యాజమాన్య పద్ధతులను పాటించాలని, వరి పంటలో నేరుగా విత్తనాలు వెదజల్లి మంచి దిగబడులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ధన్నసరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మర్రి రంగారావు, మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, కాంగ్రెస్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు తోట వెంకన్న, ఆయా గ్రామాల అభ్యుదయ రైతులు, మండలం లోని ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేందర్, శ్రీనివాస్, రవివర్మ, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ హెచ్ ఆర్ సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుకు ఘనంగా జన్మదిన వేడుకలు

## హాజరైన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎన్ హెచ్ ఆర్ సి. జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు



ములుగు టౌన్: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ జన్మదిన వేడుకలను ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎన్ హెచ్ ఆర్ సి. ములుగు జిల్లా అధ్యక్షులు రాజు ముఖ్య అతిథులుగా హాజరై మొగుళ్ళ భద్రయ్యను సన్మానించి సమాజ హితం కోసం వారు చేస్తున్న సేవలను కొనియాడి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా స్టేట్ కో కన్వీనర్ కోడిపాక రవి, జిల్లా నాయకులు కట్టయ్య యాదవ్ సంజీవయ్య, ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రాము, గోవిందరావుపేట మండల అధ్యక్షులు కొండి రమేష్, ములుగు మండల ఉపాధ్యక్షులు బుద్దె మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కె మహేందర్, ములుగు పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల, ప్రధాన కార్యదర్శి ఎస్.కె ఒమర్, రాజు, విజయ్, శబరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి కల్యాణ మండపానికి బుట్టా ఫౌండేషన్ వారు రూ.4 లక్షల జనరేటర్ విరాళం

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆధ్వర్యంలో జనరేటర్ ప్రారంభోత్సవం,



ఎమ్మిగనూరు, పల్లె వెలుగు మే 17 స్థానికంగా ఉన్న పద్మశాలి కల్యాణ మండపంలో విద్యుత్ విఘ్నాలు లేకుండా కార్యాచరణ కొనసాగించేందుకు బుట్టా ఫౌండేషన్ నుండి రూ.4 లక్షల విలువైన జనరేటర్‌ను విరాళంగా అందించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఈ జనరేటర్‌ను బుట్టా ఫౌండేషన్ అధినేత, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షులు విశ్వనాధ్ రమేష్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందరరేగా బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ %--%“సమాజ హితం కోసం పని చేయడం మన బాధ్యత. ప్రజలకు ఉపయోగపడే స్థలాల అభివ ృద్ధి కోసం బుట్టా ఫౌండేషన్ తరఫున విరాళాలు అందించడం గర్వంగా భావిస్తున్నాం. పద్మశాలి కళ్యాణ మండపం వంటి సామాజిక కేంద్రాలకు సాంకేతిక వసతులు కల్పించడం వల్ల ప్రజలకు నిరంతర సేవలు అందడం సాధ్యమవుతుంది” అని పేర్కొన్నారు. విశ్వనాధ్ రమేష్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం తరఫున బుట్టా ఫౌండేషన్ అధినేతలు బుట్టా శివ నీలకంఠ, బుట్టా రేణుక దంపదులకు క ృతజ్ఞతలు తెలియజేశారు. పద్మశాలి సంఘం సమాజానికి అందిస్తున్న సేవల మరింత సమర్థవంతమైన నిర్వహణకు ఈ జనరేటర్ ఉపయోగపడుతుంది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పట్ల చూపుతున్న నిబద్ధతకు ఇది ప్రతిరూపం” అని వివరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ %ఁ% వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్, పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె. రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శులు విశ్వనాథ్, మహబూబ్ బేగ్, వెంకటాపురం రాజు, పద్మశాలి సంఘం ట్రెజరర్ ఊరుకుంది, బౌద్ధ సంఘం అధ్యక్షులు సిపి. రంగస్వామి, ఉపాధ్యక్షులు శ్రీరాములు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తహశీల్దార్









## లారీలు లేనిచోట ట్రాక్టర్ల సహాయంతో ధాన్యం తరలింపు.

**కేసముద్రం, మే 17 పల్లె వెలుగు:** కేసముద్రం మండలం లోని అన్నారం, తాళ్లపూసపల్లి, కల్వల, కోరుకొండపల్లి క్రాస్ రోడ్, మహామూద్ పట్నం, ధన్నసరి, పెనుగొండ, ఉప్పరపల్లి, కాట్రపల్లి, ఇంటికన్నె, కేసముద్రం గ్రామాలలోని గల వడ్ల కొనుగోలు కేంద్రాలను కేసముద్రం తహశీల్దార్ రాగం ఎర్రయ్య శనివారం సందర్శించారు. ప్రతి కేంద్రంలో ఉన్న రైతులు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లతో మాట్లాడి మిల్లులకు ధాన్యాన్ని తరలించే విధానం, సరఫరా గురించి చర్చించారు. కొనుగోలు ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే రవాణా చేసి మిల్లులలోకి తరలించాలని తెలిపారు. లారీలు అందుబాటులో లేకపోవడం వలన, ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా తరలించేందుకు రైతులతో చర్చించి, తగిన ఏర్పాట్లు చేపట్టి, రైతుల సహకారంతో ట్రాక్టర్లను ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు విజయవంతంగా తరలించామని తెలిపారు. ఆయా కొనుగోలు కేంద్రాల నుండి శనివారం 21 లారీలు, 23 ట్రాక్టర్ల ద్వారా మొత్తం 6130 క్వింటాళ్ల ధాన్యాన్ని మిల్లులకు తరలించడమే కాకుండా దిగుమతి కూడా పూర్తిచేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు కేసముద్రం మండలంలోని అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాల నుండి మొత్తం 89 వేల 992 క్వింటాళ్ల ధాన్యాన్ని మిల్లులకు విజయవంతంగా తరలించినట్లు తెలిపారు. ధన్నసరి పిఎసిఎస్ పరిధిలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మిల్లులకు తరలించిన పెనుగొండ, ధన్నసరి, ఉప్పరపల్లి కేంద్రాలను పూర్తిగా మూసివేసినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ ప్రక్రియలో సహకరించిన రైతులకు, సంబంధిత ధన్నసరి పిఎసిఎస్ యాజమాన్యానికి హ ృదయ పూర్వక క ృతజ్ఞతలు తెలిపారు.

# చిట్టీల పేరుతో ఘరానా మోసం

**ప్యాపిలి, మే 17.( పల్లె వెలుగు) :** పట్టణానికి చెందిన షేక్ సుభాన్ తమతో నెలవారీగా చిట్టీలు ( డబ్బులు ) కట్టించుకుని, తీరా కంతులు అయిపోయే సమయానికి, కట్టిన డబ్బులు తిరిగి చెల్లించకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని కలచట్ల గ్రామానికి చెందిన బండి నరేంద్ర కుమార్, ఆలా ప్రభాకర్ రెడ్డి, మద్దిలేటి రెడ్డి, హుస్సేన్, వెంకటేష్, శ్రీరాములు, దస్తగిరి, అంజనమ్మ, పెద్ద పూజర్ల గ్రామానికి చెందిన బండి నాగరాజు, తదితరులు స్థానిక పోలీస్ స్టేషన్ లో తమకు న్యాయం చేయాలని పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సుభాన్ ను నమ్మి తాము 35,00000 రూపాయలు మోసపోయామని, తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## ఎం ఈ ఓ వెంకటేష్ నాయక్




**ప్యాపిలి, మే 17.( పల్లె వెలుగు ) :** పదవతరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలకు ఈ నెల 19 నుండి 28 వరకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి వెంకటేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ప్యాపిలి బాలుర ఉన్నత పాఠశాల నందు పరీక్షలకు హాజరు కాగలరని తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రం చుట్టుపక్కల 144 సెక్షన్ అమల్లో ఉంటుందని మండల రెవెన్యూ అధికారి ఆదేశాలు జారీచేశారు. ఈ సప్లిమెంటరీ పరీక్షలకు గాను తెలుగు 25 మంది విద్యార్థులు, హిందీ 13 మంది విద్యార్థులు, ఇంగ్లీష్ 23 మంది విద్యార్థులు, గణితం 113 మందివిద్యార్థులు, సైన్స్ 72 మంది విద్యార్థులు మరియు సోషల్ 52 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. పరీక్షలు నిర్వహించబోయే కేంద్రాన్ని చీఫ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ రాజేంద్ర, సిఆర్పి రామాంజి మరియు మద్దయ్య పరిశీలించారు.

# ములుగు జిల్లాలో 20 మంది మావోయిస్టులు అరెస్ట్?




**ములుగు జిల్లా ప్రతినిధి మే 17 పల్లె వెలుగు** ములుగు జిల్లా పోలీసులు భారీగా మావోయిస్టులను అరెస్టు చేసి మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురు దెబ్బ కొట్టారు. ములుగు జిల్లాలో మావోయిస్టులకు భారీ ఎదురు దెబ్బ తగిలింది. మావోయిస్టులపై ఆపరేషన్ కగార్ ఎఫెక్ట్ చూపిస్తుంది. సుమారు ఎనిమిది మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోగా, మరో 20 మంది అరెస్ట్ అయ్యారు. తెలంగాణ–చత్తీస్ ఘడ్ సరిహద్దుల సమీపంలో గల వెంకటాపురం, వాజేడు, పేరూర్, పోలీస్ స్టేషన్ పరిధిలోగల కర్రే గుట్ట అటవీ ప్రాంతంలో భారీ ఆపరేషన్ నిర్వహించి మొత్తం 20 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. వారి దగ్గర నుంచి భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ శబరిష్ ఎదుట వివిధ హెూదాల్లో పని చేస్తున్న మావోయిస్టు పార్టీ సభ్యులు ఈరోజు లొంగిపోయారు. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోవడానికి నక్సలైట్లు సుముఖత చూపిస్తున్నారు. పోలీసులు నిర్వహిస్తున్న పోరు కన్నా–ఊరు మిన్న.. మన ఊరుకి తిరిగి రండి అనే కార్యక్రమంతో సతాలీతాలు ఇస్తున్నాయి. అయితే, లొంగిపోయిన మావోయిస్టుల మీద ఉన్న రివార్డులు 24 గంటల్లో వారీ ఆకౌంట్లో జమ చేస్తున్నామని ఎస్పీ శబరిష్ తెలిపారు. లొంగిపోయిన మావోయి స్టులకి పునరావాసం కల్పించి అన్ని విధాల ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు. వారి ఆరోగ్య సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం అని పేర్కొన్నారు.

# ధనుంజయ్ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డిలకు ఈ నెల 20 వరకు రిమాండ్

## మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు ముమ్మరం

## ధనుంజయరెడ్డి, కృష్ణ మోహన్‌రెడ్డికి జూన్ 20 వరకు జ్యుడీషియల్ కస్టడీ

## విజయవాడ ఏసీబీ కోర్టు కీలక ఆదేశాలు

## ఈ కేసులో ఇప్పటికే ఏడుగురిని అరెస్ట్ చేసిన సీఐడీ




ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో)లో పనిచేసిన ధనుంజయ్ రెడ్డి, క ృష?మోహన్‌రెడ్డిలకు విజయవాడలోని ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. ఈ కేసులో ఏ31 నిందితుడిగా ఉన్న సీఎంవో మాజీ కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి, ఏ32 నిందితుడిగా ఉన్న మాజీ ఓఎస్డీ క ృష?మోహన్‌రెడ్డిలకు ఈ నెల 20వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం రాత్రి సీఐడీ అధికారులు వీరిద్దరినీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అరెస్టు అనంతరం వారిని నేడు ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, నిందితులిద్దరికీ రిమాండ్ విధిస్తూ నిర?యం తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు వారిని విజయవాడ జిల్లా జైలుకు తరలించనున్నారు. ఈ మద్యం కుంభకోణం కేసులో రాష్ట్ర నేరపరిశోధన విభాగం (సీఐడీ) దర్యాప్తు ముమ్మరంగా కొనసాగిస్తోంది. ఇప్పటివరకు మొత్తం ఏడుగురు వ్యక్తులను సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. గతంలో రాజ్ కసిరెడ్డి, చాణక్య, సజ్జల శ్రీధర్‌రెడ్డి, దిలీప్, గోవిందప్ప బాలాజీలను అరెస్టు చేయగా, తాజాగా ధనుంజయరెడ్డి, క ృష?మోహన్‌రెడ్డిల అరెస్టుతో ఈ సంఖ్య ఏడుకు చేరింది. ఈ కేసు దర్యాప్తు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బ ృందం (సిట్) అధికారులు, ఈ కుంభకోణంలో ధనుంజయరెడ్డి, క ృష?మోహన్‌రెడ్డిలు అత్యంత కీలకమైన పాత్ర పోషించినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. వారి పాత్రపై మరింత లోతుగా విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది.

# డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య జన్మదిన వేడుకలు .

## హాజరైన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎన్ హెచ్ ఆర్ సి. జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు .




**ములుగు ప్రతినిధి మే 17 ( పల్లె వెలుగు )** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ జన్మదిన వేడుకలను ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎన్ హెచ్ ఆర్ సి. ములుగు జిల్లా అధ్యక్షులు రాజు ముఖ్య అతిథులుగా హాజరై మొగుళ్ళ భద్రయ్యను సన్మానించి సమాజ హితం కోసం వారు చేస్తున్న సేవలను కొనియాడి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా స్టేట్ కో కన్వీనర్ కోడిపాక రవి, జిల్లా నాయకులు కటయ్య, సంజీవయ్య, ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రాము, గోవిందరావుపేట మండల అధ్యక్షులు కొండి రమేష్, ములుగు మండల ఉపాధ్యక్షులు బుద్దె మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కె మహేందర్, ములుగు పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల, ప్రధాన కార్యదర్శి ఎస్.కె ఒమర్, రాజు, విజయ్, శబరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కర్రెగుట్ట కగార్ ఆపరేషన్ తో మావోయిస్టు పార్టీ లో భయం మొదలు



## 20 మంది మావోయిస్టులను అరెస్ట్ చేసిన పోలీసులు, భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్న ములుగు పోలీసులు

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు) మే 17:** ప్రభుత్వ నిషేదిత సిపిఐ మావోయిస్టులు ములుగు జిల్లాలోని వేంకటాపురం, వాజేడు మరియు పేరూరు పోలీస్ స్టేషన్ల పరిధిలలో మరియు ఛత్తీస్ గఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా ఎలిమిడి మరియు ఊసురు పోలీస్ స్టేషన్ల పరిధిలలో ఉన్నటువంటి కర్రెగుట్ట అటవీ ప్రాంతంలోకి భద్రత బలగాలు మరియు ఇతరులు ప్రవేశించకుండా చేయడానికి మరియు మావోయిస్టు గేరిల్లా బేసి స్థాపించేందుకు ఐఈడీలు (బాంబులు) అమర్చినారు. ఈ విషయాన్ని ఏప్రిల్ 08న ఆదివాసీలు మరియు ఇతరులు కర్రెగుట్ట అటవీ ప్రాంతంలోకి రావద్దని మావోయిస్టులు ఒక ప్రకటనలో హెచ్చరికలు జారీ చేశారు. నిషేధిత సిపిఐ మావోయిస్టులు గత కొంత కాలంగా కర్రెగుట్టలను కేంద్రంగా చేసుకొని వారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తుండడంతో, ఇటీవల సిఆర్పిఎఫ్ కేంద్ర బలగాలు మరియు ఛత్తీస్ గఢ్ పోలీసులు భారీ స్థాయిలో కర్రెగుట్టలపై సెర్చ్ ఆపరేషన్లు ప్రారంభించారు, ప్రస్తుతము కర్రే గుట్టలపై జరుగుతున్న గాలింపు చర్యలు నేపథ్యంలో అక్కడ ఆశ్రయం పొందిన సిపిఐ మావోయిస్టులు అక్కడి నుండి తప్పించుకొని చిన్న చిన్న గ్రూప్ లుగా వివిధ ప్రదేశాలకు పారిపోతున్నారని సమాచారంతో ఈ నేపధ్యంలో ములుగు జిల్లాలోకి నిషేధిత సిపిఐ మావోయిస్టులు ప్రవేశించకుండా ములుగు జిల్లా పోలీస్ నిఘా వ్యవస్థను పటిష్టం చేసి అన్ని విధాలైన చర్యలను చేపట్టింది. ఈ క్రమంలో భాగంగా తేదీ మే 16 శుక్రవారం రోజున మధ్యాహ్నం వెంకటాపురం పిఎస్ పరిధిలో పాలెం ప్రాజెక్టు వద్ద వాహనాల తనిఖీలో 06 గురు నిషేదిత సిపిఐ మావోయిస్టులను, మే 17 శనివారం రోజున ఉదయమున వాజెడు పిఎస్ పరిధి లో మురుమూరు అటవీ ప్రాంతంలో చేపట్టిన సెర్చ్ ఆపరేషన్ లో 07 మంది నిషేదిత సిపిఐ మావోయిస్టులను మరియు కన్నాయిగూడెం పిఎస్ పరిధి లో గుట్టల గంగారాం గుత్తికొయ గ్రామ సమీపంలో చేపట్టిన పెట్రోలింగ్ లో 07 గురు నిషేదిత సిపిఐ మావోయిస్టులను మొత్తం 20మంది మావోయిస్టులను అరెస్ట్ చేసి వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఆయుదాలను స్వాదినము చేసుకోవడం జరిగింది అని ఎస్పీ అన్నారు అరెస్ట్ అయినా నిషేధిత సాయుద సిపిఐ మావోయిస్టులలో వివిధ హెూదాలో పనిచేయుచున్న వారు ఉన్నారు. వారిలో డివిజన్ కమిటీ సభ్యుడు – 01, ఏరియా కమిటీ సభ్యులు 05, పార్టీ సభ్యులు%--% 14, మొత్తం 20 మంది అరెస్టు చేశారు పై పేర్కొనబడిన 21 మంది నిషేదిత మావోయిస్టులు తెలంగాణ మరియు చత్తీస్గడ్ రాష్ట్రంలో పలు నేరపూరిత ఘటనలలో పాల్గొన్నారు. అందులో కొన్ని ముఖ్య ఘటనలు: 1. మార్చి 2017 బీజాపూర్ జిల్లా (చత్తీస్గఢ్) లో బెజ్జి పీఎస్ పరిధిలోని కొత్త చెరువు వద్ద పోలీసులపై అంబుష్ వెసి 11 మంది సిఆర్పిఎఫ్ సిబ్బందిని హత్య చేసి వారి ఆయుధాలు అపహరించారు. 2. ఏప్రిల్ 2017 సుక్మా జిల్లా (చత్తీస్గఢ్) లోని బుర్కపాల్ ‘ వద్ద 25 మంది సిఆర్పిఎఫ్ సిబ్బందిని హత్య చేసి వారి ఆయుధాలు అపహరించారు. 3. మార్చి 2018 సుక్మా జిల్లా (చత్తీస్గఢ్) కిస్తారం అడవిలో ఐ ఈ డి పేలుడుతో 9 మంది సిఆర్పిఎఫ్ సిబ్బందిని హత్య చేసి వారి ఆయుధాలు అపహరించారు. 4. మార్చి 2018 బీజాపూర్ జిల్లా (చత్తీస్గఢ్)లో చిన్న ఉట్లపల్లి గ్రామంలో ఇద్దరినీ పోలీస్ ఇనార్మర్స్ అనే నెపంతో హత్య చేసిన ఘటనలో పాల్గొన్నారు. 5. ఫిబ్రవరి 2020 బీజాపూర్ జిల్లా (చత్తీస్గఢ్) ఇర్రపల్లి వద్ద ముగ్గురు పోలీసులను హత్య చేసి వారి ఆయుధాలు అపహరించారు. . 6. మార్చి 2020 సుక్మా జిల్లా (చత్తీస్గఢ్) మినప ృ అడవుల్లో ఆంబుష్ వేసి 17 మంది డి ఆర్ జి / ఎస్ టి ఎఫ్ సిబ్బందిని హత్య చేసి వారి ఆయుధాలు అపహరించారు. 7. ఏప్రిల్ 2021 బీజాపూర్ జిల్లా (చత్తీస్ గఢ్) టేకులగుర్మ అటవీ ప్రాంతం లో 22 మంది పోలీసు సిబ్బంది ని హత్య చేసి వారి ఆయుధాలు అపహరించారు. ఈ ఘటలో 34 మందికి పోలీసు లకు గాయాలు అయినవి, 8. మే2022 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెన్నాపురం %జ౯ాఖీ% క్యాంపుపై %దీ+ూ% షెల్స్ దాడి చేసిన ఘటనలో పాల్గొన్నారు. 9. ఫిబ్రవరి 25, 2023 సుక్మా జిల్లా (చత్తీస్గఢ్) జగర్ గుండ - కుందేడ్ మార్గంలో 3 మంది పోలీసు సిబ్బందిని హత్య చేసి వారి ఆయుధాలు అపహరించారు. 10. జనవరి 2024 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ధర్మారం, చింతగుప్ప వాగు వద్ద సీఆర్పీఎఫ్ క్యాంపులపై దాడి లో పాల్గొన్నారు. 11. జనవరి 2024 బీజాపూర్ జిల్లా (చత్తీస్గఢ్) టేకులగుర్మా సిఆర్పిఎఫ్ క్యాంపుపై దాడి చేసిన ఘటన లో పాల్గొన్నారు. పై 21 మంది మావోయిస్టుల నుండి స్వాధీనం చేసుకున్న ఆయుధాలు మరియు ఇతర వస్తువుల వివరాలు:

**ఆయుధాలు**

ఇన్సాస్ రైఫిల్స్ 03
7.62%ఎఎ ూా=% రైఫిల్స్ 04
303 రైఫిల్ 04
8%ఎఎ% రైఫిల్స్ 04
12 బోర్ వెపన్ కాట్రిడ్జ్‌లు 1
లైవ్ గ్రెనేడ్లు 02

7) నగదు: 58,155/-, 8) యాంటెన్నాతో వాకీ టాకీలు - 04, 9) రేడియోలు-06, 10) ఛార్జ్ చేయగల బ్యాటరీలు - 09, 10) పెన్డ్రైవ్‌లు-06, 10) మెమరీ కార్డ్‌లు-06, 11) కార్డ్ రీడర్‌లు-08, కార్డ్ రీడర్‌లు-08, ఈ సందరరేగా ములుగు జిల్లా %ూ౯ా% గారు మాట్లాడుతూ అజ్ఞాతంలో పనిచేస్తున్న నిషేదిత సిపిఐ మావోయిస్టు నాయకులు మరియు సభ్యులు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సరెండర్ పాలిసీ విధానాన్ని వినయోగించుకొని వెంటనే పోలీసుల ఎదుట లొంగిపోయి తమ కుటుంబంతో శాంతియుత జీవితం గడపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ములుగు జిల్లా ప్రజలు నిషేధిత సీపీఐ మావోయిస్ట్ లకు సహాయం చేయకూడదని, వారికి ఎలాంటి మద్దతు అందించకూడదని ఆయన కోరారు. నిషేధిత సీపీఐ మావోయిస్ట్ పార్టీకి మద్దతు ఇచ్చినట్టు లేదా సహాయం చేసినట్టు నిర్ధారణయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు ఎస్పి శివరేష్ హెచ్చరించారు.



# డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యను సత్కరించిన హైకోర్టు మాజీ ఏజిపి గౌతమ్ కుమార్




**వెంకటాపూర్ (ములుగు జిల్లా):** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య జన్మదినం సందరరేగా కేశవాపూర్ వారి స్వగ్రామానికి తెలంగాణ హైకోర్టు మాజీ ఏజీపీ (హెూం శాఖ) మేకల గౌతం కుమార్ విచ్చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా తన మిత్రుడు, సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యకు చిరు సత్కారం చేసి వారి సామాజిక సేవలను, పోరాట స్ఫూర్తిని అభినందించారు. భారత రాజ్యాంగ చట్టాలను అనుసరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారు చేస్తున్న క ృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ఓరుగంటి కుమారస్వామి, ఎన్ హెచ్ ఆర్ సి వెంకటాపూర్ మండల అధ్యక్షులు ఎనబోతుల రాజు, అధికార ప్రతినిధి కంచు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి



**నారాయణఖేడ్ మే/17/ పల్లె వెలుగు** నాగల్ గిద్ద మండల కేంద్రంలో శనివారం నాడు ప్రారంభించిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి సోదరులైన డిసిసి ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో కారముంగి మాజీ సర్పంచ్ గుండేరావు పాటిల్ , ఉమ్మడి మండలము పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం ,నాయకులు అనిల్ పటేల్, సంజీవ్ పటేల్ మానూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకాశ్ రావు, క ృష? సిర్గాపూర్, స్వామిదాస్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని విగ్రహానికి పూలమాల వేశారు అంబేద్కర్ అడుగు జాడలో నడుచుకోవాలని ఈ సందరరేగా మాట్లాడుతూ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అనేకమంది ప్రజాసంఘాల నాయకులు సైతం పాల్గొన్నారు

# సైనికుల శక్తి సామర్థ్యాలకు బాసటగా నిలుద్దాం






**దేశం కోసం సైనికులు చేస్తున్న త్యాగాలకు సెల్యూట్**

**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.**

**మన సైనికులకు అండగా ఉందాం**

**రాష్ట్ర వైద్య శాఖ మంత్రివై.సత్య కుమార్ యాదవ్.**

**అనంతపురము చీఫ్ బ్యూరో, మే 17: పల్లె వెలుగు** సైనికుల శక్తి సామర్థ్యాలకు బాసటగా నిలుద్దామని రాష్ట్ర ఆర్థిక % db% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిపయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందరరేగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తెలుపుతూ తిరంగా యాత్ర నిర్వహించారు. శనివారం అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న గ్రౌండ్స్ నుండి ప్రారంభమై టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు నిర్వహించిన తిరంగా యాత్రను రాష్ట్ర ఆర్థిక %db% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, రాష్ట్ర వైద్య శాఖ మంత్రివ వై.సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. మంత్రులతోపాటు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ నారాయన్ శర్మ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ సైనికులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, అన్ని వర్గాల నగర ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు, ఎన్జీఓలు, సామాజిక సంస్థలు, విద్యావేత్తలు, డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెషనల్స్, వ్యాపార సంస్థలు, టీచర్లు, పోలీసులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక %db% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..లి సరిహద్దుల్లో ప్రాణాలను వడ్డేసి నిలిచిన సైనికులకు, సైనిక శక్తి సామర్థ్యాలకు బాసటగా నిలుస్తూ దేశం మొత్తం మీద జరుగుతున్నటువంటి తరంగా యాత్రలో భాగంగా ఈరోజు నా అనంతపురం జిల్లాలో హాజరైన వేలాదిమందికి హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతున్నామన్నారు. ఈ భారతదేశం మొత్తం మీ వెనకాలే నడుస్తామని చెప్పడానికి మద్దతుగా పెట్టినటువంటి ఈ కార్యక్రమానికి నడిపిస్తున్నటువంటి నరేంద్ర మోడీ నాయకత్వం తోడుగా నడవడానికి జరుగుతున్నటువంటి ఈ తరంగా యాత్రలో మనమంతా భాగస్వాములు అయినందుకు ఈ రోజున గర్విస్తున్నామని అన్నారు. రాష్ట్ర వైద్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూలి మన సైనికులకు అండగా ఉందామన్నారు. పహల్గం ఉగ్రదాడిలో అమాయక పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మందిని హతమార్చడం జరిగిందని, ఇందుకు దేశమంతా బరువెక్కింది, ప్రతి భారతీయుడు కళ్ళు ఎరుపెక్కాయన్నారు. మనందరి మనోభావాలకి ఆకాంక్షలకి అనుగుణంగా మన సైన్యం సమర్థ నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పాకిస్తాన్ వారికి సమాధానం గట్టిగా చెప్పిందని, దేశంలో అమాయకులపై దొంగ చాటుగా దెబ్బతీస్తే మనం ముందుగానే వారికి చెప్పి ఆ ఉగ్రవాద శిబిరాలపై దాడిలు చేసి పాకిస్తాన్ పౌరులకి ఎలాంటి గాయం కాకుండా కేవలం ఉగ్రవాదులు, ఉగ్రవాద శిబిరాలయాలే లక్ష్యం చేసుకుంటూ మన సైన్యం ధ్వంసం చేసిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ..లి పహల్గం ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఉగ్రవాదులను అణచడానికి మన భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందరరేగా, దేశరక్షణ, సరిహద్దుల రక్షణలో అహర్నిశలు నిమగ్నమైన త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా మనం ఈరోజు ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారత దేశ త్రివిధ దళాలకు మద్దతుగా తిరంగ యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని, గత నెలలో జరిగినటువంటి పహల్గాం లాంటి సంఘటనలు నిరసనగా ప్రతి దాడి చేస్తూ ఆపరేషన్ సింధుర్ కార్యక్రమం ద్వారా పాకిస్తాన్ కు బుద్ధి చెప్పే కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సందరరేగా ఈ కార్యక్రమాన్ని భారతదేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడడం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నానని ప్రపంచ దేశాలకు తెలియజేశారన్నారు. భారతదేశ సరిహద్దులో అందరి కోసం రాత్రి, పగలు కష్టపడుతూ వర్షానికి, ఎండలకు లెక్కచేయకుండా వారి కుటుంబాలను, ఊరిని వదిలిపెట్టి భారతదేశం కోసం సైనికులు పోరాటం చేస్తున్నారని, వారికి వందనాలు తెలియజేస్తున్నామన్నారు. తిరంగా యాత్ర అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న గ్రౌండ్స్ నుండి ప్రారంభమై టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం చేరుకుని జాతీయ గీతాలాపన చేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డివిఈఓ వెంకటరమణా నాయక్, డీఈఓ ప్రసాద్ బాబు, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వేంకటేశ్వరరావు, డిఎంహెచ్వో ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, ప్రజా ప్రతినిధులు, మాజీ సైనికులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, అన్ని వర్గాల నగర ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు, ఎన్జీఓలు, సామాజిక సంస్థలు, విద్యావేత్తలు, డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెషనల్స్, వ్యాపార సంస్థలు, టీచర్లు, పోలీసులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్, తదితరులు పాల్గొన్నారు.

## భారతావనిలో సరస్వతి ఆలయాల వివరాలు.

**మంత్రాలయం మే17 పల్లె వెలుగు (ప్రతినిధి)** సరస్వతి ఆలయాలు ఉన్నవి రెండే ప్రాంతాలలోకాశ్మీర్..బాసరా (తెలంగాణ).. బ్రహ్మదేవుడి ఆలయాలు ఉన్నవి రెండే ప్రాంతాలలోపుష్కర్ (రాజస్థాన్) ధర్మపురి (తెలంగాణ) త్రివేణి సంగమాలు ఉన్నవి రెండే ప్రాంతాలలో అలహాబాద్ (ఉత్తర్ ప్రదేశ్).. కాలేశ్వరం (తెలంగాణ)

ఉత్తర వాహినిగా ప్రవహించే నదుల ప్రాంతం రెండే కలవు. నర్మదా నది. ఓంకారేశ్వర్ (మధ్యప్రదేశ్) గోదావరి నది. చెన్నూర్ (తెలంగాణ) ధర్మపురి:-యముడు శివునికై తపస్సు చేసింది ఇక్కడే.. (మార్కండేయుని విషయంలో చేసిన పాపం కారణంగా) బ్రహ్మదేవుడు (స ృష్టి) నరసింహుడు, (స్థితి) శివుడు, (లయం) యముడు, (కాలం) అరుదైన దైవ సంయోగ దేవాలయం ఇది

**ఒకే పానవట్టం పై రెండు శివలింగాల అపురూప ఆలయం ఇది. గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల అమ ృత సంగమ బ ృందావనంలో యమునా నదిఒడ్డున కృష్ణుడి వేణు నాదం మనసును ఆకట్టుకుంటుంది.**



**మంత్రాలయం మే17 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఈపవిత్రమైన భూమిలో రాధా-క ృష?ల ప్రేమకథ ఎన్నో ఏళ్లుగా హ ృదయాల్ని ఆకర్షిస్తోంది. ఇది కేవలం ఇద్దరి మధ్య ప్రేమ కాదు, ఆత్మ దైవంతో కలిసే ఒక అదుతే సంకేతం. భాగవతం, కవితలు, పాటలు, న ృత్యాల ద్వారా ఈకథ అమరంగా నిలిచింది. అయితే రాధాక ృష?ల ప్రేమ కథ అసంపూర?ంగానే మిగిలి పోయిందని చాలా మంది నమ్ముతారు. రాధాదేవితో పెళ్లి జరగదు అని తెలిసి కూడా క ృష్టుడు ఆమెను ఎలా ప్రేమించాడనే సందేహం చాలా మందికి వచ్చే ఉంటుంది. దీని గురించి ఎవర్ని అడిగినా ఒక్కొక్కరి నుంచి ఒక్కో రకమైన సమాధానం వస్తుంది. రాతలో లేదని తెలిసి కూడా రాధను క ృష?డు ప్రేమలోకి దించడం వెనక కారణం వెంటనే సందేహం ఇప్పటికీ ఎంతో మంది మదిలో మెదులుతుంది. దీనికి సరైన సమాధానం తెలియాలంటే ఈకథనాన్ని పూర్తిగా చదవాల్సిందే. రాధా బర్సానాకు చెందిన సామాన్య గోపిక, కృష?డు విష?వు అవతారం. వీరి బంధం సమాజ నియమాలు, భౌతిక కోరికలను దాటింది. బ ృందావనంలో చందమామ కాంతిలో న ృత్యాలు,యమునా ఒడ్డున ఆటపాటలు భారత సంస్క ృతిలో చెరగని ముద్ర వేశాయి. అసంపూర?ంగా ఉండడమే ఈకథ ప్రత్యేకత. క ృష?డికి తన దైవిక బాధ్యతలు తెలుసు. బ ృందావనం విడిచి మథుర, ద్వారకలకు వెళ్లాలని, రాధాతో పెళ్లి సాధ్యం కాదని ఆయనకు తెలుసు. అయినా, రాధపై ఆయన ప్రేమ ఎప్పుడూ తగ్గలేదు. రాధా నిస్వార్థ భక్తికి ప్రతీక. ఆమె ప్రేమలో స్వార్థం, అధికారం లేవు.రాధాను హిందూతత్వంలో క ృష?డి హ్లాదినీ శక్తిగా, దైవిక ప్రేమ, ఆనంద శక్తిగా చూస్తారు. ఆమె భక్తి క ృష?డిని కూడా ఆకర్షించింది. రాధాతో పెళ్లి జరగకపోయినా, క ృష?డు ఆమెను ప్రేమించడం నిజమైన ప్రేమ హద్దుల్ని దాటుతుందని చెబుతుంది. జయదేవుడి గీత గోవిందంలో క ృష?డు రాజకీయ బాధ్యతల మధ్య కూడా రాధా కోసం ఆరాట పడతాడు.రాధా సామాన్య గోపిక అయినా, ఆమె ప్రేమ ఆమెను దైవిక స్థాయికి చేర్చింది. ఆమె భావోద్వేగం, విశ్వాసం ఆమెను కృష?డి శాశ్వత సహచరిగా చేసింది. అందుకే 'రాధా-క ృష?'లో ఆమె పేరు క ృష?డి కంటే ముందుంటుంది. ఈకథ కళలకు సూర్తిగా నిలిచింది. మొఘల్ చిత్రాలు, మీరాబాయి భజనలు, న ృత్యాలు వీరి బంధాన్ని జరుపుకుంటాయి. జన్మాష్టమి, హోళీలో వీరి ఆటపాటలు గుర్తుచేస్తాయి. ఈకథ ఇప్పటికీ మనసుల్ని కదిలిస్తోంది. ప్రేమ అంటే అధికారం కాదు, పూర్తిగా అర్పించడమని చెబుతోంది. కృష?డు రాధాను ఎందుకు అంతగా ప్రేమించాడు? ఆమె భక్తి ఆత్మ దైవం కోసం ఆరాటపడటం. ఆమె ప్రేమలో ప్రతిఫలం ఆశలేదు. రాధా-క ృష?ల ప్రేమ నిజమైన ప్రేమ హ ృదయంలో నిశ్శబ్దంగా పెరుగుతుందని చూపించింది. ఈ శాశ్వత కథ ప్రేమ ఒక ఆధ్యాత్మిక ప్రయాణమని, సమయం, స్థలాలను దాటిన న ృత్యమని నేర్పుతుందని చాలా మంది నమ్ముతారు.

# అతడే ఒక శిఖరం

### -ఎన్నేళ్ళైనా కూడా ఈ రోడ్డుపై ప్రయాణం అసలు బాగోదు



**మంత్రాలయం మే17. పల్లె వెలుగు (ప్రతినిధి)** నాచిన్నప్పటి నుంచి చూస్తున్న అన్న వాక్యం మనం చాలా మంది నోట వింటుంటాం. కానీ ఆరోడ్డు బాగుపడటానికి అతను చేసిన ప్రయత్నం ఏంటి అని వాడిని ప్రశ్నిస్తే , తెల్ల ముఖం వేస్తాడు. కానీ బీహార్ లోని గేహలుర్ గ్రామంలో ఉన్న ఒక వ్యక్తి మాత్రమలా అనుకో లేదు. ఒక కొండనే తన ఖండలతో ఢీకొట్టి ఒక బాట వేశాడు. అతనే దశరథ్ మాంఝి. దశరథ్ బీహార్ లో ముసహర్స్ అనే ఒక వెనకబడ్డ కులంలో పుట్టాడు, తాను కూలి పని చేసుకుంటూ జీవించేవాడు. ఫల్గుణి దేవి అనే ఒక ఆవిడను పెళ్లి చేసుకున్నాడు. వారికి ఒక కొడుకు పుట్టాడు. ఒక రోజు 1959 లో ఫల్గుణిదేవి వాళ్ళ ఆయన పని చేసే చోటుకు మధ్యాహ్నం భోజనం తీసుకెళ్లే సమయంలో ఒక కొండ అప్రాంతం నుంచి జారీ పడిపోయింది. తను అప్పటికే గరవేతి. భార్య కొండ అంచుల నుంచి పడిపోయి ప్రాణాపాయ స్థితిలో ఉంది అని తెలుసుకున్న దశరథ్, ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లాడు కానీ ఆసుపత్రికి మార్గం 40 మైళ్ళు ఉండటం వలన, భార్యను ఆసుపత్రికి ఆలస్యంగా తీసుకెళ్లాడు. బిడ్డని అయితే బ్రతికించు కున్నాడు కానీ భార్యని కోలుపోయాడు. భార్యని కోలుపోవడానికి మూల కారణం సమయానికి ఆసుపత్రికి తీసుకువెళ్లక పోవడమే. తనకు వచ్చిన కష్టం మరొకరికి రాకూడదు అని అనిపించి తానొక్కడే కొండల మధ్య నుంచి ఒక మార్గం తవ్వడం మొదలుపెట్టాడు. మొదట అందరూ అతన్ని చూసి నవ్వారు. కానీ దశరథ్ చిన్నగా తవ్వడం మొదలు పెట్టాడు, పగలు పొల్లాల్లో పని చేసేవాడు రాత్రి మటుకు ఈమార్గం తవ్వేవాడు. అతని ద ృఢ శంకల్పాన్ని చూసి స్థానికులు కూడా సహాయం చేయడం మొదలుపెట్టారు. కానీ కొందరు మటుకు ఈవిషయాన్నీ హర్షించలేదు వాళ్ళల్లో దశరథ్ కొడుకు ఒకడు, దశరథ్ కొడుకు తన తండ్రి తమని సరిగ్గా పట్టించు కోలేదని అంటాడు. పోలీసులు కూడా దశరథ్ ని అరెస్ట్ చేస్తామని బెదిరించారు. కానీ దశరథ్ కి వచ్చిన పేరు వలన న్యాయవాదులు ముందుకు వచ్చి దశరథ్ కూడా బాసటగా నిలిచారు. 1982 లో చివారకు దశరథ్ అనుకున్నది సాధించాడు. 360 అడుగులు పొడవు , 25 అడుగుల వెడల్పు గల ఒక మార్గాన్ని తాను ఒక్కడే చేయగలిగాడు. ఆసుపత్రికి వెళ్ళడానికి 35 మైళ్ళ దూరం 10 మైళ్లకు పడిపోయింది. కేవలం దారి లేకపోవడం జనాలు చనిపోవడం అనేది ఇంక జరగకూడదు అన్న ఒక ద ృఢ నిశ్చయంతో దశరథ్ ఈపనికి పూనుకున్నాడు. 2007లో దశరథ్ గాల్ బ్లాడర్ కాన్సర్ తో చనిపోయాడు. తన అంత్య క్రీయలను ప్రభుత్వం గౌరవ మర్యాదలతో చేశారు. దశరథ్ ని పర్వత మనిషిగా పిలుస్తారు.మనిషి ఏకులంలో పుట్టాడు అనేది ముఖ్యం కాదు, ఎలా బ్రతికాడు అనేది ముఖ్యం.

## టర్కీ, అజర్‌బైజాన్‌లకు షాకిచ్చిన చండీగఢ్ విశ్వవిద్యాలయం




చండీగఢ్ విశ్వవిద్యాలయం కీలక నిర?యం తీసుకుంది. టర్కీ, అజర్‌బైజాన్ దేశాలతో దశాబ్దాలుగా కొనసాగుతున్న విద్యాపరమైన, సాంస్క ృతిక ఒప్పందాలను తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. దేశ గౌరవాన్ని కాపాడేందుకే ఈ కఠిన నిర?యం తీసుకున్నామని విశ్వవిద్యాలయ వర్గాలు స్పష్టం చేశాయి. టర్కీ, అజర్‌బైజాన్ దేశాలకు చెందిన వివిధ సంస్థలతో చండీగఢ్ విశ్వవిద్యాలయానికి ఉన్న మొత్తం 23 అవగాహన ఒప్పందాలను (ఎంఓయూలను) రద్దు చేస్తున్నట్లు యూనివర్సిటీ ప్రకటించింది. ఈ నిర?యంతో ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న ఫ్యాకల్టీ మార్పిడి (అధ్యాపకుల పరస్పర పర్యటనలు) కార్యక్రమాలు కూడా పూర్తిగా నిలిచిపోనున్నాయి. ఈ విషయాన్ని రాజ్యసభ సభ్యుడు, చండీగఢ్ యూనివర్సిటీ వ్యవస్థాపక ఛాన్సలర్ సత్నామ్ సింగ్ సంధూ స్వయంగా వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ, "దేశ గౌరవాన్ని ద ృష్టిలో ఉంచుకుని చండీగఢ్ విశ్వవిద్యాలయం ఈ రోజు ఒక ముఖ్యమైన నిర?యం తీసుకుంది. నేటి నుంచి టర్కీ, అజర్‌బైజాన్‌లతో విశ్వవిద్యాలయానికి ఎలాంటి సంబంధాలు ఉండవు. ఆ దేశాలతో ఉన్న 23 సహకార భాగస్వామ్యాలను రద్దు చేశాం. మా ఫ్యాకల్టీ మార్పిడి కార్యక్రమాలను కూడా నిలిపివేశాం" అని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో భారత్‌కు ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు టర్కీ, అజర్‌బైజాన్ దాయాది దేశానికి మద్దతుగా నిలిచాయి. దీంతో భారత్‌లో బాయ్‌కాట్ టర్కీ, బాయ్‌కాట్ అజర్‌బైజాన్ నినాదం ఊపందుకుంది.

# ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులు ములుగు జిల్లా ఎస్ పి ఎదుట లొంగుబాటు







**ములుగు జిల్లా బ్యూరో:( పల్లె వెలుగు) మే 17:**

ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 08 మంది సభ్యులు ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్. పి. ఐపీఎస్., ఎదుట లొంగిపోవడం జరిగింది. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా పోలీసుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులను తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం ములుగు జిల్లాలో నిర్వహిస్తున్నటువంటి వినూత్న కార్యక్రమం"పోరు కన్నా ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి" వంటి అనేక ఆదివాసీ అభివ ృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమల ద్వారా లొంగిపోయినటువంటి నిషేదిత సిపిఐ మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయల గురించి తెలుసుకుని హింసాత్మక నర్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర?యించుకొని వివిధ హోదాలో పనిచేయుచున్న 08 మంది నిషేధిత సిపిఐ మావోయిస్టులు ములుగు జిల్లా ఎస్పి ఎదుట లొంగిపోవడం జరిగింది

**లొంగిపోయిన వారి వివరాలు:** 1) మడకం బతా ఏ ఉద్ధం సింగ్, డివిజినల్' కమిటీ సభ్యుడు , కొంజర గ్రామం, ఊసుర్ పిఎస్ పరిధి, బీజపూర్ జిల్లా, ఛత్తీస్గఢ్ రాష్ట్రం. 2) తాము సన్నీ భర్త ఉద్ధం సింగ్, సభ్యురాలు, మాడ్ డివిజనల్' కమిటీ, బోదం గ్రామము, జాగురుగొండ పరిధి, బీజపూర్ జిల్లా, ఛత్తీస్గఢ్ రాష్ట్రం. 3) కోవాసి దేవి ఏ సుమిత్ర, పార్టీ సభ్యురాలు. హెడ్ క్వార్టర్ కంపెనీ, 1వ బెటాలియన్. గంగరాజుపాడు గ్రామము, కుంట పిఎస్ పరిధి. సుకుమా జిల్లా, ఛత్తీస్గఢ్ రాష్ట్రం. 4) ఓయం దేవి. పార్టీ సభ్యురాలు, పుల్లూరి ప్రసాదరావు ౖ చంద్రన్న ప్రొటెక్షన్ టీం. తెలంగాణ రాష్ట్ర కమిటీ. పెద్ద బట్టీగూడెం గ్రామము. టెర్రం పిఎస్ పరిధి, జీజపూర్ జిల్లా, ఛత్తీస్గఢ్ రాష్ట్రం. 5) సోడి ఐతే ఏ సంగీత, పార్టీ సభ్యురాలు, పుల్లూరి ప్రసాదరావు ౖ చంద్రన్న ప్రొటెక్షన్ టీం. తెలంగాణ రాష్ట్ర కమిటీ, సింగం గ్రామము, ఊసూర్ పిఎస్ పరిధి, బీజపూర్ జిల్లా, ఛత్తీస్గఢ్ రాష్ట్రం. 6) మడకం కోసి, పార్టీ సభ్యురాలు, వెంకటాపురం వాజేడు ఏరియా కమిటీ, తెలంగాణ రాష్ట్ర కమిటీ గోమ్ముగూడ, సామెడ్ పరిధి, జీజపూర్ జిల్లా, ఛత్తీస్గఢ్ రాష్ట్రం, అ7) ముచ్చకి భామన్, మిలీషియా సభ్యుడు. చెలిమెల గ్రామము, వెంకటాపురం పిఎస్ పరిధి, ములుగు జిల్లా. 8) మడకం ఐతే, పార్టీ సభ్యురాలు, ధర్మవరం గ్రామం. పామేడ్ %ూా% పరిధి, జీజాపూర్ జిల్లా, ఛత్తీస్గఢ్ రాష్ట్రం. పై లొంగిపోయినటువంటి మావోయిస్టు సభ్యులలో డివిజనల్ కమిటీ సభ్యుడు -01, పార్టీ సభ్యులు -06, మిలిషియా సభ్యుడు-01 గా పార్టీ లో పని చేసినారు. పై లొంగిపోయినటువంటి మావోయిస్టు పార్టీ సభ్యులు అగ్రనాయకుల ఆదేశాల మేరకు ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో అనేక పలు నేరపూరిత సంఘటనలలో పాల్గొనడం జరిగింది అని. ఎస్పీ అన్నారు జనవరి, 2025 నుండి నేటివరకు వివిధస్థాయిలలో పని చేస్తున్న నిషేధిత సిపిఐ మావోయిస్టులు డివిజనల్ కమిటీ సభ్యురాలు, 01, ఏరియా కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు - 11. మావోయిస్టు పార్టీ కి చెందిన జనతన్ సర్కార్ లో వివిధ సంఘాల నుండి మిలిషియా, లలో పనిచేసినటువంటి 33 మంది సభ్యులు, మొత్తం 52 మంది మావోయిస్టులు స్వచ్ఛందంగా ములుగు పోలీసుల ఎదుట లొంగిపోయి. జనజీవన స్రవంతిలో కలవడం జరిగింది. భారత దేశంలోనే అత్యుత్తమమైన సరెండర్ పాలసీని తెలంగాణా రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతున్నది. అందులో భాగంగా లొంగిపోయిన నక్సలైట్. వారి పునరావాసం కొరకు 1) వారి మీద ప్రకటించ బడి ఉన్న రివార్డు డబ్బులను వారు లొంగిపోయిన 24 గంటలలోపు బ్యాంకు డిడి రూపంలో అందచేయడం 2) వారికి ఆరోగ్యపరంగా సమస్యలున్నట్లైతే తగు వైద్య చికిత్స చేయించి, నయం చేయించడం వారి యొక్క పునరావాసానికి తగువిధంగా ప్రభుత్వం నుండి సహాయం మరియు తోడ్పాటును అందచేసి, పునరావాసం కల్పించడం వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి పునచాసం మరియు ఇతర బాగోగులను చూసుకుంటూ, వారికి అండగా ఉండటం జరుగుతున్నది. మావోయిస్థలను జనజీవన స్రవంతిలో కలవమంటూ విజ్ఞప్తి చేస్తూ వివిధ పద్ధతులు మరియు మాధ్యమాల ద్వారా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు సమాచారం అందించడం జరుగుతున్నది. ఈ సందరరేగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు, వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులకు ములుగు పోలీసు చేస్తున్న ప్రయత్నంలో భాగంఞ అజ్ఞాతం లో ఉన్న మావోయిస్టులు బయటికి వచ్చి, జనజీవన స్రవంతిలో కలవడానికి ముందుకు వస్తే, వారు ప్రాంతంలో ఉన్నప్పటికీ, వారు క్షేమంగా బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలపణానికి కావాల్సిన తగు ఏర్పాట్లు చేయడంతో పాటుగా, సరెండర్ పాలసీలో భాగంగా తక్షణమే వారికి పునరావాసాన్నీ ఆర్థిక సహాయాన్ని ఇవ్వడం జరుగుతుందని ములుగు ఎస్పీ శబరీష్ అన్నారు ఈ సందరరేగా ములుగు ఎస్పీ డాక్టర్ శబరిస్ చేతుల మీదుగా లొంగిపోయిన నిషేదిత సివిఐ మావోయిస్టులకి 25,000/-రూపాయల చొప్పన తక్షిణ సహాయం క్రింద అందించడం జరిగింది.

# సంబరంగా జేఎన్టీయూ 14వ స్నాతకోత్సవం











## కులపతి హెూదాలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్..

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ )కి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

## విద్యార్థులు సమాజం, ప్రకృతి పట్ల బాధ్యతను విస్మరించరాదు

## వ్యక్తిగత లాభం కోసం కాకుండా సమాజోద్ధరణకై విద్యను ఉపయోగించాలి

## ఆవిష్కరణ ఫలాలు అట్టడుగు స్థాయి వరకు చేరాలి

## రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

**అనంతపురం, చీఫ్ బ్యూరో మే 17 : నంది పత్రిక** అనంతపురంనగరంలోని జవహర్ లాల్ నెహ్రూటెక్నాలజికల్యూనివర్సిటీ (జేఎన్టీయూ)లోశనివారం 14వ స్నాతకోత్సవం కార్యక్రమం సంబరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కులపతి హెూదాలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. ముందుగా జేఎన్టీయూ ఆర్డర్ కు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ కు జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లు, యూనివర్సిటీ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. తదనంతరం ఆడిటోరియంలో 14వ స్నాతకోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.హెచ్.సుదర్శనరావు జేఎన్టీయూ ప్రగతి నివేదికను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఐఐటి కాన్పూర్ సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ ప్రొ.ఎంఆర్. మాధవ్ (రిటైర్డ్) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ సెక్రెటరీ డా.ఎం.జవహర్ లాల్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తదితరులు పాల్గొన్నారు. తర్వాత హైదరాబాద్ లారెన్స్ ల్యాబ్స్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా.సత్యనారాయణ చావకుడాక్టరేట్ ను రాష్ట్ర గవర్నర్ ప్రధానం చేశారు. అనంతరం 41 మందికి బంగారు పథకాలను గవర్నర్ అందజేశారు. అందులో పూజిత్ కుమార్ రెడ్డిఅత్యధికంగా ఆరు బంగారు పథకాలు, విద్యార్థిని సుప్రజా నాలుగు బంగారుపతకాలను అందుకున్నారు. ఈ సందరరేగా రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూ) 14వ స్నాతకోత్సవాన్ని జరుగుకుంటున్న శుభసందరమేులో, విజ్ఞానం, ఆవిష్కరణల సాధనలో అతిముఖ్యమైన, మనమంతా గర్వించదగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు చాలా సంతోషంగా ఉంది. జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ - అనంతపురం ఛాన్సలర్గా, వర్ధమాన ఇంజనీర్లు, ఆవిష్కర్తలు, భావి పారిశ్రామికవేత్తలు మరియు నాయకులతో కూడిన ఈ సభను ఉద్దేశించి మీ ముందు నిలబడి ప్రసంగించడం గర్వంగా భావిస్తున్నాను. నేటి స్నాతకోత్సవం అకడమిక్ విజయాన్ని సాధించడానికి విద్యార్థులు చేస్తున్న ప్రయత్నాలకు నివాళి. శాస్త్రీయ మరియు సాంకేతిక సవాళ్లను కొనసాగించే మీ సామర్థ్యం మీ మానసిక సామర్థ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా జ్ఞాన సముపార్జన మరియు అభివృద్ధికి దోహదపడింది. మీ విజయాలు, మీ స్వంత సామర్థ్యాలను మాత్రమే కాకుండా, సహాయక తల్లిదండ్రులు, సలహాదారులు మరియు స్నేహితుల ప్రభావాన్ని కూడా ప్రతిబింబిస్తాయి. జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ అనంతపురం ఇంజనీరింగ్, మేనేజ్మెంట్ మరియు ఫార్మసీలలో అసాధారణమైన విద్యను అందిస్తూ ఆంధ్రప్రదేశ్లో అత్యుత్తమ సాంకేతిక విశ్వవిద్యాలయంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. అనంతపురం, శ్రీ సత్యసాయి, చిత్తూరు, తిరుపతి, కర్నూలు, నంద్యాల, ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు, వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్య జిల్లాలను కవర్ చేస్తూ, జేఎన్టీయూ అనంతపురం స్థానిక యువతకు ఉన్నత విద్యను అందుబాటులోకి తెచ్చింది. 2008లో ప్రారంభమైనప్పటి నుండి జేఎన్టీయూ అత్యుత్తమ సాంకేతిక విద్యను అందించడంలో నైపుణ్యం కోసం ప్రయత్నిస్తూనే ఉంది. సామాజిక సమ్మిళితత, సాంకేతిక పురోగతి, ద ృఢమైన పాలన మరియు స్థిరమైన అభివ ృద్ధి. ప్రతి పౌరుడు నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మరియు గౌరవప్రదమైన జీవితాన్ని పొందగల భారతదేశాన్ని ఇది ఊహించింది. వికసిత్ భారత్ చొరవ భారతదేశాన్ని స్వావలంబన- ఆత్మనిరర్ భారత్గా మార్చాలని నొక్కి చెబుతుంది, అదే సమయంలో ప్రపంచ వేదికపై కూడా ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఈ ద ృక్పథాన్ని సాధించడానికి, ప్రభుత్వం మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, పునరుత్పాదక ఇంధనం, స్టార్టప్లు, విద్య, ఆరోగ్యం మరియు నైపుణ్యాభివ ృద్ధి వంటి వివిధ రంగాలలో అనేక కార్యక్రమాలను ప్రారంభించింది. పౌరులు, విద్యార్థులు, యువత మరియు అన్ని సంస్థలను ఈ కల కోసం చురుకుగా సహకరించడానికి ప్రోత్సహించే విధానం భాగస్వామ్యమైనది. ఆంధ్రప్రదేశ్లో, కేంద్ర మరియు రాష్ట్ర నేత ృత్వంలోని రెండు కార్యక్రమాల ద్వారా వికసిత్ భారత్ విజన్ బలంగా అమలు చేయబడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తన సంక్షేమం, అభివ ృద్ధి మరియు విద్యా విధానాలను జాతీయ ఫ్రేమ్వర్క్లతో అనుసంధానించింది. పీఎం గతి శక్తి, పీఎం విశ్వకర్మ యోజన, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, జల్ జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ మరియు అమ ృత్సరోవర్ ప్రాజెక్టులు వంటి అనేక ప్రధాన జాతీయ కార్యక్రమాలు రాష్ట్ర స్థాయిలో సమర్థవంతంగా స్వీకరించబడ్డాయి మరియు అమలు చేయబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ తన సౌర మరియు పవన శక్తి సామర్థ్యాలను అనంతపురం మరియు కడప జిల్లాల్లో ప్రాజెక్టుల ద్వారా వేగంగా విస్తరింపజేస్తోంది. సుస్థిర ఇంధనంపై వికసిత్ భారత్కు ప్రాధాన్యత ఇస్తోంది. పారిశ్రామికీకరణ మరియు మెరుగైన కనెక్టివిటీని పెంచడానికి విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్ (వీసీఐ సీ) మరియు భారతమాల పరియోజన వంటి మౌలిక సదుపాయాల అభివ ృద్ధి ప్రాజెక్టులు జరుగుతున్నాయి. ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ యువతలో ఉపాధి నైపుణ్యాలను మెరుగుపరచడానికి మెగా జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు మరియు ప్రైవేట్ పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. ఎన్టీఆర్ వైద్య సేవ వంటి ప్రజారోగ్య పథకాలు ఆయుష్మాన్ భారత్ ద ృష్టిని పూర్తి చేస్తాయి, లక్షలాది మందికి అందుబాటు ధరలో ఆరోగ్య సంరక్షణను అందజేస్తాయి. ఈ కార్యక్రమాల ద్వారా, 2047 నాటికి వికసిత్ భారత్-అభివ ృద్ధి చెందిన భారతదేశం యొక్క పెద్ద లక్ష్యానికి దోహదం చేయడానికి ఆంధ్రప్రదేశ్ గణనీయమైన ప్రగతిని సాధిస్తోంది. జే ఎన్ టి యు అనంతపురం రాష్ట్ర ప్రభుత్వంతో అనుసంధానించబడిన వివిధ చర్యలను అమలు చేయడం ద్వారా వికసిత్ భారత్కు అపారమైన సహకారం, చొరవ అందిస్తోంది. స్వర? ఆంధ్ర 2047 అనేది వికసిత్ భారత్ యొక్క జాతీయ మిషన్ను పూర్తి చేసే రాష్ట్ర స్వంత విజన్. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా మరియు పెట్టుబడులకు ప్రాధాన్యతనిచ్చే గమ్యస్థానంగా భావించే భావనను సాధించడానికి ఆంధ్రప్రదేశ్ యొక్క రోడ్మ్యాప్,. స్వర? ఆంధ్రలో విద్య ఒక ప్రధాన స్తంభం, నైపుణ్యాభివ ృద్ధి కళాశాలలు, ఎక్సలెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేయడంలో మరియు విశ్వవిద్యాలయ స్థాయిలో పరిశోధన మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో పెట్టుబడులు పెట్టబడుతున్నాయి.

స్వర? ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్, గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడాన్ని నిర్ధారిస్తూ, సమ్మిళిత అభివ ృద్ధి యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. పునరుత్పాదక ఇంధన పార్కులు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ క్లస్టర్లు మరియు సహజ వనరుల పరిరక్షణ వంటి గ్రీన్ ఎకానమీ చొరవలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. ఈ చొరవల ద్వారా, ఆంధ్రప్రదేశ్ ప్రపంచ సుస్థిర అభివ ృద్ధి లక్ష్యాలతో (ఎస్ డి జి లు) తనను తాను సమలేఖనం చేసుకుంటూ, వ ృద్ధి సమానంగా మరియు పర్యావరణ అనుకూలంగా ఉండేలా చూసుకుంటోంది. స్వర? ఆంధ్ర 2047 అనేది ఒక స్థిరమైన, సంపన్నమైన మరియు ప్రగతిశీల రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రజా-కేంద్రీక ృత ద ృష్టి పెడుతున్నాయి. 21వ శతాబ్దపు సవాళ్లు మరియు అవకాశాలకు యువతను సిద్ధం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నత విద్యా సంస్కరణలపై బలమైన ప్రాధాన్యతనిస్తోంది. జాతీయ విద్యా విధానం (%చీజూ%) 2020 అమలు ఒక ప్రధాన చొరవ, ఇది కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో నాలుగు సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్లు, సౌకర్యవంతమైన ప్రవేశ మరియు నిష్క్రమణ ఎంపికలు, బహుళ-క్రమశిక్షణా కోర్సులు మరియు ఎంపిక-ఆధారిత క్రెడిట్ వ్యవస్థలను ప్రవేశపెట్టింది. ద ృష్టి రొటీన్ లెర్నింగ్ నుండి నైపుణ్య అభివ ృద్ధి, విమర్శనాత్మక ఆలోచన, స ృజనాత్మకత మరియు ఆవిష్కరణలపై మళ్లింది. జేఎన్టీయూ -అనంతపురం ఇప్పటికే %చీజూ% 2020 సిఫార్సులను అమలు చేసిందని మరియు దాని ప్రయోజనాలను పొందుతోందని తెలుసుకుని సంతోషిస్తున్నానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ మరియు సెమీ-అర్బన్ ప్రాంతాలలో నైపుణ్యాభివ ృద్ధి కళాశాలల స్థాపన, విద్యార్థులకు పరిశ్రమ-సంబంధిత వ ృత్తి శిక్షణ మరియు ఉపాధి నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఏపీ ఎస్ ఎస్ డి సి కింద, లక్షలాది మంది విద్యార్థులు ఇప్పటికే ఐటీ, ఎలక్ట్రానిక్స్, తయారీ, ఆరోగ్య సంరక్షణ మరియు సాఫ్ట్ స్కిల్స్లో శిక్షణ పొందారు. కళాశాలల మౌలిక సదుపాయాల ఆధునీకరణ, మెరుగైన తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, హాస్టళ్లు మరియు డిజిటల్ అభ్యాస సౌకర్యాలను నిర్ధారించడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలనుప్రారంభించింది భారతదేశ జాతీయ క్వాంటం మిషన్లో భాగంగా అమరావతిలో క్వాంటం వ్యాలీ అనే క్వాంటం కంప్యూటింగ్ హబ్ను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రణాళికలు ప్రకటించింది. భారతదేశంలో క్వాంటం టెక్నాలజీ పరిశోధన మరియు అభివ ృద్ధికి రాష్ట్రాన్ని ప్రముఖ కేంద్రంగా స్థాపించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడం ఈ చొరవ ఉద్దేశించబడింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవలో భాగం కావడానికి, రాబోయే విద్యా సంవత్సరం నుండి క్వాంటం కంప్యూటింగ్లో మైనర్ డిగ్రీని అందించడానికి జేఎన్టీయూ అనంతపురం చర్యలు ప్రారంభించిందని తెలిసి సంతోషిస్తున్నాను. ఇతర దేశాల్లోని ప్రఖ్యాత సంస్థలతో సహకారం ద్వారా ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు అంతర్జాతీయ గుర్తింపు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆకాంక్షిస్తోంది. మొత్తంమీద, ఆంధ్రప్రదేశ్ ఒక డైనమిక్, సమ్మిళితమైన మరియు భవిష్యత్తును ద ృష్టిలో ఉంచుకుని ఉన్నత విద్యా వ్యవస్థను నిర్మించడానికి చురుకుగా పనిచేస్తోంది, ఇది విద్యార్థులు వికసిత్ భారత్ మరియు స్వర? ఆంధ్ర 2047 కు దోహదపడేలా చేస్తుంది. మీలో కొందరు వ్యవస్థాపకులుగా మీ స్వంత మార్గాన్ని రూపొందించుకోవడానికి మొగ్గు చూపవచ్చు. భారతదేశానికి అవసరమైన సూార్తీ అదే. మనది ఆవిష్కర్తల దేశం - 5వ శతాబ్దంలో ఆర్యభట్ట 'జీరో' ఆవిష్కరణ నుండి 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి గెలుచుకున్న మొదటి ఆసియన్ అయిన సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్ వరకు. వ్యవస్థాపకత అంటే వ్యాపారాలను ప్రారంభించడం మాత్రమే కాదుబీ ఇది సమస్యలను గుర్తించడం మరియు పరిష్కారాలను కనుగొనడం గురించి. ఈ విషయంలో, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అమరావతిలో హబ్-అండ్-స్పోక్ మోడల్ కింద స్థాపించబడింది, అనంతపురమును ప్రతినిధిగా ఉంచారు. ప్రారంభంలో, ఈ కేంద్రం అనంతపురంలోని జెఎన్టియుఎలో ఏర్పాటు చేయబడింది, జెఎన్టియుఎ నాలెడ్జ్ పార్టనర్లలో ఒకటిగా పనిచేస్తుంది.

ప్రధానమంత్రినరేంద్ర మోడీ ఒకసారి చెప్పినట్లుగా, "స్టార్టప్ ఒక సామాజిక సంస్క ృతిగా మారింది మరియు సామాజిక సంస్క ృతిని ఎవరూ ఆపలేరు." స్టార్టప్లు ఇంక్యుబేషన్ సెంటర్లు, పాఠశాలలు మరియు కళాశాలలను సందర్శించడం ద్వారా స్టార్టప్ రంగంలో ముందుకు రావడానికి వ్యక్తులు మరియు సంస్థలకు మద్దతు ఇవ్వడం ద్వారా సమాజానికి తిరిగి ఇవ్వాలని ప్రధానమంత్రి స్టార్టప్లను కోరారు మరియు వారి అంతర్ద ృష్టులను విద్యార్థులతో పంచుకున్నారు. జేఎన్టీయూ అనంతపురం మన రాష్ట్రంలో ఉదవేంచే స్టార్టప్లతో సంభాషించడం ద్వారా ఈ దిశలో నాయకత్వం వహించాలి.

మన గ్రామీణ ప్రక ృతి ద ృశ్యాలు, టైర్-2 మరియు టైర్-3 నగరాలు మరియు తక్కువ సేవలు అందిస్తున్న సమాజాలలో అవకాశాల కోసం వెతకమని నేను మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాను. సాంకేతికత ఒక శక్తివంతమైన శక్తివంతం. దానిని సానుభూతితో కలిపితే, మీరు జీవితాలను మార్చే స్థిరమైన సంస్థలను నిర్మిస్తారు. నేను భారతరత్న డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం, దార్శనిక శాస్త్రవేత్త, మన భారత మాజీ రాష్ట్రపతి మాటలను ఉటంకించాలనుకుంటున్నాను: "కలలు కనండి, కలలు కనండి. కలలు ఆలోచనలుగా రూపాంతరం చెందుతాయి మరియు ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి." జేఎన్టీయూ అనంతపురం, దాని ఇంక్యుబేషన్ సెంటర్లు మరియు ఇన్నోవేషన్ సెల్స్ ద్వారా, విద్యార్థులను వినియోగించుకుని అనుసరించడం కంటే స ృష్టించి, నడిపించమని ప్రోత్సహిస్తుంది. ఈ ప్లాట్ఫారమ్లను ఉపయోగించుకోవాలని, మార్గదర్శకులతో నెట్వర్క్ చేయాలని మరియు ఆ మొదటి అడుగు వేయాలని నేను మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాను. "వెయ్యి మైళ్ల ప్రయాణం ఒకే అడుగుతోనే ప్రారంభమవుతుంది" అనే సామెత చెప్పినట్లుగా. అందుబాటులో ఉన్న అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోండి, మీ ఆలోచనలను నమ్మండి మరియు మీపై నమ్మకం ఉంచండి. ప్రియమైన విద్యార్థులారా, మనం ఇప్పుడు అల్, మెషిన్ లెర్నింగ్ మరియు ఆటోమేషన్ ద్వారా నడిచే నాల్గవ పారిశ్రామిక విప్లవంలో ఉన్నాము. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ1) పురోగతికి అనుగుణంగా ఉండటానికి, విద్యార్థులు సంబంధిత నైపుణ్యాలను అభివ ృద్ధి చేయడంపై ద ృష్టి పెట్టాలి. తాజా పరిణామాల గురించి తెలుసుకోవడం మరియు ఆల్-పవర్డ్ లెర్నింగ్ టూల్స్ను స్వీకరించడం. అందువల్ల, నిరంతర నైపుణ్య అభివ ృద్ధి విజయానికి కీలకం. జే ఎన్ టి యు అనంతపురం నినాదాన్ని గుర్తుచేసుకుందాం - "యోగ కర్మసు కౌశలం," భగవద్గీత నుండి, అర్థం - యోగా అంటే చర్యలో నైపుణ్యం. ఇది బుద్ధిపూర్వకంగా మరియు ఖచ్చితత్వంతో చర్యలను చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. మీరు సాఫ్ట్వేర్ను కోడింగ్ చేస్తున్నా, ప్లాంట్ను నిర్వహిస్తున్నా, పాఠశాలలో బోధించినా లేదా మీ స్వంత కంపెనీని నడుపుతున్నా, మీరు చేసే ఏ పనిలోనైనా రాణించండి. భవిష్యత్తుకు నిరోధకమైన, సమస్య పరిష్కారం, విశ్లేషణాత్మక ఆలోచన, భావోద్వేగ స్థితిస్థాపకత, సాంస్క ృతిక కమ్యూనికేషన్ మరియు డిజిటల్ అక్షరాస్యత వంటి నైపుణ్యాలను పెంపొందించుకోండి. సమాజం పట్ల, ప్రక ృతి పట్ల మనకున్న బాధ్యతను మనం మరచిపోకూడదు. నిజమైన విద్య కేవలం వ్యక్తిగత లాభం గురించి కాదు, సామూహిక ఉద్ధరణ గురించి. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఒకసారి చెప్పినట్లుగా "అత్యున్నత విద్య అంటే మనకు సమాచారాన్ని అందించడమే కాదు, మన జీవితాన్ని సమస్త ఉనికితో సామరస్యంగా మార్చేది"అని అన్నారు. మీ అభ్యాసం సమాజ భాగస్వామ్యంగా మారనివ్వండి. గ్రామీణ భారతదేశం కోసం స్వఛరేదంగా ముందుకు సాగండి మరియు ఆవిష్కరణలు చేయండి మరియు స్థిరమైన పరిష్కారాలను నిర్మించండి. ఈ గ్రామాల భూమిలో, మీ ప్రభావం కార్పొరేట్ బోర్డు గదులను దాటి అట్టడుగు స్థాయి వరకు చేరుకోవాలి. గొప్ప తత్వవేత్త, విద్యావేత్త, భారత మాజీ రాష్ట్రపతి భరతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధా క ృష?న్ ఒకసారి ఇలా అన్నారు "చీమను చూసి క్రమశిక్షణను నేర్చుకో, భూమిని చూసి ఓర్పును నేర్చుకో, చెట్టును చూసి ఎదుగుదల నేర్చుకో, ఉపాధ్యాయుని చూసి సుగుణాలను నేర్చుకో" అని అన్నారని గుర్తు చేశారు.

మనం తెలివైన గ్రాడ్యుయేట్లను మాత్రమే కాకుండా కరుణ, పౌర భావం మరియు జ్ఞానంతో నిండిన మంచి మానవులను తయారు చేయాలి. మన గ్రాడ్యుయేట్లు ఆవిష్కరణ మరియు సమ్మిళితత్వం రెండింటిలోనూ విజేతలుగా ఎదగాలి. ముగింపులో, మీలో ప్రతి ఒక్కరి జీవితం ఒక ఉద్దేశ్యం, శాంతి మరియు శ్రేయస్సుతో నిండి ఉండాలని నేను కోరుకుంటున్నాను. మీ కోరికలను సాధించడంలో నిరరేయంగా ఉండండి మరియు ఏ వైఫల్యం మిమ్మల్ని నిరుత్సాహపరచనివ్వకండి మరియు ఏ విజయం మిమ్మల్ని సంత ృప్తి చెందనివ్వకండి. ప్రపంచం మీ ఆలోచనలు, మీ నాయకత్వం, మీ కరుణ కోసం ఎదురు చూస్తోంది. ధైర్యంగా అడుగు పెట్టండి, వినయంతో ముందుకు సాగండి మరియు జేఎన్టీయూ అనంతపురం వారసత్వాన్ని గర్వంగా ముందుకు తీసుకెళ్లండి. ఈ స్నాతకోత్సవంలో డిగ్రీపట్టాలు అందుకున్న విద్యార్థులు అందరికి మరోసారి అభినందనలు తెలిపారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ ను శాలువాతో సత్కరించి మెమెంటోని వైస్ ఛాన్సర్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లు, జేఎన్టీయూ రిజిస్టర్ క ృష?య్య, ఎంఎల్సి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డా.పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీవో కేశవ నాయుడు, యూనివర్సిటీ అధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, జేఎన్టీయూ పరిధిలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థినీవిద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.













printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com